అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

గురువారం 1-6-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 151 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు వెల : 6.50

ఇండియా గేటుకు నో ఎంట్రీ

సందర్శకుల నిషేధం...భారీగా పోలీసుల మోహరింపు



- రెజ్లర్ల ఆందోళనపై సమాధానం చెప్పకుండా పరుగులు తీసిన కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి

వివరాలు 2లో..

ప్రతిపక్షాలు కలిస్తే బీజేపీ ఓటమి ఖాయం

ప్రత్యామ్నాయ విజన్ కూడా అవసరమే : అమెరికా పర్యటనలో రాహుల్



శాంటాక్లారా : ప్రతిపక్షాలు సరిగా కలిస్తే బీజేపీ ఓటమి ఖాయమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారు. ప్రతిపక్షాల మధ్య పొత్తు కోసం తాము కృషి చేస్తున్నామనీ, తమ ప్రయత్నాలు సజావుగా సాగుతున్నాయని ఆయన అన్నారు. ఇటీవల కర్నాటకలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ సాధించిన విజయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ కాలిఫోర్నియా యూనివర్సిటీ సిలికాన్ వ్యాలీ క్యాంపస్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఆహుతులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ బీజేపీ బలహీనతలను తాను స్పష్టంగా చూస్తున్నానని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు ఏకమైతే బీజేపీ పరాజయం తప్పదని చెప్పారు. కర్నాటకలో బీజేపీతో పోరాడి కాంగ్రెస్ విజయం సాధించిందనీ, అయితే ఆ ఎన్నికలలో తాము ఉపయోగించిన అస్త్రాలు ఎవరికీ అర్థం కాలేదని రాహుల్ తెలిపారు. ఆ ఎన్నికలలో కాంగ్రెస్ పూర్తి భిన్నమైన వైఖరి అవలంబించిందని అన్నారు. భారత్ జోడో యాత్ర కూడా తమ విజయానికి బాటలు వేసిందని చెప్పారు. కర్నాటక ఎన్నికలలో కాంగ్రెస్ పెట్టిన ఖర్చు కంటే బీజేపీ పది రెట్లు ఎక్కువ ఖర్చు చేసిందని తెలిపారు. దేశంలో బీజేపీని ...5లో

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం


బ్రాహ్మణ సంక్షేమానికి వరాల జల్లు



- ధూపదీప నైవేద్యానికి రూ.6 వేల నుంచి 10వేలకు పెంచుతూ ప్రకటన
- వేద పండితులకు భృతి పెంపు
- మరో 2,796 దేవాలయాలకు ధూపదీప నైవేద్యం
- 9 ఎకరాల్లో రూ.12 కోట్లతో బ్రాహ్మణ సంక్షేమ సదనం
- గోపన్‌పల్లిలో ప్రారంభించిన సీఎం కేసీఆర్

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

పేదరికంలో ఎవరి జీవితాలు ఉన్నా వారిని మానవీయ కోణంలో ఆదుకోవడం ప్రభుత్వం లక్ష్యమని, పేరుకు పెద్ద కులమైన బ్రాహ్మణుల్లో జీవనం గడవని పేద బ్రాహ్మణులూ ఉన్నారని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం కేసీఆర్ అన్నారు. విప్రహిత పేరుతో వెలసిన ఈ బ్రాహ్మణ సదనం ఆధ్యాత్మిక, ధార్మిక, వైదిక కార్యక్రమాల నిర్వహణకు మార్గదర్శక ...5లో



హమ్మ మోడీ..!

పునర్విభజన పేరుతో విభజించు-పాలించు

- జనాభా నిష్పత్తి పేరుతో కుట్ర రాజకీయం
- ఇక్కడ బీజేపీకి ఉనికి లేదని ఒప్పుకోలు!
- ఉత్తరాదిలో ఎంపీ స్థానాలు పెంచి గెలవాలనే ఎత్తుగడ

న్యూఢిల్లీ : ఢిల్లీ దేశాన్ని ప్రాంతాలవారీగా రాజకీయ విభజన చేసి, తద్వారా వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలని బీజేపీ భావిస్తుంది. దాన్ని అమల్లోకి తెచ్చేందుకు ప్రధాని మోడీ మీడియాకు లీకుల్ని విడుదల చేసి, ప్రాంతాల మధ్య రాజకీయ వైరాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జనాభా ప్రాతిపదికగా పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఉత్తరాదిలో స్థానాల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. చట్టసభల్లో దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాధాన్యత తగ్గి, అన్నింటికీ కేంద్రాన్ని 'దేహీ' అని అడుక్కోవాల్సిన దుస్థితి దాపురిస్తుందని విశ్లేషిస్తున్నారు. దేశంలో ప్రస్తుతం ఇదే అంశం చర్చనీయాంశంగా మారింది. తమ రాష్ట్రాల్లో ఎక్కడెక్కడ ఎన్నెన్ని ఎంపీ స్థానాలు పెరుగుతాయనే అంచనాల్లో రాజకీయపార్టీలు, నేతలు మునిగిపోయారు. దక్షిణాది రాష్ట్రాలు మాత్రం పునర్విభజన ప్రక్రియ విధానాన్ని తప్పుపడుతున్నాయి. దేశానికి అగ్రభాగ ఆదాయాన్ని అందిస్తున్న తమకు చట్టసభల్లో సరైన ప్రాధాన్యత ఇవ్వకుంటే సహించేది లేదని తేల్చిచెప్తున్నాయి. కర్నాటక ఎన్నికల ఫలితాలతో కంగుతిన్న బీజేపీ దక్షిణాదిలో తమకు ఉనికి లేదని పరోక్షంగా ఒప్పుకుంటున్నట్టేనని ప్రచారం జరుగుతున్నది. అయితే ఢిల్లీలో మహిళా రెజ్లర్ల ఆందోళన తీవ్ర స్థాయికి చేరి, దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అవుతుంది. దీనిపై అంతర్జాతీయ రెజ్లర్ల సంఘం కూడా స్పందించి, ప్రభుత్వానికి అల్టిమేటం ఇవ్వడం రాజకీయంగా మోడీ సర్కార్‌ను ఇరుకునపెట్టింది. రాజకీయపార్టీలన్నీ ఏకమై దానిపై తీవ్రంగా స్పందిస్తున్నాయి. ఈ అంశాన్ని పక్కదారి పట్టించి, మరో రాజకీయ చర్చను తెరపైకి తెచ్చేందుకే ఇప్పుడీ నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని తెరపైకి తెచ్చారనే చర్చా జరుగుతున్నది. జనాభా నిష్పత్తి ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఉత్తరాదిలో 84 శాతం సీట్లు పెరుగుతాయి. దక్షిణాదిలో 42 శాతం సీట్లు మాత్రమే పెరుగుతాయి. దీన్నే ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలు తప్పుపడుతున్నాయి. ఈ సీట్ల సంఖ్య 2026 నాటికి పెరిగినా, ప్రస్తుత రాజకీయ నిర్ణయం 2024 లోక్‌సభ ఎన్నికలపై ప్రభావం చూపుతుంది. ఆ రాజకీయ ...5లో

దక్షిణాది రాష్ట్రాలపై చిన్నచూపు

సీట్ల సంఖ్య పెరిగేదిలా!

2011లో దేశ జనాభా దాదాపు 121 కోట్లు. ఆ తరువాత జనాభా లెక్కలు చేపట్టలేదు. అదే జనాభా లెక్కలను 2026లో డీలిమిటేషన్ చేసి, 10 లక్షల జనాభాకు ఒక సీటు అనే ఫార్ములాను ఆమోదించినట్లయితే, దేశవ్యాప్తంగా సీట్ల సంఖ్య 1,210కి పెరుగుతుంది.కొత్త పార్లమెంటు లోక్‌సభలో గరిష్టంగా 888 మంది ఎంపీలు మాత్రమే కూర్చోగలరు. దీన్ని డీలిమిటేషన్ ప్రాతిపదికగా 1,210 సీట్లతో సర్దుబాటు చేస్తే ఉత్తరప్రదేశ్‌లో సీట్లు 80 నుంచి 143కి, బీహార్‌లో సీట్లు 40 నుంచి 79కి పెరిగే అవకాశం ఉంది. రాజస్థాన్‌లో సీట్లు 25 నుంచి 50కి, మధ్యప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాల సంఖ్య 29 నుంచి 52కి పెరగవచ్చు. ఛత్తీస్‌గఢ్‌లో 11 నుంచి 19కి, గుజరాత్‌లో 26 నుంచి 43కి, హర్యానాలో 10 నుంచి 18కి, జార్ఖండ్‌లో 14 నుంచి 24కి, మహారాష్ట్రలో 48 నుంచి 76కి, ఒడిశాలో 21 నుంచి 28కి, పంజాబ్‌లో 13 నుంచి 18కి, ఉత్తరాఖండ్‌లో 5 నుంచి 7కి, పశ్చిమ బెంగాల్‌లో 42 నుంచి 60కి లోక్‌సభ సీట్లు పెరగనున్నాయి. దక్షిణాదిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కలిసి 42 సీట్లు ఉండగా ఈ సంఖ్య 54కి, కర్నాటక సీట్లు 28 నుంచి 41కి పెరగవచ్చు. తమిళనాడులో 39 నుంచి 49కి పెరగనున్నాయి. లోక్‌సభలో సీట్లు పెరిగితే, దాని ప్రభావం ఈశాన్య రాష్ట్రాలపై పెద్దగా ఉండదు. ఆ ఎనిమిది రాష్ట్రాలతో కలిపి తొమ్మిది సీట్లు మాత్రమే పెరుగుతున్నాయి. అయితే ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, బీజేపీ బలంగా ఉన్న అసోంలో గరిష్టంగా 7 సీట్లు పెరుగుతాయి. అంటే అసోంలో 14 నుంచి 21కి సీట్లు పెరగనున్నాయి. కేరళ, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మిజోరాం, మేఘాలయా, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, గోవా, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో సీట్లు పెరిగే అవకాశం లేదు.



గో బ్యాక్

అజ్మీర్‌లో ప్రధానికి నిరసన ట్వీట్లతో స్వాగతం



న్యూఢిల్లీ : 'మోడీ...గో బ్యాక్' అంటూ వేలాది మంది ప్రజలు సామాజిక మాధ్యమాలలో ట్వీట్ చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల పాలనకు గుర్తుగా నెల రోజుల పాటు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని బీజేపీ నిర్ణయించింది. ఇందులో భాగంగా మోడీ బుధవారం రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో ర్యాలీ నిర్వహించారు. అయితే ఈ ర్యాలీ ప్రారంభానికి ముందే ఆయన పర్యటనను నిరసిస్తూ మధ్యాహ్నానికే 93 వేల మంది సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెట్టారు. దేశ రాజధానిలో మహిళా మల్లయోధుల నిరసన ప్రదర్శనపై ఉక్కుపాదం మోపినందుకు వారంతా ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఓ రోడ్డుపై గో బ్యాక్ మోడీ అని రాసి ఉన్న ఫొటోను వారంతా విస్తృతంగా షేర్ చేశారు.

'అతిథులకు సాదర స్వాగతం పలకడం రాజస్థాన్ సంప్రదాయం. మోడీజీ...మీరు ప్రధాని పదవి గౌరవాన్ని కాపాడి ఉంటే మేము మిమ్మల్ని అదే విధంగా గౌరవించి ఉండే వారం. అయితే మీరు ఆ పదవికి, దేశానికి అప్రదిష్ట తెచ్చారు. ఈ దేశ ఆడబిడ్డలు రోదిస్తున్నారు.

మీరేమో ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు' అని జాట్ యూనిటీ పేరిట ఓ ట్వీట్ కన్పించింది. మోడీకి ప్రవేశం లేదు అని రాసిన బ్యానర్ చిత్రాన్ని మరొకరు షేర్ చేశారు. 'ఇది రాజస్థాన్. మీరు గుజరాత్ అనుకుంటున్నారా?' అని ఆ బ్యానర్‌లో రాసి ఉంది. ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించడానికి ముందు మోడీ పుష్కర్‌లోని బ్రహ్మదేవుని ఆలయంలో పూజలు చేశారు. విమానాశ్రయం నుంచి పుష్కర్‌కు హెలికాప్టర్‌లో వచ్చిన మోడీ, అక్కడి నుంచి మళ్లీ హెలికాప్టర్‌లోనే ర్యాలీ జరిగే ప్రదేశానికి వెళ్లారు.

నేటినుంచి జూనియర్ కాలేజీలు

పున:ప్రారంభం

ప్రథమ సంవత్సరం తరగతులు కూడా



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2023-24 విద్యాసంవత్సరం ప్రారంభమైంది. గురువారం నుంచి జూనియర్ కాలేజీలు పున:ప్రారంభమవుతు న్నాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరంతోపాటు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు కూడా తరగతులు ప్రారంభం కానున్నాయి. గతనెల 15 నుంచి జూనియర్ కాలేజీల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, గురుకుల జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతున్నది. మొదటివిడత ప్రవేశాల ప్రక్రియ ఈనెల 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్టు ఇంటర్ బోర్డు ప్రకటించింది. రెండో విడత ప్రవేశాల ప్రక్రియ తేదీలను తర్వాత ప్రకటించనున్నట్టు వెల్లడించింది.

జులైలోనే పాఠ్యపుస్తకాలు!

రాష్ట్రంలో గత విద్యాసంవత్సరంలో 407 ప్రభుత్వ జూనియర్ కాలేజీలున్నాయి. వాటిలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 1,10,130 మంది, ద్వితీయ సంవత్సరంలో 86,291 మంది కలిపి 1,96,421 మంది విద్యార్థులు చదివారు. పది శాతం అదనంగా కలిపి పాఠ్యపుస్తకాలను ముద్రించి ఇవ్వాలంటూ తెలుగు అకాడమీకి ఏప్రిల్‌లోనే ఇంటర్ బోర్డు అనుమతి ఇచ్చింది. అయితే తెలుగు అకాడమీకి శాశ్వత డైరెక్టర్‌ను ప్రభుత్వం నియమించలేదు. ప్రస్తుతం పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన ఇన్‌చార్జీగా వ్యవహరిస్తున్నారు. తెలుగు అకాడమీపై సరైన శ్రద్ధ వహించకపోవడం వల్ల ఇంటర్ పాఠ్యపుస్తకాల ముద్రణ ప్రక్రియ ఆలస్యమైంది. గతనెల 25న నిర్ణయం ...5లో

రాష్ట్రమంతటా ఎండ...

హైదరాబాద్ చుట్టూ వర్షం

కీసరలో 4.23 సెంటీమీటర్ల వాన

- రాయిని గూడెంలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రత



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రమంతా బుధవారం మాడుపగిలేలా ఎండలు కొడితే...హైదరాబాద్ చుట్టూతా ఉన్న ప్రాంతాల్లో మాత్రం వర్షం పడింది. జీహెచ్ఎంసీ పరిధిలో వాతావరణం మొత్తం చల్లబడింది. అయితే, ఉక్కపోత మాత్రం తీవ్రంగా ఉంది. మంగళవారం మూడు, నాలుగు డిగ్రీలు తగ్గిన ...5లో

మహిళా రెజ్లర్లకు మద్దతుగా

నేడు రాష్ట్ర వ్యాప్త నిరసనలు

సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన రెజ్లర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షులు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) పిలుపు నిస్తున్నది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, బ్రిజ్ భూషణ్ దిష్టి బొమ్మలు దహనం చేయాలని కోరింది. ఈమేరకు బుధవారం ఎస్‌కేఎం రాష్ట్ర కన్వీనర్లు టి.సాగర్, పశ్యపద్మ, ...5లో

అటవీ హక్కుల రక్షణకు

కదంతొక్కిన రైతులు

మహారాష్ట్రలోని పాలగఢ్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి

- వేలాదిగా తరలివచ్చిన గిరిజనులు,మహిళా రైతులు



ముంబయి : మహారాష్ట్రలో అన్నదాతల ఉద్యమాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) నేతృత్వంలో పాలగఢ్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని గత మే 30న ముట్టడించారు. ఈ ఆందోళన కార్యాక్రమంలో దాదాపు 25 వేల మంది పైగా అన్నదాతలు తరలివచ్చారు. వీరిలో అత్యధిక మంది గిరిజనులు, మహిళా రైతులు, వ్యవసాయ కార్మికులు భాగస్వామ్యం కావడం విశేషం. ఉప్పెనలా పోటెత్తిన రైతులు, గిరిజనులు కలెక్టరేట్‌ను దిగ్బంధించినంత పని చేశారు. అంతకుముందు కలెక్టరేట్ వరకూ భారీ ప్రదర్శన చేపట్టారు. అనంతరం సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్‌కు ఏఐకేఎస్ నాయకుల బృందం వినతిపత్రం సమర్పించారు. దీంతో మహారాష్ట్ర ప్రభుత్వం పలు ప్రధాన డిమాండ్లను నెరవేర్చేందుకు హామీ ఇచ్చింది. ఇవీ ప్రధాన డిమాండ్లు : అటవీ హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఎ) కింద భూముల కోసం దాదాపు 61 వేల మంది పైగా క్లయిమ్ చేసుకున్నారని, వారందరి ప్రస్తుత స్థితి ఎఐకెఎస్‌తో పంచుకోవాలి. కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా భూహక్కుల కోసం మంగళవారం నాడు సమర్పించిన వేలాది దరఖాస్తులను సంబంధిత తహశీల్దార్ కార్యాలయాలకు పంపి సానుకూల నిర్ణయం తీసుకోవాలి. ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి గిరిజనులు సాగు చేసుకున్న భూముల్లో పంట చేతికొస్తుందని, ఆ భూమలన్నింటిపైనా ఆదివాసీలకు హక్కులు కల్పించాలి. 1940లలో ఎఐకెఎస్ నేతృత్వంలో సాగిన ఆదివాసీ మహోద్యమం సమయంలో వందలాది మంది భూస్వాములను ...5లో

పదేండ్ల తెలంగాణ ప్రస్థానం...

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం

- దశాబ్ది ఉత్సవాల సంబురం





నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదేండ్లు అవుతున్న సందర్భమిది. 2 జూన్ 2014 నాటి నుంచి తెలంగాణ పాలనకు అడుగులు పడితే... అధికారిక లెక్కల ప్రకారం అప్పటి నుంచి ఇప్పటిదాకా సంక్షేమ, అభివృద్ధి రంగాల్లో రాష్ట్ర ప్రగతి ఎలా ఉందో సమీక్షించుకోవాల్సిన సమయమిది. ఈ పదేండ్ల ప్రగతి ప్రస్థానంలో తెలంగాణ అనేకాంశాల్లో పురోగమిస్తోందని గణాంకాలు చెబుతున్నాయి. లక్షలాది నిరుపేద కుటుంబాలు... ఈ కాలంలో అమల్లోకి వచ్చిన వివిధ పథకాలు, కార్యక్రమాల ద్వారా గతం కంటే కొంత మెరుగైన ప్రయోజనాలు పొందుతున్నాయి. ఈ క్రమంలో సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ మరింత ముందుకెళ్లాలన్నది ప్రజల ఆకాంక్ష.

అనేక పోరాటాలు, బలిదానాల ఫలితంగా 2014 జూన్ 2న సాకారమైన తెలంగాణ రాష్ట్రం... శుక్రవారం (2 జూన్ 2023) నాటికి తొమ్మిదేండ్లను పూర్తి చేసుకుని.. పదో వసంతంలోకి అడుగిడుతున్నది. ఈ క్రమంలో సంక్షేమ రంగంలో పలు క్రియాశీలక నిర్ణయాలు, పథకాలతో పేదల జీవితాల్లో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని వెలుగులు నింపిన మాట వాస్తవం. మొత్తం 3.5 కోట్ల జనాభా ఉన్న మన రాష్ట్రంలో 44,12,882 మందికి ప్రతీ నెలా ఆసరా పెన్షన్లు అందుతున్నాయి. వీటితోపాటు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బంధు, రైతు బీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రీషన్ కిట్, గొర్రెలు, బర్రెల పంపిణీ, చేప పిల్లల పంపిణీ, ఆత్మ గౌరవ భవనాలు, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలతోపాటు ...5లో

ఇండియా గేటుకు నో ఎంట్రీ

న్యూఢిల్లీ : దేశంలోని అగ్రశ్రేణి రెజ్లర్లు ఇండియా గేట్ వద్ద నిరవధిక నిరాహార దీక్షకు ప్రణాళికను ప్రకటించిన మరుసటి రోజే, ఢిల్లీ పోలీసులు బుధవారం ఇండియా గేట్‌ను చుట్టుముట్టారు. ఇండియా గేటు చుట్టు ఉన్న గార్డెన్ (పచ్చిక బయళ్ళ)లోకి ప్రజల ప్రవేశాన్ని నిషే ధించారు. ఇండియా గేట్ లాన్‌లకు వెళ్లే అండర్‌పాస్ పాదచారులను సైతం వెళ్లనివ్వటంలేదు. ప్రజలు పచ్చిక బయళ్లకు రాకుండా వివిధ ప్రాంతాల్లో పోలీసులను కూడా మోహరిం చారు. బారికేడ్లకు నో ఎంట్రీ (ప్రవేశం లేదు) బోర్డులను అతికించారు. 'ఇటీవల కురిసిన వర్షాలకు గడ్డి దెబ్బతింది. గడ్డి పెరగటానికి ఈ నిర్ణయం తీసుకున్నాం' అని ఓ అధికారి చెప్పారు. రెజ్లర్లు ఇక్కడ ఆందోళనకు దిగకుండా ఉండేందుకే నని ఆ అధికారి చివరకు చెప్పారు.

మీడియా వార్తల్లో నిజం లేదు: ఢిల్లీ పోలీసులు

బ్రిజ్ భూషణ్ పై ఆధారాలు లేవని మీడియా వచ్చిన వార్తల్లో నిజం లేదని ఢిల్లీ పోలీసులు తెలిపారు. సరైన ఆధారాలు దొరకలేదని కొన్ని టీవీ చానళ్లు చెప్తున్నాయనీ, అందులో వాస్తవం లేదని తెలిపారు. ఈ ఆరోపణలపై దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. తుది నివేదికను కోర్టుకు సమర్పిస్తామన్నారు.

2న డీసీడబ్ల్యూ ముందు హాజరుకండి

ఢిల్లీ మహిళా కమిషన్ (డీసీడబ్ల్యూ) ముందు హాజరుకావాలని న్యూఢిల్లీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) ప్రణవ్ తాయల్‌కి డీసీడబ్ల్యూ చైర్ చీఫ్ స్వాతి మాలివాల్ సమన్లు జారీ చేశారు. డబ్ల్యూఎఫ్‌ఐ చీఫ్‌కు మైనర్ గుర్తింపును వెల్లడించే చర్యతో ఏమైనా సంబంధం ఉందా లేదా? అనే విచారణ కాపీతో జూన్ 2న కమిషన్ ముందు హాజరు కావాలని కోరారు. "ఈ కేసులో నిందితుడు (సింగ్) అత్యంత ప్రభావశీలుడు. ఇప్పటి వరకు అరెస్టు చేయబడలేదు. కేసు సున్నితత్వం, ప్రాణాలతో బయటపడిన వారికి, ముఖ్యంగా మైనర్‌కు ప్రత్యక్ష ముప్పును పరి గణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, పోలీసులను ఆదేశించింది. వారికి భద్రత కల్పించాలి. అటువంటి సందర్భంలో, ప్రాణాలతో బయటపడిన మైనర్ గుర్తింపు ను బహిర్గతం చేసే చర్యను తీవ్రంగా పరిగణించాలి' అని సమన్లలో పేర్కొన్నారు.

నేడు ముజఫర్‌నగర్‌లో మహాపంచాయత్ : నరేష్ టికాయిత్

రెజ్లర్లకు మద్దతుగా నేడు (గురువారం) ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లో మహా పంచాయత్ నిర్వహించనున్నట్టు రైతు నేత నరేష్ టికాయిత్ ప్రకటించారు. సుప్రీం కోర్టులో రెజ్లర్ల తరపున వాదించిన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ పోక్సో కేసులో ఇతరులను అయితే వెంటనే అరెస్టు చేస్తారని, కాని బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను మాత్రం అరెస్టు చేయరని విమర్శించారు.

రెజ్లర్ల ఆందోళనపై మీడియా ప్రశ్న, కేంద్రమంత్రి పరుగులు

లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్‌కు వ్యతిరేకంగా రెజ్లర్లు చేపట్టిన ఆందోళన రోజురోజుకీ ఉధృతంగా మారు తున్నది. ఈ క్రమంలోనే రెజ్లర్ల నిరసన గురించి కేంద్ర విదేశీ వ్యవ హారాల శాఖ సహాయ మంత్రి మీనాక్షి లేఖిని మీడియా ప్రశ్నిం చగా.. సమాధానం చెప్పకుండా ఆమె పరుగులు పెట్టారు. కేంద్రంలో బీజేపీ తొమ్మిదేండ్ల పాలన పూర్తయిన సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి మీనాక్షి లేఖిని విలేకరులు చుట్టు ముట్టారు. "రెజ్లర్ల ఆందోళనపై మీ స్పందన ఏంటి?" అని ఆమెను ప్రశ్నించారు. దీనికి కేంద్రమంత్రి సమాధానం చెప్పకుండా అక్కడి నుంచి పరుగులు పెట్టారు. మీనాక్షి లేఖి వెళ్తుండగా.. విలేకరులు కూడా ఆమెను అనుసరించారు. అదే ప్రశ్నను మళ్లీ అడగ్గా.. "న్యాయపరమైన ప్రక్రియ కొనసాగుతోంది" అని చెబుతూ ఆమె పరిగెత్తారు. కేంద్రమంత్రి 'చలో.. చలో.. చలో' అంటూ తన కారు వద్దకు పరిగెట్టిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

విచారణ పూర్తయ్యేవరకు వేచి ఉండండి: కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

డబ్ల్యూఎఫ్‌ఐ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ రెజ్లర్ల ఆందోళనలపై కేంద్ర యువజన, క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ తొలిసారి స్పందించారు. ఢిల్లీ పోలీసులు తమ విచారణ పూర్తి చేసేంత వరకూ రెజర్లు వేచిచూడాలని విజ్ఞప్తి చేశారు. రెజ్లర్లు తీసుకునే చర్య వల్ల క్రీడలు, రెజ్లర్లు కావాలనకునే వారి ఆకాంక్షలకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. క్రీడలు, క్రీడాకారులకు తాము సానుకూలమని చెప్పారు.

ఐఐఎఫ్‌ఎల్ ఫినాన్స్ 'బంగారు రుణాల మేళా'

హైదరాబాద్ : బ్యాంకింగేతర విత్త సంస్థ ఐఐఎఫ్‌ఎల్ ఫినాన్స్ 'బంగారు రుణాల మేళా' క్యాంపెయిన్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపింది. దేశ వ్యాప్తంగా ఉన్న 2600 శాఖల్లో జూన్ 30 వరకు ఇది కొనసాగుతుందని తెలిపింది. ఈ కాలంలో తనఖా రుణాల ఖాతాదారులకు లక్కీ డ్రా నిర్వహించి కార్, ఎలక్ట్రిక్ స్కూటర్, టివి తదితర బహుమతులను అందించనున్నట్లు ఐఐఎఫ్‌ఎల్ ప్రతినిధి సౌరభ్ కుమార్ తెలిపారు.

RICH `N' RICH FINANCE AND HOLDINGS LIMITED

CIN:L65910TG1992PLC014708
Registered Office: Flat No.403, Nirmal towers, Dwarakapuri Colony,Punjagutta Hyderabad Telangana,500082,India.

31.03.2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం (రూ. లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31.03.2022 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరానికి 31.03.2022 ఆడిట్‌చేసినవి
1	పూర్తి ఆదాయం	170.67	176.41	560.88	483.07
2	నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	61.93	101.28	173.34	145.27
3	పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	61.93	101.28	173.34	145.27
4	పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	45.74	71.56	129.11	104.47
5	పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	45.74	71.56	129.11	104.47
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు రూ.10/- చొప్పున)	500.00	500.00	500.00	500.00
7	రిజర్వులు (ముగిసిన గత సంవత్సరపు బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి	-	-	281.15	152.05
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది) ఎ) బేసిక్: బి) డైల్యూటెడ్:	0.91 0.91	1.43 1.43	2.58 2.58	2.09 2.09

గమనిక:
1. పై ఆర్థిక ఫలితాలు కమిటీచే సిఫారసు చేయబడినవి మరియు 30 మే, 2023 తేదీన నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా పరిగణించబడినవి మరియు ఆమోదించబడినవి.
2. 31 మార్చి, 2023తో ముగిసిన త్రైమాసికానికి ఫలితాలతోకలిపి ఆర్థిక ఫలితాలు అనునవి పూర్తి ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆడిట్‌చేసిన అంకెలు మరియు ప్రస్తుత ఆ.సంవత్సరానికి మూడవ త్రైమాసికం వరకు ప్రచురించిన ఆడిట్‌చేయని సంవత్సరం నుండి తేదీ అంకెల మధ్య బ్యాలెన్సింగ్ అంకెలు, అవి కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్షకు లోబడి ఉన్నాయి.
3. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్చేంజిలతో దాఖలు చేయబడిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ వెబ్‌సైట్ https://www.mrlimited.comపై మరియు స్టాక్ ఎక్చేంజీ(ల) వెబ్‌సైట్లు: http://www.msei.in నందు అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున మరియు కొరకు
సం/-
లక్ష్మి సత్యశ్రీ నెక్కంటి
చైర్‌పర్సన్
DIN: 07223878

ప్రదేశం: హైదరాబాద్
తేది: 30-05-2023

BANKA BIOLOO LIMITED

R/o: A-109 Express Apartments, Lakdi ka Pool, Hyderabad - 500004
C/o: Prestige Phoenix, 5 th floor, 1405, Uma Nagar, Begumpet, Hyderabad - 500016
+91 7780301502 • info@bankabio.com • www.bankabio.com • CIN: L90001TG2012PLC082811

31.03.2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల (రెండు స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్) సారాంశం (రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్‌అలోన్: ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేయనివి	స్టాండ్‌అలోన్: ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి	స్టాండ్‌అలోన్: ముగిసిన సంవత్సరం 31.03.2022 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్: ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్: ముగిసిన సంవత్సరం 31.03.2022 ఆడిట్‌చేసినవి
పూర్తి ఆదాయం	1241.19	4295.56	3908.75	853.16	4305.09	3920.45
నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	100.05	414.78	326.00	59.32	362.41	330.89
పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	100.05	414.78	326.00	59.32	362.41	330.89
పన్ను తరువాత నికర లాభం(మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	43.54	307.64	305.87	1.45	253.89	310.76
పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం & ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	49.35	313.44	309.27	7.25	259.70	314.17
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు 10/- చొప్పున)	1084.66	1084.66	1084.66	1084.66	1084.66	1084.66
రిజర్వులు (బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	2974.28	2974.26	2660.84	2925.24	2925.24	2665.53
వాటా ఒక్కింటికి రాబడి (త్రైమాసికానికి వార్షికం కానిది) ఎ) బేసిక్ బి) డైల్యూటెడ్	0.40 0.40	2.84 2.84	2.97 2.97	0.07 0.07	2.39 2.39	3.02 3.02

గమనిక:
1) పై పేర్కొన్న స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు 30 మే, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే పరిగణించబడినవి మరియు ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ మరియు అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద నేషనల్ స్టాక్ ఎక్చేంజితో దాఖలు చేయబడిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ వెబ్‌సైట్: www.bankabio.com పై మరియు స్టాక్ ఎక్చేంజి వెబ్‌సైట్: www.nseindia.com పై కూడా అందుబాటులో ఉంటాయి.

For Banka BioLoo Limited
సం/-
నమిత సంజయ్ బంక
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 05017358

ప్రదేశం: హైదరాబాద్
తేది: 31-05-2023

బడిబాటను విజయవంతం చేయాలి

- సర్కారు బడుల్లో విద్యార్థుల నమోదును పెంచాలి : టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈనెల మూడు నుంచి 17వ తేదీ వరకు జయశంకర్ బడిబాటను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) కోరింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చింది. బడిబాటలో స్వచ్ఛందంగా పాల్గొనాలని సూచించింది. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటంలో ఉపాధ్యాయులుగా తమవంతు కృషి చేస్తామని చెప్పారు. అయితే ఉపాధ్యాయుల కొరతను తీర్చి, మౌలిక సదుపాయాలు కల్పించి ప్రోత్సహించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైనే ఉందన్నారు. 'మన ఊరు - మన బడి' కార్యక్రమాన్ని అన్ని పాఠశాల లకూ వర్తింపజేసి సత్వరమే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ అన్ని యాజ మాన్యాల ఉపాధ్యాయులకూ బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేయాలని, మొదటి తేదీన వేతనాలివ్వాలని చెప్పారు. బకాయి ఉన్న మూడు డీఏలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలు జేఏసీగా ఏర్పడి ఐక్య ఉద్య మాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ దుర్గాభవాని, కోశాధికారి టి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కె సోమశేఖర్, ఎ వెంకట్, ఎం రాజశేఖర్‌రెడ్డి, వి శాంతకుమారి, జి నాగమణి, కె రవికుమార్, జి శ్రీధర్, ఎ సింహాచలం, వై జ్ఞానమంజరి, ఎస్‌కె మహబూబ్‌అలీ, ఎస్‌వై కొండలరావుతోపాటు జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రెజ్లర్ల ఆందోళనకు బెఫీ మద్దతు

హైదరాబాద్ : భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా మహిళా రెజ్లర్లు చేపట్టిన నిరసనకు మద్దతును ఇస్తున్నామని బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బెఫీ) జనరల్ సెక్రటరీ దేబాసిస్ బసు చౌదురి ఓ ప్రకటనలో తెలిపారు. బ్రిజ్ భూషన్ లైంగిక వేదింపులను నిరసిస్తూ ఏప్రిల్ 23 నుంచి రెజ్లర్లు పోరాటం చేస్తున్నప్పటికీ ఎన్‌డిఏ ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇస్తే తప్పా పోలీసులు కనీస విచారణ చేపట్ట లేదని విమర్శించారు. మే 28న నూతన పార్లమెంట్ ముందర ధర్నాకు ప్రయత్నించిన రెజ్లర్లపై పోలీసులు దాష్టీకంగా ప్రవర్తించారని అన్నారు. రెజ్లర్లకు మద్దతుగా జూన్ 1న సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ఇచ్చిన దేశ వ్యాప్త ఆందోళనలకు బెఫీ కూడా మద్దతును ఇస్తుందన్నారు.

పబ్లిక్ నోటీసు

సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా "ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ" పేరుతో రాజకీయ పార్టీని రిజిస్టర్ చేయాలని ప్రతిపాదించడం జరిగినది. పార్టీ కార్యాలయం ఇంటి నంబరు 8-6-666, శ్రీ బాలాజీ నగర్, బి.యస్.రెడ్డి నగర్, వనస్థలిపురం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం - 500070 లో ఉన్నది. ఈ పార్టీ ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 29A ప్రకారం రాజకీయ పార్టీగా నమోదు చేసుకోవడానికి భారత ఎన్నికల కమిషన్, న్యూఢిల్లీ వారికి దరఖాస్తును సమర్పించింది. పార్టీ ఆఫీస్ బేరర్ల చిరునామా క్రింది విధంగా ఉన్నాయి:

అధ్యక్షుడు: పి.సుబ్బారాయన్, హౌస్ నెం.8-6-666, శ్రీ బాలాజీ నగర్, వనస్థలిపురం, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, 500070.

సెక్రటరీ జనరల్: పి.ఎస్.ఎన్.మూర్తి, ఇంటి నెం. 4-12-197, భాగ్యలత కాలనీ, వనస్థలిపురం. 500070, హైదరాబాద్.

కోశాధికారి: టి.నాగభూషణం, ఇంటి నెం. 2-111, శాంతి నగర్, వనస్థలిపురం, హైదరాబాద్.

ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ రిజిస్ట్రేషన్‌పై ఎవరికైనా అభ్యంతరం ఉంటే, వారు తమ అభ్యంతరాన్ని దాని కారణాలతో, సెక్రటరీ (రాజకీయ పార్టీ) భారత ఎన్నికల సంఘం, నిర్వాచన్ సదన్, అశోకా రోడ్, న్యూఢిల్లీ - 110001 వారి ఈ ప్రకటన ప్రచురించిన 30 రోజులలోపు పంపవచ్చు.

NETTLINX — Your Power to Communicate

NETTLINX LIMITED, Registered office: 5-9-22, 3rd Floor, My Home Sarovar Plaza, Secretarial Road, Saifabad, Hyderabad - 500 063 Telangana State. India.
Tel : +91-40-23232200 | Fax. +91-40-23231610, URL : www.nettlinx.com,
E-mail:info@nettlinx.org | CIN: L67120TG1994PLC016930

పార్ట్ 1: 31 మార్చి,2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం

పూర్తి మొత్తాలు భారతీయ రూపాయలు లక్షల్లో, షేర్‌డాటా మినహా

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 31-Mar-2023 ఆడిట్‌చేసినవి	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 31-Dec-2022 ఆడిట్‌చేయనివి	స్టాండ్అలోన్: ముగిసిన సంవత్సరం 31-Mar-2023 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 31-Mar-2023 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 31-Dec-2022 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్: ముగిసిన సంవత్సరం 31-Mar-2023 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	340.82	243.70	1,024.11	673.10	445.43	2,304.02
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	80.70	46.33	187.53	16.78	(16.37)	31.40
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	80.70	46.33	187.53	16.78	(16.37)	31.40
4	పన్ను వ్యయాలు						
	ఎ) ప్రస్తుత పన్ను	19.63	12.67	48.77	9.93	17.37	51.17
	బి) ముందరి కాలవ్యవధి పన్నులు	-	-	0.07	0.07	-	(0.06)
	సి) వ్యత్యాస పన్ను	1.61	0.09	1.97	1.38	0.08	2.04
	మొత్తం పన్ను	21.24	12.76	50.81	11.38	17.44	53.14
5	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	59.46	33.57	136.72	5.40	(33.81)	(21.74)
6	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	-	-	-	-	-	-
	లాభ నష్టాల ఖాతాకు మళ్లీ విభజించలేని ఐటెమ్స్	-	-	-	-	-	-
	పోస్ట్ ఎంప్లాయిమెంట్ ఆబ్లిగేషన్స్‌కు అనుగుణంగా వాస్తవిక లాభాలు/(నష్టాలు)	-	-	-	-	-	-
	ఓసిఐ(ఎఫ్‌విటిఓసిఐ) ఈక్విటీ సెక్యూరిటీల ద్వారా ఫెయిర్ వ్యాల్యూ నికర లాభం/(నష్టం)	17.79	-	17.79	17.79	-	17.79
	లాభ నష్టాల ఖాతాకు మళ్లీ విభజించలేని ఐటెమ్స్‌పై ఆదాయపు పన్ను	(4.95)	-	(4.95)	(4.95)	-	(4.95)
	లాభ నష్టాల ఖాతాకు మళ్లీ వర్గీకరించలేని మొత్తం ఐటెమ్స్	12.84	-	12.84	12.84	-	12.84
	కాలవ్యవధి కోసం పూర్తి సమగ్ర ఆదాయం	72.30	33.57	149.56	18.24	(33.81)	(8.90)
	మైనారిటీ వడ్డీ	-	-	-	(5.43)	(2.85)	(19.14)
	పన్నుల తర్వాత నికర లాభం/నష్టం, మైనారిటీ వడ్డీ	-	-	-	23.67	(30.96)	10.24
7	ఈక్విటీ వాటా మూల ధనం	1,176.33	1,146.33	1,176.33	1,176.33	1146.3312	1,176.33
8	వాటా ఒక్కింటికి లాభం(ముఖవిలువ రూ.10 చొప్పున)(కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్లు) (వార్షికం చేయబడలేదు)						
	1) బేసిక్	0.51	0.29	1.16	0.09	(0.27)	(0.02)
	2) డైల్యూటెడ్	0.49	0.28	1.13	0.09	(0.27)	(0.02)

గమనిక: ఎ) సెబీ (లిస్టింగ్ & అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్చేంజీలతో దాఖలు చేయబడిన 31, మార్చి,2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసిక ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్చేంజీల వెబ్‌సైట్ (యుఆర్ఎల్ ఆఫ్ ఫైలింగ్స్: www.bseindia.com, www.msei.com మరియు కంపెనీ వెబ్‌సైట్: (www.nettlinx.com) పై కూడా లభించును.

బోర్డు వారి ఆదేశం మేరకు
For NETTLINX LIMITED
సం/-
డా.మనోహర్ లోకా రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN:00140229

ప్రదేశం: హైదరాబాద్
తేది: 30-05-2023

ATHENA GLOBAL TECHNOLOGIES LIMITED

3rd Floor, Western Wing, NCC House, Survey No. 64, Madhapur, Hyderabad - 500 082.

31, మార్చి, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు వార్షికానికి సంబంధించి ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	స్టాండ్అలోన్: ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్: ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 31.12.2022 (ఆడిట్‌చేయనివి)
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	207.68	1,154.67	392.46	212.15	1,259.79	569.94
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు గల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(386.16)	(956.25)	(116.41)	(798.67)	(2,265.11)	(329.72)
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(386.16)	(956.25)	(116.41)	(798.67)	(2,265.11)	(329.72)
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(332.75)	(890.15)	(65.18)	(749.82)	(2,202.52)	(283.23)
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియుఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(321.81)	(839.90)	(51.69)	(741.98)	(2,155.38)	(269.74)
ఈక్విటీ వాటా మూలధనం	1,338.00	1,338.00	1,275.00	1,338.00	1,338.00	1,275.00
రిజర్వులు (గత సంవత్సరపు బ్యాలెన్స్ షీట్స్‌లో చూపినట్లుగా రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)		(517.85)			(2,693.67)	
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ.10/- చొప్పున)						
బేసిక్	(2.49)	(6.65)	(0.51)	(5.60)	(16.46)	(2.22)
డైల్యూటెడ్	(2.49)	(6.65)	(0.51)	(5.60)	(16.46)	(2.22)
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ.10/- చొప్పున)						
బేసిక్	(2.49)	(6.65)	(0.51)	(5.60)	(16.46)	(2.22)
డైల్యూటెడ్	(2.49)	(6.65)	(0.51)	(5.60)	(16.46)	(2.22)

గమనికలు:
1. పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు 30,మే, 2023న నిర్వహించినవ వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2. సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్చేంజిలతో దాఖలుచేసిన త్రైమాసిక/వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్చేంజి వెబ్‌సైట్లు అనగా బిఎస్‌ఇ లిమిటెడ్: www.bseindia.com పై అందుబాటులో ఉంటాయి.

For Athena Global Technologies Limited
సం/-
ఎం. సత్యేంద్ర
డైరెక్టర్

తేది:30-05-2023
ప్రదేశం: హైదరాబాద్

బహిరంగ ప్రకటన

ICICI Bank | **బ్రాంచి ఆఫీసు:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్స్, బొమ్మనహళ్లి హొసూర్, మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్- పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిపిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	జిజెఆర్‌వి కన్‌స్ట్రక్షన్స్, ప్రతినిధియైన దీని పార్ట్‌నర్స్ సాయి కృష్ణ రుంకు, సాయి కుమారి రుంకు, ఫ్లాట్ నెం.201, ఫ్లాట్ నెం.163పార్ట్, కెవిఎస్ రెసిడెన్సీ, శ్రీరాంనగర్, సూరారం, సికింద్రాబాద్-500055/ 180705001367.	సూరారంకాలనీ, సూరారంగ్రామం, కుత్బుల్లాపూర్ మండలం, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా, హైదరాబాద్-500055 వద్దగల సర్వేనెం.107, ప్లాట్ నెం.968పైగల ఇ.నెం.03-070 మరియు ప్లాట్ నెం.969పైగల ఇ.నెం.03-071 వద్దగల నివాసిత ఆస్తి మొత్తం మరియు ఇంటి నెం.03-071 సరిహద్దులు :తూర్పు: ప్లాట్ నెం.968పై ఇంటి నెం.03-70, పడమర: ప్లాట్ నెం.970పై ఇంటి నెం.03-77, ఉత్తరం:ప్లాట్ నెం.978పైగల ఇంటి నెం.01-114, దక్షిణం: 40అ.వెడల్పు రోడ్. ఇంటి నెం.03-070 సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.967పై ఇంటి నెం.03-69, పడమర: ప్లాట్ నెం.969పై ఇంటి నెం.03-71, ఉత్తరం:ప్లాట్ నెం.977పైగల ఇంటి నెం.03-115, దక్షిణం: 40అ.వెడల్పు రోడ్. ప్రస్తుత మరియు భవిష్యత్ రెండింటితో భూమి శాశ్వతంగా జతచేసిన లేదా జతచేయబడు ఫిక్చర్లు, ఫిట్టింగులు మరియు అన్ని ప్లాంట్ మరియు మెషినరీతోసహా దానిపైగల అన్ని భవనాలు మరియు నిర్మాణాలు.	28/04/2023 Rs. 87,52,526.00/-	02/02/2023
2.	ఐ2స్పేస్ వెబ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధియైన దీని డైరెక్టర్లు భార్గవ వంగపల్లి, టి.సుష్మ/ 3వ అంతస్తు, ఫ్లాట్ నెం.945, రోడ్ నెం.2, వివేకానందనగర్, కెపిహెచ్‌బి సికింద్రాబాద్-500072 180605002764.	గాజులరామారం గ్రామం, కుత్బుల్లాపూర్ మండలం మరియు మున్సిపాలిటీ (జిహెచ్ఎంసి), రంగారెడ్డి జిల్లా వద్దగల మహాదేవపురం రెసిడెన్షియల్ ప్రాజెక్టు, ఫేజ్-2 యొక్క "ఉజ్వాల ఎన్‌క్లేవ్" లోని సర్వే నెం.302లోని ప్లాట్ నెం.158పై (267.00చ.గ.లకుగాను) 33.00చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోసహా కార్‌పార్కింగ్ మరియు (ఉమ్మడి ఏరియాతోకలిపి) మరియు 1000చ.అ.ల నిర్మితమైన ఏరియాతో (2వ అంతస్తులోని) అసంపూర్తి ఫ్లాట్ నెం.202 మొత్తం మరియు సరిహద్దులు: స్థలానికి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్‌నెం.159, దక్షిణం: ప్లాట్‌నెం.157, తూర్పు: ప్లాట్ నెం.143, పడమర: 33-0" వెడల్పురోడ్డు. ఫ్లాట్‌కొరకు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్, మెట్లు& లిఫ్ట్.	28/04/2023 Rs. 25,22,520.00/-	31/10/2022
3.	త్రిఓన్ కన్సల్టింగ్ ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధియైన దీని డైరెక్టర్లు: మల్లికార్జున పి., ఎస్ వి సంగారెడ్డి & వెంకట రమణమ్మ పేసాల/ ఫ్లాట్ నెం.76 మరియు 77, ఫ్లాట్ నెం.202, అంకిత్ అపార్ట్‌మెంట్స్, సాయినగర్, జెఎన్‌టియు ప్రక్కన, సికింద్రాబాద్- 500085/ 631205029751/ 631255002006.	ఆస్తి యొక్క షెడ్యూలు: ఉటుకూరు గ్రామం, కడప రూరల్, కడప జిల్లా, ఆం.ప్ర-516126 వద్దగల 101/241-5-1 ఆస్తి మొత్తం భాగం. తూర్పు: రోడ్డు, పడమర: చంద్రశేఖర్ ఇల్లు, ఉత్తరం: 38 లింక్ వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.81 యొక్క సైటు. ప్రస్తుత మరియు భవిష్యత్ రెండింటితో భూమి శాశ్వతంగా జతచేసిన లేదా జతచేయబడు ఫిక్చర్లు, ఫిట్టింగులు మరియు అన్ని ప్లాంట్ మరియు మెషినరీతోసహా దానిపైగల అన్ని భవనాలు మరియు నిర్మాణాలు.	18/04/2023 Rs. 32,77,697.00/-	28/02/2023

నోటీసు సరిగా ఐట్యాదాలగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేది: జూన్ 01, 2023
ప్రదేశం: సికింద్రాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

BRIGHTCOM GROUP LIMITED

(NSE & BSE -BCG)
Regd. Office: Floor: 5,Fairfield By Marriott,Road No: 2, Nanakramguda,Gachibowli, Hyderabad - 500032,India.
CIN:L64203TG1999PLC030996, Tel: +91 40 6744 9910, Fax: +91 22 6645 9677, www.brightcomgroup.com, email:ir@brightcomgroup.com

31, మార్చి, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు వార్షికానికి సంబంధించి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక

పూర్తి మొత్తాలు భారతీయ రూ.లక్షల్లో షేర్ డేటా మినహా

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 31-Mar-2023 (audited)	31-Dec-2022 (Unaudited)	31-Mar-2022 (audited)	స్టాండ్అలోన్: ముగిసిన సం॥నికి 31-Mar-2023 (audited)	31-Mar-2022 (audited)	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 31-Mar-2023 (audited)	31-Dec-2022 (Unaudited)	31-Mar-2022 (audited)	కన్సాలిడేటెడ్: ముగిసిన సం॥నికి 31-Mar-2023 (audited)	31-Mar-2022 (audited)
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	10,679.91	11,856.51	9,399.97	43,391.27	36,681.09	136,792.38	286,516.90	124,042.89	739,676.73	501,958.77
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	624.84	597.09	51.47	1,420.00	377.06	32,261.60	74,615.50	31,650.91	190,011.97	125,810.28
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	624.84	597.09	51.47	1,420.00	377.06	54,392.74	22,305.89	31,650.91	190,011.97	125,810.28
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	424.61	393.86	13.52	933.90	171.57	22,914.92	54,392.74	22,305.89	137,099.36	91,220.06
S	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	368.47	501.78	119.63	1,470.97	342.77	19,399.63	62,705.06	31,327.02	176,649.95	103,484.46
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం	40,370.44	40,370.44	40,358.44	40,370.44	40,358.44	40,370.44	40,370.44	40,358.44	40,370.44	40,358.44
7	రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి) సెక్యూరిటీస్ ప్రీమియం ఖాతా నికర విలువ బాకీపడిన డెట్ బాకీపడిన రిడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్లు	-	-	-	-	121,617.44	-	-	-	-	469,090.59
8	డెట్ ఈక్విటీ రేషియో (నికర) వాటా ఒక్కింటికి రాబడి (రూ. 2/- చొప్పున)(కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)	-	-	-	-	-	-	-	-	-	-
	బేసిక్ :	0.021	0.020	0.001	0.046	0.010	1.14	2.69	1.11	6.79	4.52
	డైల్యూటెడ్ :	0.021	0.020	0.001	0.046	0.010	1.14	2.69	1.11	6.79	4.52

గమనిక:
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద 31, మార్చి,2023తో ముగిసిన వార్షికానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలు స్టాక్ ఎక్చేంజిలతో దాఖలుచేయబడిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ సారాంశం పై విధంగా ఉన్నవి. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్చేంజి వెబ్‌సైట్స్ (ఫైలింగ్ యుఆర్ఎల్: www.bseindia.com & www. nseindia.com)పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.brightcomgroup.com పై అందుబాటులో ఉంటాయి.
1. పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు 30,మే,2023 తేదీన నిర్వహించబడిన సమావేశంలో కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఆమోదించబడినవి.
2. ఈ ఫలితాలు కంపెనీల చట్టం, 2013 మరియు అతరగుర్తించిన అకౌంటింగ్ ప్రాక్టీసెస్ మరియు వర్తించు విధానాల యొక్క సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఏఎస్)ను అనుసరించి సిద్ధంచేయబడినవి.
3. కంపెనీ వారు రెండు సెగ్మెంట్లను అనగా డిజిటల్ మార్కెటింగ్ మరియు సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌ను ఆపరేట్ చేస్తున్నారు.
4. గత సంవత్సరం యొక్క త్రైమాసికం అంకెలు బ్యాలన్సింగ్ నిమిత్తం ఆడిట్ చేసేందుకు అంకెలను పూర్తి ఆర్థిక సంవత్సరం యొక్క ఫలితాలతో బాలన్సింగ్ చేయుటకు వార్షికం నుంచి తేదీ నాటికి నిర్వహించుటకు మూడో త్రైమాసికం మరియు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కోసం ఉపయోగించబడినవి.
5. గత కాలవ్యవధి/ సంవత్సరం కొరకు అంకెలు అవసరమైనచోట రీగ్రూప్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.
6. బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఫైనల్ డివిడెండ్‌ను రూ.0.10పైస/ ఈక్విటీ షేర్‌పై రూ.2/ ఆర్థిక సంవత్సరం 202-23, దీనిపై షేర్‌హోల్డర్ల యొక్క సమ్మతి కోసం వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆమోదం కోసం సిఫారసు చేయబడినవి.
7. సెబి వారు 13,ఏప్రిల్,2023 తేదీన మధ్యంత ఆదేశాలతో పాటుగా షోకాజ్ నోటీసును కంపెనీ వారికి జారీ చేశారు. తద్వారా పలు సమస్యలపై ఫోరెన్సిక్ ఆడిట్ కోరి ఉన్నారు. మా యొక్క సమీక్షపై కడి రిపోర్టు ఇన్వెస్టిగేషన్ ఆధారంగా రావాల్సి ఉన్నది.
8. సెబి యొక్క మధ్యంతర ఉత్తర్వు మరియు షోకాజ్ నోటీసు తేది:13,ఏప్రిల్,2023కు అనుగుణంగా దీనిపై రిఫర్ చేయబడిన పాయింట్ నెం.177(డి) ప్రకారం కంపెనీ వారు ఒక స్వతంత్ర్య డైరెక్టర్‌ను బోర్డు ఆఫ్ డైరెక్టర్ల నుంచి నియమించుకోవాల్సి ఉంటుంది, సదరు ఆదేశాల యొక్క జారీ చేయబడిన తేదీ నుంచి పదిహేను రోజుల్లో ఈ పనిని పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ ఆర్డర్‌కు అనుగుణంగా,కంపెనీ వారు సెబి యొక్క 28,ఏప్రిల్,2023 తేదీన జారీ చేసిన సమాచారం మేరకు, ఇద్దరు స్వతంత్ర్య డైరెక్టర్లను బోర్డు ఆఫ్ డైరెక్టర్ల నుంచి నియమించుకోవడం జరిగింది మరియు ముగ్గురు అన్‌లిస్టెడ్ సబ్సిడీలను అన్‌లిస్ట్ చేయబడినవి.
9. సెబి యొక్క మధ్యంతర ఉత్తర్వుతో పాటుగా షోకాజ్ నోటీసు తేది:13,ఏప్రిల్,2023లోని రిఫర్ చేయబడిన పాయింట్ నెం.177(ఇ) కంపెనీ వారు ప్రతి ఒక్క సబ్సిడరీల నుంచి స్టాండ్అలోన్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్‌ను దీని యొక్క వెబ్‌సైట్‌పై పొందుపర్చబడినది, దీనికి సంబంధించిన పిరియడ్ 2014-15 ఆర్థిక సంవత్సరం మరియు ఆర్థిక సంవత్సరం 2021-22. ఆర్డర్ తర్వాతగా కంపెనీ వారు ఆర్థిక ఫలితాలు అప్‌లోడ్ చేయబడినవి/వెబ్‌సైట్‌పై ఫైనాన్షియల్ సబ్సిడరీల పొందుపర్చబడినవి.
10. సెబి యొక్క మధ్యంతర ఆదేశాలతో పాటుగా షోకాజ్ నోటీసు 13,ఏప్రిల్,2023 ప్రకారం మరియు దీనిలోని పాయింట్ 177(ఇ)(3)ప్రకారం, కంపెనీ యొక్క ఇంటర్నల్ టీమ్ వారు మరియు కంపెనీ యొక్క ఇంటర్నల్ ఆడిట్ ఫంక్షన్ యొక్క ఎవిడెన్స్ పేర్కొనబడినది. 11.రివ్యూ ప్రకారం, పేరెంట్ కంపెనీ వారు అనగా మెసర్స్ బ్రైట్‌కామ్ గ్రూప్ లిమిటెడ్ వారు రూ.10,10,87,783/- వారు పొందివున్నారు.దీనికి సంబంధించి దీని యొక్క సబ్సిడీల నుంచి డివిడెండ్లు చూపబడినవి.

సబ్సిడియరీల పేరు	డిఎ-ఎస్ఎ అర్జెంటైనా	డిఎ-ఎస్ఎ చిలీ	డిఎ-ఎస్ఎ పనామా	ద్యూమో కార్పొరేషన్	ఫ్రంటియర్ డేటా మేనేజ్‌మెంట్ ఐఎన్‌సి	ఇంటర్నేషనల్ ఎక్స్‌ప్రెషన్స్ ఐఎన్‌సి	ఆన్‌లైన్ మీడియా సొల్యూషన్స్ లిమిటెడ్	మొత్తం
Amount in INR	1,193,051	443,710	1,629,545	15,262,000	29,107,463	12,992,305	40,459,709	101,087,783

For BRIGHTCOM GROUP LIMITED
ఎం. సురేశ్ కుమార్ రెడ్డి
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00140515

తేది: 31-05-2023
ప్రదేశం: హైదరాబాద్

సంక్షోభంలో ప్రయివేటు కాలేజీలు

30లోపు పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయాలి

- లేకుంటే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం : టీపీజేఎంఏ అధ్యక్షులు గౌరి సతీశ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రయివేటు జూనియర్, డిగ్రీ కాలేజీలు సంక్షోభంలో ఉన్నాయని తెలంగాణ ప్రయివేటు జూనియర్ కాలేజీ యాజమాన్యాల సంఘం (టీపీజేఎంఏ) అధ్యక్షులు గౌరి సతీశ్ అన్నారు. ఈనెల 30లోపు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను సకాలంలో ప్రభుత్వం విడుదల చేయకుంటే కాలేజీలు ఎలా నడుస్తాయని, విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందుతుందని ప్రశ్నించారు. ప్రయివేటు జూనియర్ కాలేజీలకు ట్యూషన్ ఫీజు ప్రథమ సంవత్సరానికి రూ.1,760, ద్వితీయ సంవత్సరానికి రూ.1,940 ఉందని వివరించారు. అయితే జీవో నెంబర్ ఒకటి ప్రకారం ఏటా పది శాతం ఫీజును పెంచాల్సి ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కానీ కాలేజీల తనిఖీ, గుర్తింపు ఫీజును మాత్రం 300 శాతం పెంచిందని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు రోజుల తర్వాత అన్ని జిల్లాల కలెక్టర్లను యాజమాన్యాలు కలిసి వినతిపత్రాలను సమర్పిస్తామన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విడుదలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేజీ టు పీజీ విద్యాసంస్థల నేత జి రమణారెడ్డి మాట్లాడుతూ మూడు విద్యాసంవత్సరాలుగా రూ.4,200 కోట్ల ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలున్నాయని చెప్పారు. మంత్రులు, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ప్రయోజనం లేదన్నారు. వివిధ సంక్షేమ పథకాలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు మాత్రం విడుదల చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని వెంటనే విడుదల చేయకపోతే యాజమాన్యాలు, సిబ్బందిని ఏకం చేస్తామన్నారు. టీపీజేఎంఏ ప్రతినిధులు బాలకృష్ణారెడ్డి, జహీర్‌ఖాన్, సతీష్, మల్లేశం, చంద్రయ్య మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల ప్రయివేటు కాలేజీలు మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాలమూరు వర్సిటీ పరిధిలో ఎనిమిది, ఎంజీయూ పరిధిలో 20 ప్రయివేటు డిగ్రీ కాలేజీలు మూతపడ్డాయని వివరించారు. ఏడాదికి రెండు సార్లు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కోరారు. అప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీపీజేఎంఏ నాయకులు మధుసూదన్‌రెడ్డి, పార్థసారథి, అమర్, ఇంద్రసేనారెడ్డి, సిద్దేశ్వర్, శేఖర్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

4న రవీంద్రభారతిలో చరిత్ర సదస్సు

కొత్త తెలంగాణ చరిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ, రాష్ట్ర ప్రభుత్వం సౌజన్యంతో 'తెలంగాణా చరిత్ర తొవ్వల్లో మనం-గమ్యం, గమనం' అనే పేరుతో చరిత్ర సదస్సును జూన్ నాలుగో తేదీన నిర్వహిస్తున్నట్టు కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ రామోజు హరగోపాల్, కార్యనిర్వాహక కార్యదర్శులు బండి మురళీధర్‌రెడ్డి, కట్టా శ్రీనివాస్, వేముగంటి మురళీకృష్ణ, బీవీ భద్రగిరీశ్ తెలిపారు. ఈ మేరకు వారు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ చరిత్ర సదస్సు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో దీకొండ నర్సింగరావు సభాప్రాంగణంలో తెలంగాణ ప్రాక్చరిత్ర పితామహుడు ఠాకూర్ రాజారాంసింగ్ వేదిక జరుగుతుందని పేర్కొన్నారు. నాలుగో తేదీన ఉదయం 9:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ హాజరవుతారనీ, ప్రొఫెసర్ అలోక్ పరాసేన్ సందేశం ఇస్తారని తెలిపారు.

అతిథులుగా తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మెన్ జూలూరి గౌరీశంకర్, తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, దక్కన్ హెరిటేజ్ ట్రస్టు చైర్మెన్ ఎం.వేదకుమార్, డాక్టర్ బండి మురళీధర్‌రెడ్డి, వారసత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.రంగాచార్య, చరిత్రకారులు విరువంటి గోపాలకృష్ణ, కందకుర్తి యాదవరావు, దామరాజు సూర్యకుమార్, కుర్రా జితేంద్రబాబు, ఈమని శివనాగిరెడ్డి, రామోజు హరగోపాల్ పాల్గొంటారు.

సదస్సులో ఐదు సెషన్లు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. సదస్సులో 20మందికి పైగా తమ చారిత్రక పరిశోధనలపై పత్రసమర్పణ చేయడానికి మన రాష్ట్రంతో పాటు ఢిల్లీ, గుజరాత్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు రానున్నారు. ఈ జాతీయ చరిత్ర సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

సంపాదకీయం

రాజ 'దండన'



ఒక శాంతియుత నిరసన సహనం నశిస్తే ఏమవుతుంది? ఒక ఆందోళన మహాఉగ్రరూపం దాల్చితే ఎలా ఉంటుంది? ప్రవాహం కట్టలు తెంచుకుంటే ఉప్పెనలా ఎలా మారుతుంది? కండ్లలో ఇంకుతున్న కన్నీళ్లు ఒక్కసారిగా నిప్పురవ్వలై ఎగిసిపడితే ఏం జరుగుతుంది? ఢిల్లీలో నలభై తొమ్మిది రోజులుగా రెజ్లర్లు చేస్తున్న న్యాయపోరాటమవుతుంది.

నెలరోజులకు పైగా ఆ ఆడబిడ్డల ఆవేదనను కనీసం పట్టించుకోకపోగా, వారి ఆందోళనలను అణచివేస్తూ.. అది చాలదన్నట్టు నిందితుడికి మద్దతుగా ర్యాలీలు తీస్తారట. అవును...రేపిస్టు, నేరస్తుడు బ్రిజ్‌భూషణ్‌కు మద్దతుగా జూన్5న మంత్‌లు, పరివార్ బలగాలు ఊరేగింపు చేస్తాయట. ఎంత దిగుజారుడుతనం...! ఎంతటి బరితెగింపు...!! రెజ్లర్లపై లైంగికదాడులకు పాల్పడిన బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాలని ఉద్యమిస్తే ఎఫ్ఐఆర్ దాఖలు చేయడానికి పోలీసులకు ఏడు రోజులు పట్టింది. అదే శాంతియుత నిరసన తెలుపుతున్న రెజ్లర్లపై ఏడు గంటలు కూడా పట్టలేదు.

లైంగిక వేధింపులకు పాల్పడుతున్న భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌కు వ్యతిరేకంగా చేపట్టిన మహిళా మల్లయోధుల ఆందోళన రోజురోజుకూ మహోద్యమంగా మారుతోంది. అన్ని రాజకీయపార్టీలు, సామాజిక, ప్రజాతంత్ర వాదుల మద్దతు కూడగడుతోంది. కానీ ఘనత వహించిన మోడీ ప్రభుత్వం నూతన పార్లమెంట్‌లో ప్రతిష్టించిన రాజదండం (సెంగోల్)ను మొదట వీరిపైనే ప్రయోగించింది! ప్రభుత్వం తమగోడు పట్టించుకోకపోవడంతో ఓపిక నశించిన రెజ్లర్లు మహిళల మద్దతుతో పార్లమెంట్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఇది సహించని కేంద్రం వారి శాంతియుత ఉద్యమంపై ఉక్కుపాదం మోపింది. మహిళలని కూడా చూడకుండా పార్లమెంట్ సాక్షిగా వారిని లాఠీలతో కుళ్లబొడిచింది. కాళ్లకు, చేతులకు గాయాలైన వారు వెనక్కి తగ్గలేదు. ఎర్రటి ఎండలో తమ బాధల్ని నినదిస్తుంటే అప్రజాస్వామికంగా వారి గొంతునొక్కింది. టెర్రరిస్టులకంటే అధ్వాన్నంగా వారిని అరెస్టు చేసింది. భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచదేశాలకు చాటిన రెజ్లర్లకు బీజేపీ సర్కార్ చేసిన సత్కారమిది!

విశ్వక్రీడా సమరమైన ఒలింపిక్స్‌లో అత్యధిక వ్యక్తిగత పతకాలు తెచ్చి పెట్టింది కుస్తీవీరులే. అలాంటి ఆటలో ప్రతిభ కనబర్చి దేశానికి పేరు తీసుకొచ్చిన ఆడబిడ్డల్ని పోలీసుల చేత ఈడ్చిపడేయడం బాధాకరం. ప్రపంచ దేశాల్లో ఏం జరుగుతుందో క్షణాల్లో తెలుసుకునే పాలిక పెద్దలకు పార్లమెంట్ బయట రెజ్లర్లు చేస్తున్న న్యాయ పోరాటం కనపడకపోవడం వైచిత్రి! వారు పతకాలు గెలిచినప్పుడు వారితో సెల్ఫీలు దిగి సోషల్ మీడియాలో ప్రదర్శనకు పెట్టిన ప్రధాని... ఒక ఎంపీని కాపాడేందుకు వారి ఉద్యమాన్ని అణిచివేస్తున్న తీరు విచారకరం. ప్రభుత్వాలంటే ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు వాటికి పరిష్కార మార్గాలు వెతకడం. కనీసం రెజ్లర్ల బాధేంటో వినే సమయం కూడా లేకపోతే ఎలా? ఇదేనా 'బేటీబచావో... బేటీ పడావో' నినాదానికి అర్థం..! నెలరోజులకు పైగా ఆ ఆడబిడ్డల ఆవేదనను కనీసం పట్టించుకోకపోగా, వారి ఆందోళనలను అణచివేస్తూ.. అది చాలదన్నట్టు నిందితుడికి మద్దతుగా ర్యాలీలు తీస్తారట. అవును... రేపిస్టు, నేరస్తుడు బ్రిజ్‌భూషణ్‌కు మద్దతుగా జూన్5న మంత్‌లు, పరివార్ బలగాలు ఊరేగింపు చేస్తాయట. ఎంత దిగుజారుడు తనం...! ఎంతటి బరితెగింపు...!! రెజ్లర్లపై లైంగిక దాడులకు పాల్పడిన బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాలని ఉద్యమిస్తే ఎఫ్ఐఆర్ దాఖలు చేయడానికి పోలీసులకు ఏడు రోజులు పట్టింది. అదే శాంతియుత నిరసన తెలుపుతున్న రెజ్లర్లపై ఏడు గంటలు కూడా పట్టలేదు. ఈ దేశంలో ఎవరి పక్షాన పాలన సాగుతుందో చెప్పడానికి ఇదొక ఉదాహరణ. క్రీడాకారులు, వారి సమస్యల పట్ల కేంద్రం ఎంతటి నిరంకుశత్వంతో వ్యవహరిస్తుందో, ఎంత ఏకపక్షంగా వ్యవహరిస్తుందో యావత్ ప్రపంచం గమనిస్తూనే ఉంది. ఒకవైపు పార్లమెంట్ బయట బాధితులపై ఉక్కుపాదం మోపుతూ మరోవైపు నిందితుడు బ్రిజ్‌భూషణ్ మాత్రం పార్లమెంట్ భవన ప్రారంభోత్సవంలో భాగస్వామిని చేయడం దేనికి సంకేతం?

రెజ్లర్ల న్యాయ పోరాటం ఇప్పట్లో సమసిపోయేలా లేదు. దానికి కారణం బ్రిజ్‌భూషణ్‌ను కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నించడమే. అందుకే అదిరింపులు, బెదిరింపులు, నిర్బంధాలు, అరెస్టులు దేనికీ వెనుకాడటం లేదు. అలాగని రెజ్లర్లు కూడా వెనక్కితగ్గే పరిస్థితి లేదు. ఇప్పుడా ఉద్యమం దేశమంతా విస్తరిస్తోంది. శాంతియుతంగా సాగుతున్న పోరాటానికి ప్రజలు, పార్టీల మద్దతు తోడైంది. అంతర్జాతీయ సంఘీభావం సైతం లభిస్తోంది. రెజ్లర్లకు మద్దతుగా యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ సమాఖ్య కూడా తీవ్రంగానే స్పందించింది. పార్లమెంట్ ఎదుట రెజ్లర్ల అరెస్టును ఖండించింది. ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్ భూషణ్‌పై వచ్చిన ఆరోపణలను తేల్చేందుకు చేపట్టిన దర్యాప్తు కమిటీ రిపోర్టుపై నిరుత్సాహాన్ని వ్యక్తం చేసింది. నలభై ఐదు రోజుల్లోగా రెజ్లింగ్ సమాఖ్యకు ఎన్నికలు నిర్వహించకుంటే... అప్పుడు ఆ ఫెడరేషన్‌ను సస్పెండ్ చేస్తామని హెచ్చరించింది. ఇది మంచి పరిణామం. రెజ్లర్లకు పోరాటానికి ఒక ఆలంబనలాంటిది. కానీ రాజ్యాంగం మీద ప్రమాణం చేసి దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడుతూ ప్రజల్ని రక్షిస్తానని, వారికి భద్రత కల్పిస్తామని గద్దెనెక్కిన పాలకులు దాన్ని విస్మరించడమే అసలు సమస్య. దీనికి పరిష్కారం పౌర సమాజమే చూపాలి.

ప్రత్యామ్నాయ సంస్కృతికి బాటలు వేసిన 'మేడే' ఉత్సవాలు

రాష్ట్రంలో మే దినోత్సవాలు ప్రత్యేకతను సంతరించుకుంటున్నాయి. ప్రత్యామ్నాయ సంస్కృతి అలవర్చటం కోసం గత సంవత్సరం ప్రారంభమైన ప్రయత్నాలు, ఈ సంవత్సరం మరింత ఊపందుకున్నాయి. మేడే అనగానే, ఎర్ర తోరణాలతో అలంకరణ, ఎర్ర అంగీలు, చీరలతో కార్మికులు, ఇతర శ్రామికులు అరుణ పతాకావిష్కరణలో పాల్గొనటం, సభలు, ప్రదర్శనలు సహజం. అవన్నీ ఇప్పుడు కూడా జరిగాయి. అదనంగా జరిగిన అనేక కార్యక్రమాలే ప్రత్యామ్నాయ సంస్కృతి పాదుకొల్పే ప్రయత్నంలో అమలు చేసిన ప్రత్యేకతలు. ఈ ప్రయత్నం జరిగిన ప్రతిచోటా సాధారణ కార్మికులలోనే కాదు, ఇతర ప్రజానీకంలో కూడా మంచి ప్రభావం పడింది. ప్రతి సంవత్సరం, ఇదే పద్ధతిలో మేడే ఉత్సవాలు నిర్వహించాలని అనేకమంది స్థానిక ప్రజలు సూచించటమే ఇందుకు నిదర్శనం.


ఎస్. వీరయ్య

మేడే రోజున చికాగో అమరవీరుల స్థూపంతో లేదా వారి ఫొటోలతో మండపం ఏర్పాటు చేయటం ఒక ప్రత్యేకత. కార్మికుల నివాస ప్రాంతాలలో మండపం ఏర్పాటు చేసి, పందిరి నిర్మించి, కార్మికులు, ఇతర ప్రజలు పాల్గొనడానికి వీలుగా ఏర్పాట్లు చేయటం వల్ల కుటుంబసమేతంగా పాల్గొన్నారు. వందలాది కుటుంబాలు పండుగ వాతావరణాన్ని స్ఫురించేవిధంగా సందడి చేశారు. వారం రోజులపాటు మండపం ఏర్పాటు చేసిన కేంద్రాలు కొన్నిచోట్ల జాతరలను తలపించాయి. అమరవీరుల మండపాలు స్ఫూర్తికేంద్రాలుగా వెలిశాయి. యూనియన్ల అడ్డుగోడలను పక్కనబెట్టి, సాధారణ కార్మికులు, వారి కుటుంబసభ్యులు ప్రతిరోజూ మండపాలను సందర్శించి, పిడికిలి బిగించి నమస్కరించారు. కొన్నిచోట్ల మధ్యతరగతి ఉద్యోగులు కూడా పాల్గొన్నారు. సీఐటీయూ కార్యక్రమంగా కాకుండా, అందరూ ఆమోదించే సాధారణ ఎర్రజెండాలు ప్రదర్శించటంతో అనేక యూనియన్లకు, అసోసియేషన్లకు చెందిన కార్మికులు, ఉద్యోగులు, ఏ యూనియన్‌కూ సంబంధంలేని సాధారణ కార్మికులు కూడా స్వచ్ఛందంగా పాల్గొన్నారు. అమరవీరుల మండపం దగ్గర కార్మికులు ఫొటోలు దిగి సోషల్ మీడియాలో ప్రదర్శించారు. రంగారెడ్డి జిల్లా కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో నిర్వహించిన ఉత్సవాలలో పాల్గొన్నవారు దాదాపు సగంమంది వలస కార్మికులే కావటం విశేషం.

మే దినోత్సవం కొత్త పద్ధతులలో నిర్వహించటం ప్రజలలో చర్చనీయాంశమైంది. ఈ ఉత్సవాల ప్రభావంతో మున్సిపల్, భవన నిర్మాణం, ట్రాన్స్‌పోర్టు వంటి రంగాలలో కొన్నిచోట్ల కార్మికులు సంఘటితం కావాలని నిర్ణయించుకున్నారు. ప్రయివేటు పారిశ్రామిక కార్మికులు, వలస కార్మికులు సంఘటిత కార్మికోద్యమానికి చేరువవుతున్నారు. వారికి మరింత విశ్వాసం కల్పించవల్సిన బాధ్యత కార్మికవర్గ నాయకత్వానిదే! సంఘటిత కార్మికోద్యమానిదే. పెట్టుబడిదారీ వర్గంగానీ, పాలకవర్గ పార్టీలు గానీ కులం, మతం, ప్రాంతం తదితర పేర్లతో కార్మికుల ఐక్యతకు చిచ్చుపెడుతున్న కాలమిది. ఈ ఎత్తుగడలను తిప్పికొట్టి కార్మికవర్గ ఐక్యతను కాపాడుకోవాలన్నా, ఉద్యమం ముందుకు సాగాలన్నా విశాల కార్మికవర్గాన్నీ, వారి కుటుంబాలను ప్రభావితం చేయగల స్థాయిలో కృషి పెరగాలి.

క్రికెట్, వాలీబాల్, షటిల్, కబడ్డీ, క్యారమ్స్, కోకో, స్కిప్పింగ్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, ముగ్గుల పోటీ, డ్రాయింగ్, పాటల పోటీలు నిర్వహించారు. దీనివల్ల బాలబాలికల నుంచి వృద్ధుల వరకు ఎవరికి నచ్చిన పోటీలో వారు భాగస్వాములయ్యారు. ముగింపు ఉత్సవాలలో విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ ఉత్సవాల నిర్వహణకు ఆయా ప్రాంతాలలో కమిటీలు ఏర్పడ్డాయి. కాలనీ అసోసియేషన్స్ నాయకులు, మేధావులు, డాక్టర్లు, లాయర్లు, జర్నలిస్టులు, కార్మిక నాయకులు, ఉద్యోగులు తదితరులు ఈ కమిటీల్లో పాలుపంచుకున్నారు. వనరుల సేకరణ, ఏర్పాట్ల బాధ్యతలు నిర్వహించారు. ప్రతిరోజు సాయంత్రం మండపం దగ్గర పాటలు, నృత్యాలు, మిమిక్రీ ప్రదర్శనలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో ధూంధాం చేశారు. ఈ వారోత్సవాలలో అంతర్లీనంగా వ్యక్తమైనది లౌకిక భావన. కులం, మతం, ప్రాంతీయ భేదాలకు అతీతంగా కార్మికులు పాల్గొన్నారు. లింగభేదాలను అధిగమించి ఐక్యతా స్ఫూర్తిని ప్రదర్శించారు. అంతేకాదు...కార్మికవర్గ ఐక్యపోరాట స్ఫూర్తి కేవలం కార్మికులకే పరిమితం కాలేదు. వారి భార్య భర్తలకు, కుటుంబ సభ్యులందరికీ ఈ చైతన్యాన్ని పంచింది. పరస్పర సహకార స్ఫూర్తినందించింది. శ్రామికుల మధ్య మతపరమైన విద్వేషాలు సృష్టించేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ లాంటి సంస్థలు, కేంద్ర పాలకులు ప్రయత్నాలు చేస్తున్న నేపధ్యంలో మేడే సందర్భంగా చేసిన ప్రయత్నం ప్రాధాన్యత సంతరించుకున్నది.



సమాజంలో ఘనీభవించి ఉన్న పురుషాధిక్యత కారణంగా యూనియన్ల ప్రధాన నాయకులు అత్యధిక సందర్భాలలో పురుషులే ఉంటున్నారు. సహజంగానే యూనియన్ నాయకత్వ హోదారీత్యా వీరే మే దినోత్సవం రోజు పతాకావిష్కరణ చేస్తున్నారు. ఈ సంప్రదాయాన్ని ఛేదించే ప్రయత్నం మరో అడుగు ముందుకేసింది. గత సంవత్సరంతో పోల్చితే పతాకావిష్కరణ చేసిన మహిళల సంఖ్య గణనీయంగా పెరిగింది. మేడ్చెల్ జిల్లాలో 185 పతాకావిష్కరణలు సీఐటీయూ ఆధ్వర్యంలో జరుగగా, వీటిలో 52చోట్ల మహిళలే ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో జరిగిన 160 పతాకావిష్కరణలలో 45చోట్ల మహిళలు ఆవిష్కరించారు. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే! పతాకావిష్కరణ సందర్భంగా కొబ్బరికాయలు కొట్టటం, అగర్‌బత్తీలు వెలిగించటం, ప్రసాదం పంచటం వంటి క్రతువులకు అది సందర్భం కాదని కార్మికులు అర్థం చేసుకుంటున్నారు. దీని ప్రాధాన్యతను ముందే కార్మికులకు వివరించటం ద్వారా ఇది సాధ్యపడింది. ఎర్రజెండాను పూజించటం అంటే దేవుడు, దేవతగా మార్చేయటమే కదా! భారమంతా దేవుడిమీద వేయటం ప్రజలలో ఉన్న నమ్మకం. కానీ, దేవుడిమీదనో, మరొకరిమీదనో భారం వేయటం ద్వారా సమస్యలు పరిష్కారం కావు. కార్మికవర్గానికి దోపిడీనుంచి విముక్తి రాదు. కార్మికవర్గం పోరాడి సాధించాలి. పోరాటానికి స్ఫూర్తినిచ్చేది ఎర్రజెండా. అందుకే ఎర్రజెండా నీడలో పోరుబాటన నడుస్తామని ప్రతినబూనవల్సిన సందర్భం. ఈ పోరాటాన్ని నీరుగార్చేందుకే పాలకవర్గాలు, వారి అనుయాయులుగా ఉన్న నాయకులు ఎర్రజెండా దగ్గర పూజలు ప్రోత్సహిస్తారు. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటనేత, స్వాతంత్ర్యోద్యమ నాయకుడు గాంధీనే దేవుడిగా కొలిచే ప్రయత్నాలు మన కండ్లముందే చూస్తున్నాం. కులనిర్మూలన కోసం పోరాడిన బీఆర్ అంబేద్కర్‌ను కూడా దైవంగా కొలిచే ప్రయత్నాలు చూస్తున్నాం. ఇలాంటి ప్రయత్నాలనే ఎర్రజెండా విషయంలో కూడా చేస్తున్నారు. పోరాట స్ఫూర్తినిచ్చే చిహ్నాలకు 'పవిత్రత'ను పులిమి దైవత్వం ఆపాదించే ప్రయత్నిమిది. కార్మికులు వెనుకబాటుతనం వల్ల ఎర్రజెండా ముందు పూజలు చేస్తున్నారని చూసీచూడనట్టు ఉండవల్సిన విషయం కాదు ఇది. కార్మికవర్గాన్ని చైతన్యపరచవల్సిన సందర్భం. ఫ్యూడల్ సంప్రదాయాలు బలంగా ఉన్న దేశంలో ఈ వెనుకబాటుతనం సహజమే! దానిమీద పోరాడవల్సిన కార్మికవర్గాన్ని ఆవైపు చైతన్యపరచటం కార్మికసంఘాల బాధ్యత కదా! అందుకే ఇది ప్రాధాన్యత గలిగిన అంశమే!

అమరవీరుల మండపాల దగ్గర, కొన్నిచోట్ల సహపంక్తి భోజనాలు కూడా ఏర్పాటు చేశారు. వందలాది కార్మికులు కుటుంబసమేతంగా పాల్గొన్నారు. కులవివక్షను అధిగమించేందుకు, చైతన్యం పెంపొందించేందుకు ఈ కృషి ఉపయోగపడుతున్నది. కుల, మత భేదాలను విస్మరించి, కలిసి భోజనం చేయటం, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఇది ఎక్కువ ప్రభావం చూపుతున్నది. ఇవి దళితవాడల్లో నిర్వహించినప్పుడు ఇతర సామాజిక తరగతులకు చెందినవారు వెళ్ళి పాల్గొనటం మరింత స్ఫూర్తినిస్తున్నది. కొన్నిచోట్ల రక్తదాన శిబిరాలు నిర్వహించారు. చలివేంద్రాలు ప్రారంభించారు. హెల్త్‌క్యాంపులు నిర్వహించి ఉచిత వైద్య సదుపాయం కల్పించారు. పేదలకు అంబలి కేంద్రాలు నిర్వహించారు. మే దినోత్సవం నాటికే రాష్ట్రంలో ఐకేపీ వీవోఏల సమ్మె పోరాటం ప్రారంభమైంది. ఇతర యూనియన్ల సభ్యులుగా ఉన్నవారు కొన్ని మండలాలలో సమ్మెలో చేరలేదు. కానీ మేడే వారోత్సవాల ప్రభావంతో సమ్మెలో చేరటం కూడా ఒక మంచి అనుభవం. సందడిగా సాగుతున్న అంతర్జాతీయ కార్మిక దినోత్సవాలు కార్మికులనే కాదు... వివిధ రాజకీయ పార్టీల స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులను కూడా ఆకర్షించాయి. తమంతట తాముగా వచ్చి పాల్గొన్న మునిసిపల్ కౌన్సిలర్లు ఉన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్, ఐసీడీఎస్ అధికారులు కూడా బహుమతి ప్రదానోత్సవంలో పాల్గొన్న సందర్భాలున్నాయి.

ఈ వారోత్సవాలలో అంతర్లీనంగా వ్యక్తమైనది లౌకిక భావన. కులం, మతం, ప్రాంతీయ భేదాలకు అతీతంగా కార్మికులు పాల్గొన్నారు. లింగభేదాలను అధిగమించి ఐక్యతా స్ఫూర్తిని ప్రదర్శించారు. అంతేకాదు...కార్మికవర్గ ఐక్యపోరాట స్ఫూర్తి కేవలం కార్మికులకే పరిమితం కాలేదు. వారి భార్య భర్తలకు, కుటుంబసభ్యులందరికీ ఈ చైతన్యాన్ని పంచింది. పరస్పర సహకార స్ఫూర్తినందించింది. శ్రామికుల మధ్య మతపరమైన విద్వేషాలు సృష్టించేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ లాంటి సంస్థలు, కేంద్ర పాలకులు ప్రయత్నాలు చేస్తున్న నేపధ్యంలో మేడే సందర్భంగా చేసిన ప్రయత్నం ప్రాధాన్యత సంతరించుకున్నది.

ముగింపు ఉత్సవాలు ఉత్తేజభరితంగా సాగాయి. కొన్ని కంపెనీల దగ్గర కూడా అమరవీరుల చిత్రపటాలు వారం రోజులపాటు ఉంచి కార్మికులు రోజూ నమస్కరించి డ్యూటీకి వెళ్ళారు. చివరిరోజు ఆ చిత్రపటం ప్రదర్శిస్తూ ప్రధాన కార్మిక ప్రదర్శనకు చేరుకున్నారు. అమరవీరుల భారీ కటౌట్లు, ఫొటోలు, యోధుల వేషాలతో, పెద్దపెద్ద ప్రభలు కట్టుకుని కార్మికులు ప్రదర్శనలో పాల్గొన్నారు. వాహనాలమీద కళారూపాలు ప్రదర్శిస్తూ ప్రదర్శనలలో ఆద్యంతం ఉత్తేజపరిచారు. బతుకమ్మ పాటలు, కోలాటాలతో కోలాహలంగా సాగాయి. మండపంలో ఉన్న అమరవీరుల స్థూపం లేదా చిత్రపటాన్ని ప్రదర్శన అగ్రభాగాన ప్రదర్శిస్తూ ముగింపు సందర్భంగా సీఐటీయూ కార్యాలయానికి అందజేశారు. అనేక జిల్లాలలో కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు కలిసి మే దినోత్సవంలో పాల్గొన్నారు. యువతీయువకులు, గృహిణులు, విద్యార్థులు సైతం ఈ ఉత్సవాలలో మమేకమయ్యారు. మే దినోత్సవం కొత్త పద్ధతులలో నిర్వహించటం ప్రజలలో చర్చనీయాంశమైంది. ఈ ఉత్సవాల ప్రభావంతో మున్సిపల్, భవన నిర్మాణం, ట్రాన్స్‌పోర్టు వంటి రంగాలలో కొన్నిచోట్ల కార్మికులు సంఘటితం కావాలని నిర్ణయించుకున్నారు. ప్రయివేటు పారిశ్రామిక కార్మికులు, వలస కార్మికులు సంఘటిత కార్మికోద్యమానికి చేరువవుతున్నారు. వారికి మరింత విశ్వాసం కల్పించవల్సిన బాధ్యత కార్మికవర్గ నాయకత్వానిదే! సంఘటిత కార్మికోద్యమానిదే. పెట్టుబడిదారీ వర్గంగానీ, పాలకవర్గ పార్టీలు గానీ కులం, మతం, ప్రాంతం తదితర పేర్లతో కార్మికుల ఐక్యతకు చిచ్చుపెడుతున్న కాలమిది. ఈ ఎత్తుగడలను తిప్పికొట్టి కార్మికవర్గ ఐక్యతను కాపాడుకోవాలన్నా ఉద్యమం ముందుకు సాగాలన్నా విశాల కార్మికవర్గాన్నీ, వారి కుటుంబాలను ప్రభావితం చేయగల స్థాయిలో కృషి పెరగాలి.

సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటనేత, స్వాతంత్ర్యోద్యమ నాయకుడు గాంధీనే దేవుడిగా కొలిచే ప్రయత్నాలు మన కండ్లముందే చూస్తున్నాం. కులనిర్మూలన కోసం పోరాడిన బీఆర్ అంబేద్కర్‌ను కూడా దైవంగా కొలిచే ప్రయత్నాలు చూస్తున్నాం. ఇలాంటి ప్రయత్నాలనే ఎర్రజెండా విషయంలో కూడా చేస్తున్నారు. పోరాట స్ఫూర్తినిచ్చే చిహ్నాలకు 'పవిత్రత'ను పులిమి దైవత్వం ఆపాదించే ప్రయత్నిమిది. కార్మికులు వెనుకబాటుతనం వల్ల ఎర్రజెండా ముందు పూజలు చేస్తున్నారని చూసీచూడనట్టు ఉండవల్సిన విషయం కాదు ఇది. కార్మికవర్గాన్ని చైతన్యపరచవల్సిన సందర్భం. ఫ్యూడల్ సంప్రదాయాలు బలంగా ఉన్న దేశంలో ఈ వెనుకబాటుతనం సహజమే! దానిమీద పోరాడవల్సిన కార్మికవర్గాన్ని ఆవైపు చైతన్యపరచటం కార్మికసంఘాల బాధ్యత కదా!



నైపుణ్య లేమితో ఉపాధికి దూరంగా యువత

ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశంగా భారత్ ఉంది. దేశ జనాభాలో సుమారు 65 శాతం జనాభా 28 సంవత్సరాల లోపు వారే అనగా "వర్క్ ఫోర్స్" అని గణాంకాలు చెబుతున్నాయి. ఆ మాటకు వస్తే, 45శాతం జనాభా 25 సంవత్సరాల లోపు వారే. వీరందరూ భారత్ భవిష్యత్తును మార్చడంలో క్రియాశీలకంగా మారనున్నారు. అయితే, వీరు చదివిన చదువుకు, చేసే ఉద్యోగిని సంబంధం లేకుండా ఉండటం గమనార్హం. వారి చేసే పనికి కావలసిన నైపుణ్యాలు లేక, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోవడం చాలా బాధాకరం. మనదేశంలో చదువులకు అకడమిక్ రికార్డు పరంగా మంచి మార్కులు, గ్రేడ్లు వస్తున్నా, తదుపరి వారి జీవన ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునుటలో నైపుణ్యాలు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం కొరవడి నిరుద్యోగంతో బాధపడుతున్నారు. యువతలో "చదువు (అకడమిక్)- నైపుణ్యాలు - నాలెడ్జ్" ఈ మూడు అంశాల మధ్య చాలా వ్యత్యాసం ఉంది. దీంతో ప్రపంచ మార్కెట్, ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునుటలో వెనుకబడి ఉంటోంది. ఈ గ్యాప్స్ ఎంత త్వరగా పూడ్చడానికి చర్యలు తీసుకుంటే, అంత త్వరగా ప్రపంచ మార్కెట్లను అందిపుచ్చుకుని వారితో పాటు, దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేసే అవకాశం ఉంది. సింగపూర్, సౌత్ కొరియా వంటి అభివృద్ధి చెందిన దేశాలు తమ దేశాల యువతకు భవిష్యత్తు అవసరాలను తీర్చే నైపుణ్యాలు, నాలెడ్జ్ అందిస్తూ ప్రపంచ మార్కెట్లను అందిపుచ్చుకుని, అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉండే విధంగా తర్ఫీదు ఇస్తున్నారు. అదే విధంగా, ఫిన్లాండ్ దేశం కూడా ఆ దేశ యువతకు వివిధ పరిశ్రమలకు అవసరమైన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం కలిగిన చదువును, నైపుణ్యాలు అందిస్తూ "టి.వి.ఈ.టి" ద్వారా ప్రపంచ మార్కెట్లో నిలబడే విధంగా కృషి చేస్తున్నారు. ఇటువంటి దేశాల వరవడిని మనదేశ యువతకు నేటి పాలకులు, ప్రభుత్వాలు అందించాలి. ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో మన యువత పట్టుబిగించి, తమ తమ మేధోమథనం ద్వారా భారత ఆర్థిక అభివృద్ధికి వెన్నెముక వలే నిలబడాలి.

ముఖ్యంగా విద్యా వ్యవస్థలో ఒకేషనల్ శిక్షణ అభివృద్ధి పరచాలి. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందు బాటులోకి తేవాలి. ఈ 21వ శతాబ్దంలో ఆధునిక కాలంలో ముఖ్యంగా ఆటోమిషన్, ఆర్టిఫీషియల్ ఇంటిలి జెన్స్, జీ-పాట్ వంటి నూతన చదువులు, విధానాలు అన్నింటా ఆధిపత్యం వహిస్తున్న ప్రస్తుత తరుణంలో మనదేశ విద్యా విధానంలో సాంకేతిక పరిజ్ఞానానికి, నైపుణ్యాల అభివృద్ధికి పెద్ద పీట వేయాలి. అంతే కానీ, కాలం చెల్లిన, మూఢ నమ్మకాలు, అంధ విశ్వాసాలు బలపరిచే చదువులకు చోటు ఇవ్వరాదు. సైంటిఫిక్ టెంపర్ ప్రోత్సాహించే చదువులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. కోవిడ్ అనంతరం ప్రపంచ వ్యాప్తంగా అనేక రకాల మార్పులు చోటు చేసుకున్నాయి. కొత్త కొత్త చదువులు, రంగాలు రంగప్రవేశం చేశాయి. ముఖ్యంగా నర్సింగ్, బ్యూటీ, వెల్నెస్, ఇంటర్ నెట్ సేవలు, ఆన్‌లైన్ వ్యాపారాలు, మార్కెట్లు సాఫ్ట్‌వేర్ రంగాలు, ఏనిమేషన్, గిగ్, మూన్ లైట్నింగ్, అంతరిక్ష పర్యాటకం, టూరిజం, పర్యావరణం, రెనెవబుల్ ఎనర్జీ ఇలా అనేక నూతన ఉద్యోగ ఉపాధి అవకాశాలు ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా మహిళలు, పురుషులు అనేక కోట్ల సంఖ్యలో ఉద్యోగాలు అందిపుచ్చు కుంటున్నారు. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మన యువత నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలి. ముఖ్యంగా కమ్యూనికేషన్, టీం వర్క్, సాఫ్ట్ స్కిల్స్, ఇంటిలిజెన్స్ వంటి వాటిని ఆకలింపు చేసుకోవాలి. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ ఇటీవల ప్రకటించిన నివేదిక ప్రకారం 2030 నాటికి భారత్ లో సుమారు 29 మిలియన్ల యువత నైపుణ్యలేమితో ఇబ్బంది పడుతుందని పేర్కొంది.ఇకనైనా చదివిన చదువుకు, అకడమిక్ పరిజ్ఞానంతో పాటు, నైపుణ్యాలు సాధించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగంలో మౌలిక సదుపాయాలు, ఫ్యాకల్టీ సదుపాయాలు ఏర్పాటు చేయాలి. అందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి బడ్జెట్లో నిధులు కేటాయింపులు పెంచాలి. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ఉపాధ్యాయ, అధ్యాపక ఖాళీలు భర్తీ చేయాలి. రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి. గ్రంథాలయాలు, లేబరేటరీలు అభివృద్ధి పరచాలి. శాస్త్ర సాంకేతిక చదువులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అన్ని రంగాల్లో పేటెంట్ హక్కులు చేజిక్కించుకునే విధంగా మన విద్యావ్యవస్థ నిర్మించాలి. భవిష్యత్తులో ప్రపంచ మార్కెట్లను మన ఆధీనంలో ఉండే విధంగా మన యువత నైపుణ్యాలు అందిపుచ్చుకొని, ఉద్యోగ ఉపాధి అవకాశాలతోపాటు, వ్యాపార రంగాల్లో సత్తా చాటాలి. 500 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపొందే క్రమంలో క్రియాశీలక పాత్ర పోషించాలి. అప్పుడు మాత్రమే మనదేశానికి వరంగా ఉన్న యువ జనాభా, భవిష్యత్తులో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరవేయగలదు.

- ఐ.పి.రావు


విఫల ప్రయోగం!

"ఒక కళాకారుడు తన ధ్యాసని చేసే పని మీద లగ్నం చేయకుండా ప్రేక్షకుల చప్పట్ల మీదా, అందుకోబోయే బిరుదుల మీదా ఉంచినప్పుడు కళంకం తప్పదు" అని సాగర సంగమం సినిమాలో కథానాయకుడు అంటాడు. 2016 నోట్ల రద్దు ఈ కోవలోకే వస్తుందేమో! ఆనాడు అట్టహాసంగా విడుదల చేసిన 2వేల రూపాయల నోట్లను రద్దు చేస్తున్నట్టుగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. క్లీన్ మనీ అనే కాన్సెప్ట్‌లో భాగంగా ఈ రద్దును ప్రకటిస్తున్నట్లుగా ఆర్బీఐ పేర్కొన్నది. ఈ నినాదం ఒక కుంటి సాకులా ఉన్నది. ఈ నోటును విడుదల చేసినప్పుడే అనేక విమర్శలను ఎదుర్కొన్నారు. ఇప్పుడు మొహం చాటేసిన చందాన దీనిని రద్దు చేశారు. అంచేత ఈ నోట్ల రద్దులన్నీ ఈ దశాబ్దపు విఫల ప్రయోగాలుగా చరిత్రలో నిలుస్తాయి. మేధావులంతా ఈ నిర్ణయాన్ని తప్పుబడుతుంటే సామాన్యులు అంగీకరిస్తున్నారని ఒక వక్రభాష్యాన్ని గోడీ మీడియా మోసింది. దీని గురించి తన పుస్తకంలో ప్రస్తావిస్తున్న నరేంద్ర మోడీకి నాలుగేళ్ళుగా ఆర్థిక సలహాదారుగా పని చేసి రిటైర్ అయిన అరవింద్ సుబ్రమనియన్ అన్నదేమంటే, 'నల్లధనం పోగేసిన వాళ్ళందరి రోగం కుదురుతుందన్న' భ్రమల్లో సదరు సామాన్యులు ఉండి మావి మేకలు పోతే వారివి ఆవులు పోతాయిగా అంటూ కొంత నష్టాన్ని కూడా భరించారు అని. గత నోట్ల రద్దు చేదు అనుభవం దృష్ట్యా కావచ్చు ఈసారి చాలా గడువు నోట్ల మార్పిడికి ఆర్బీఐ ఇచ్చింది. అయితే ప్రస్తుతం 2వేల రూపాయల నోట్లు సాధారణ ప్రజానీకం దగ్గర ఎక్కువగా లేవన్నది ఒక సమాచారం. అదేవిధంగా బ్యాంకుల దగ్గర కూడా ఈ నోట్లు లేవని కూడా తెలుస్తుంది. 2వేల నోట్ల మొత్తం విలువ 3.62 లక్షల కోట్ల రూపాయలు అని ఆర్బీఐ తేల్చింది. మరి ఈ నగదు ఎవరి దగ్గర ఉన్నట్లు? తాజా సమాచారం ప్రకారం నోట్ల మార్పిడి కన్నా వాటిని డిపాజిట్ చేయడానికే కొందరు మొగ్గు చూపుతున్నారని తెలుస్తోంది. అది బ్యాంకులోకి చేరే క్రమంలో ఎంత మందిని జవాబు దారి చేయనున్నారు, వారి పన్ను పరిధులెంతా... అనే అంశాలు బయట పెట్టగలిగితే ఆర్బీఐ కార్యకలాపాలపై ప్రజలకు నమ్మకం ఏర్పడుతుంది.


జి. తిరుపతయ్య

నోట్ల రద్దు గుర్తుకు రాగానే కొందరిలో భయానక దడ పుడుతుంది. ఎందుకంటే ఏడేండ్ల క్రితం 2016 నవంబర్‌లో రాత్రికి రాత్రి ప్రకటించబడిన నోట్లరద్దు పర్యవసానాలు సాధారణ ప్రజానీకాన్ని చాలా ఇబ్బంది పెట్టాయి. కొందరు పెద్దల అండతో ముందుగానే మేల్కొని కావలసిన నగదు వ్యవహారాలను చక్కబెట్టుకున్న వారు తమ దగ్గర ఉన్న నూతన కరెన్సీ నోట్లను పాత నోట్లతో మార్చుకుంటూ ఒక కోటి రూపాయలకు 30లక్షల రూపాయల కమిషన్‌ని తీసుకున్నట్లుగా అనేక వార్తలు వెలువడ్డాయి. గిరిజన ప్రాంతాల ప్రజలు పల్లెటూరి అమాయక ప్రజానీకం తమ దగ్గర ఉన్న రెండు మూడు నోట్లను మార్చుకోవడానికి కూడా ఎంతో చెల్లించుకోవలసి వచ్చింది. పాత నోట్లు మార్చు కోవడానికి బ్యాంకుల దగ్గర పోస్టాఫీస్ దగ్గర కిలోమీటర్ల మేర క్యూలైన్‌లలో నిలబడాల్సి వచ్చింది. నగదు అవసరమేర్పడిన కొందరు రోగులు యూరిన్ బ్యాగులతో సహా వచ్చి బ్యాంకుల దగ్గర నిలబడి గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. ఈ క్రమంలో అధికారిక లెక్కల ప్రకారం 109మంది చనిపోయినట్లుగా కూడా తేల్చారు. నగదును మార్చే క్రమంలో బ్యాంకుల సిబ్బంది కూడా అనేక ఇబ్బందులు పడ్డారు. ఓవర్ టైంలు చేసి కొందరు ప్రాణాలు పోగొట్టుకున్నారు. మరికొందరైతే నగదు మార్చే క్రమంలో పొరపాటున కొన్ని ప్రొసీజర్లను పాటించక పోవడంతో తీవ్రమైన క్రమశిక్షణ చర్యలకు లోనయ్యారు. అనేక ఎల్ఐసి కౌంటర్లలో కూడా క్యాషియర్లు ఇబ్బందులకు గురయ్యారు. నగదు కొరత ఏర్పడి రోజు కూలీలకు కొన్ని నెలల పాటు ఉపాధి కరువైంది. నగదు ఆధారిత వ్యాపారాలు కర్మాగారాలు నిర్మాణాలు వంటి పనులన్నీ కొన్ని నెలలుగా ఆగిపోయాయి. సాధారణ పరిస్థితిలో నెలకొనడానికి చాలా కాలం పట్టింది. అరవింద్ సుబ్రమనియన్ చెప్పినట్లు చరిత్రలో ఎక్కడా నోట్ల రద్దుతో అవినీతిని అంతం జేసినట్లు గానీ ఎగవేత దారులను ఏరిపారేసినట్లు గానీ ఆనవాళ్ళు లేవు. అంతే కాకుండా సుబ్రమనియన్ సమర్పిస్తున్న గణాంకాల ప్రకారం నోట్ల రద్దుకన్నా ముందు సగటున 8శాతం సాలీనా వృద్ధి సాధిస్తే నోట్ల రద్దు అనంతరం ఏడు త్రై మాసికాల్లో (దాదాపు రెండేళ్ళ కాలానికి) కేవలం 6.8శాతం మాత్రమే నమోదైంది. అంచేత ఏకపక్షంగా తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయం ఆర్థిక వ్యవస్థను కోలుకోలేని దెబ్బతీసిందనడానికి ఈ గణాంకాలే సాక్ష్యం.

అసలు ఈ రెండు వేల రూపాయల నోట్లను ఎందుకు విడుదల చేసినట్లో సమాధానం చెప్పకుండా రద్దు చేయడం అంటే తప్పును అంగీకరిస్తున్నట్లే. ఇంకా చెప్పాలంటే 2016 నవంబర్ 8న ఉన్నఫళంగా రద్దు చేసిన 500, 1000 రూపాయల నోట్ల డిమానిటైజేషన్ కూడా నిష్ప్రయోజనాన్ని చేకూర్చింది. నల్లధనం కుప్పలు కుప్పలుగా మూలుగుతున్నది కాబట్టి నోట్ల రద్దును ప్రకటిస్తే, లాకర్లలో, బంకర్లలో దాచుకున్న డబ్బునంతా మార్చుకోలేక తగలబెట్టుకుంటారని తద్వారా నల్లధనంగా ఉన్న లక్షల కోట్ల రూపాయలు బ్యాంకులకు రావు అని గొప్ప గొప్ప మాటలు చెప్పారు. ఆనాడు 500, 1000 రూపాయల నోట్ల రూపంలో ఉన్న 15లక్షల 52 వేల కోట్ల రూపాయల్లో 98శాతం



బ్యాంకులోకి వచ్చి చేరాయి. అంటే కేవలం పదివేల కోట్ల రూపాయలు రాలేదు. కానీ కొత్త కరెన్సీని ప్రింట్ చేయడానికి 20వేల కోట్ల రూపాయలు ఖర్చయింది. నల్ల ధనపు కుబేరులెవరో సర్కారుకు తెలియదా? ఆదాయ పన్ను శాఖ దగ్గర అన్ని వివరాలూ వున్నవి. అలాంపుడు నేరుగా చర్యలకు ఉపక్రమించకుండా ఈ అసంబద్ధమైన వ్యవహారాల ద్వారా సామాన్యులతో పాటు, దేశం మొత్తం ఇబ్బందులకు గురైంది.

కొన్ని గణాంకాలను పరిశీలిస్తే 2016లో 18లక్షల కోట్ల రూపాయల లోపు ఉన్న భారతదేశ నగదు నేడది 34.6లక్షల కోట్లకు చేరింది. డిజిటల్ లావాదేవీలు అంటూ ఊదరగొట్టిన తర్వాత అవి ఒక్క గతేడాది 8 కోట్ల ట్రాన్సా క్షన్స్ నమోదయాక కూడా ఈ ఏడేళ్లలో నగదు నిలువలు రెండింతలు కావడం అంటే అది తిరోగమన పయనమే కదా? నగదు జీడీపీ నిష్పత్తి చూసినప్పుడు 2016లో 11.7శాతం ఉంటే 2023లో 12.7శాతం ఉంది. నిజానికి జీడీపీ పెరిగిన తర్వాత అందులో నగదు నిష్పత్తి తగ్గాలి. కానీ అది పెరిగింది. నోట్ల రద్దు తర్వాత అక్రమ సంపాదకులు జాగ్రత్తపడి పన్ను పరిధిలోకి తమను తాము చేర్చుకోవాలి. అలా జరగనుంది అని అంచనా వేశారు. కానీ ఆదాయ పన్ను రిటర్న్ దాఖలు చేసే వారి సంఖ్య పెరిగింది గాని పన్ను మొత్తం పెరగలేదు. పన్నులు చెల్లించే రేటును ఒకసారి గమనిస్తే, 2016 ముందు స్థూల జాతీయోత్పత్తిలో 1.6శాతం ఉంటే, ఆ తర్వాతి సంవత్సరాల్లో క్రమక్రమంగా అది తగ్గుతూ తగ్గుతూ 2022-23లో 0.8శాతంగా నమోదయింది. 2016 తర్వాత భారత జీడీపీలో 59శాతం వృద్ధి నమోదయింది. అలాంటప్పుడు పన్నుల శాతం కూడా పెరిగి ఉండవలసింది. 2018 నుండే 2వేల నోట్ల ముద్రణను ఆపేశారు, వాటికై డిమాండూ లేదు. అయినప్పటికీ ఈ రద్దూ వంటి తతంగాలు చూస్తుంటే అంతకు మించిన రాజకీయ ప్రయోజనాలేవో దాగివున్నాయన్న అనుమానం రాక మానదు.

రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో నల్ల ధనాన్ని అరికట్టేందుకని సోషల్ మీడియా ద్వారా నమ్మబలక జూస్తున్నారు. ఎన్నికల బాండ్ల ద్వారా ఎట్లాగైతే ఎన్నికల నిధులను రహస్యాధికారికంగా పెద్ద పార్టీయే పోగేసుకుని, జవాబుదారి తనం అవసరం లేని పార్టీ నిధుల ఖర్చుగా చూపిస్తున్నారో అదే మాదిరిగా ఫోన్ పె, గూగుల్ పెల మాధ్యమాలతో ఓటర్లకు చేర్చే ఉపాయాలు చేయలేదంటారా? సాహసోపేత నిర్ణయాలకు మారుపేరుగా ప్రకటించుకుంటూ, త్యాగంలోనే మోక్షం అనే అసందర్భ నమ్మకాలను రెచ్చగొడుతూ వాస్తవాలను మరుగున పడేస్తున్నారు. ఆదాయార్జనల్లో మొదటి పది శాతం ప్రజానీకానికి నష్టం కలగనట్లు అనిపించవచ్చు కానీ కింది స్థాయి వారికి జరిగే నష్ట ప్రభావం అందరిపైనా పడుతుంది. అంచేత నాటకీయ రాజకీయాలకు మోహితులవకుండా సామాజిక సమస్యకు శాస్త్రీయ సమాధానాన్ని వెలువరించే ప్రయత్నాలను ప్రోత్సహించాలి.

రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో నల్ల ధనాన్ని అరికట్టేందుకని సోషల్ మీడియా ద్వారా నమ్మబలక జూస్తున్నారు. ఎన్నికల బాండ్ల ద్వారా ఎట్లాగైతే ఎన్నికల నిధులను రహస్యాధికారికంగా పెద్ద పార్టీయే పోగేసుకుని, జవాబుదారి తనం అవసరం లేని పార్టీ నిధుల ఖర్చుగా చూపిస్తున్నారో అదే మాదిరిగా ఫోన్ పె, గూగుల్ పెల మాధ్యమాలతో ఓటర్లకు చేర్చే ఉపాయాలు చేయలేదంటారా? సాహసోపేత నిర్ణయాలకు మారుపేరుగా ప్రకటించుకుంటూ, త్యాగంలోనే మోక్షం అనే అసందర్భ నమ్మకాలను రెచ్చగొడుతూ వాస్తవాలను మరుగున పడేస్తున్నారు. ఆదాయార్జనల్లో మొదటి పది శాతం ప్రజానీకానికి నష్టం కలగనట్లు అనిపించవచ్చు కానీ కింది స్థాయి వారికి జరిగే నష్ట ప్రభావం అందరిపైనా పడుతుంది.

వేసవిలో ఎండవేడిని తట్టుకునేందుకు చల్లని పానీయాలు తాగడానికి అందరూ ఆసక్తి చూపిస్తుంటారు. చాలా వరకు బయట దొరికే జ్యూస్‌లు షేక్స్ మీద ఆసక్తి చూపిస్తుంటారు. బయట చేసే మిల్క్ షేక్స్‌నే ఇంట్లో కూడా వెరైటీగా చేసుకోవచ్చు. వీటికి డ్రై ఫ్రూట్స్ కూడా తోడైతే రుచి ఇంకా బాగుంటుంది. బయట అందుబాటులో ఉండే మిల్క్ షేక్స్ రుచికి ఏమాత్రం తీసిపోకుండా హెల్దీగా ఇంట్లో చేసుకుని తాగితే ఆ మజాయే వేరు.. మరెందుకు ఆలస్యం.. ఎలా తయారు చేయాలో తెలుసుకుందామా..!

చల్లగా... పసందుగా...



డ్రై ఫ్రూట్ మిల్క్‌షేక్

కావాల్సిన పదార్థాలు : జీడిపప్పు - పది (ముక్కలుగా చేసుకోవాలి), బాదం పప్పు - ఐదు, కిస్‌మిస్‌లు - 10 లేదా 12, పిస్తా పప్పు - 10 లేదా 12, వాల్‌నట్స్ - మూడు, అంజీర - నాలుగు, ఖర్జూర పండ్లు - 10, టూటీ ఫ్రూటీ - ఒక టేబుల్ స్పూన్, పంచదార - 2 టేబుల్ స్పూన్‌లు, తేనె - రెండు టేబుల్ స్పూన్‌లు, వెనీలా ఎసెన్స్ - ఒక టేబుల్‌స్పూన్ లేదా యాలకుల పొడి - అర స్పూన్, పాలు - ఒక కప్పు (కాచి చల్లార్చి, కొంత సమయం ఫ్రిజ్‌లో పెట్టుకున్నవి), మిల్క్ క్యూబ్స్ - ఒక కప్పు (పాలు కాచి చల్లార్చి ఐస్ ట్రేలో పెట్టి పూర్తిగా గడ్డ కట్టే వరకు ఉంచాలి)

తయారు చేసే విధానం : పదార్థాలన్నింటినీ మిక్సీ జార్‌లోకి తీసుకుని కనీసం మూడు నిమిషాలు బాగా బ్లెండ్ చేసుకోవాలి. పలుకులు లేకుండా మొత్తం మిక్సీ పట్టాలి. మెత్తగా చిక్కగా బ్లెండ్ అయిన తర్వాత అందులో మిల్క్ క్యూబ్స్‌ను వేయాలి. మరో రెండు నిమిషాలు బాగా బ్లెండ్ చేయాలి. తర్వాత ఈ షేక్‌ను గ్లాసులోకి తీసుకుని సన్నగా తరిగిన బాదం, పిస్తాతో అలంకరించుకుంటే డ్రై ఫ్రూట్ మిల్క్ షేక్ రెడీ..

బనానా మిల్క్ షేక్



కావాల్సిన పదార్థాలు : పాలు - కప్పున్నర, అరటిపండ్లు - రెండు, జీడిపప్పు - ఆరు, బాదం పప్పులు - పది లేదా పన్నెండు (మూడు గంటలు నానబెట్టుకోవాలి), సబ్జా గింజలు - ఐదు టేబుల్‌స్పూన్‌లు (అరగంట నానబెట్టుకోవాలి), పంచదార - మూడు టేబుల్ స్పూన్‌లు, యాలకులు - మూడు

తయారు చేసే విధానం : పాలు కాచి చల్లార్చి గంట సేపు ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. ఆ పాలను మిక్సీ జార్‌లోకి తీసుకోవాలి. అందులో అరటి పండ్లను ముక్కలుగా చేసుకుని వేసుకోవాలి. ఇందులోనే జీడిపప్పు, పంచదార, యాలకులు వేసి మెత్తగా అయ్యే వరకు బ్లెండ్ చేసుకోవాలి. తర్వాత నానబెట్టిన బాదం పప్పులను పొట్టుతీసి సన్నగా తరిగి పెట్టుకోవాలి. బ్లెండ్ చేసిన షేక్‌ను గ్లాసులోకి పోసి అందులో బాదంపప్పు ముక్కలను, సబ్జా గింజలను వేయాలి. ఇష్టపడే వారు సగం అరటి పండును సన్న ముక్కలుగా చేసి వేసుకోవచ్చు. వీటన్నింటినీ ఒకసారి స్పూన్‌తో బాగా కలుపుకుని సర్వ్ చేసుకోవాలి.

బాదం మిల్క్ షేక్

కావాల్సిన పదార్థాలు : పాలు : ఒక లీటర్, బాదం పప్పు - ఇరవై, కస్టర్డ్ పౌడర్ - రెండు టేబుల్ స్పూన్‌లు, కుంకుమ పువ్వు - ఇరవై రేకులు, యాలకుల పొడి - అర టేబుల్ స్పూన్, పంచదార - అర టేబుల్ స్పూన్

తయారు చేసే విధానం : పాలను మందపాటి పాన్‌లో ఒక పొంగు వచ్చేదాక కాగనివ్వాలి. తర్వాత సన్న మంట మీద పాలు కాస్త దగ్గర పడే వరకు మరిగిస్తూ ఉండాలి. రాత్రంతా బాదంను నానబెట్టి పొట్టు తీసి ఉంచుకోవాలి. వీటిని మెత్తని పేస్టులా గ్రైండ్ చేసుకుని పక్కన పెట్టుకోవాలి. గ్రైండ్ చేసుకునేపుడు అవసరాన్ని బట్టి ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్‌ల పాలు పోసుకోవచ్చు. అర కప్పు పాలను తీసుకుని అందులో రెండు స్పూన్‌ల కస్టర్డ్ పౌడర్‌ను కలపాలి. తర్వాత స్టవ్ మీద మరుగుతున్న పాలను కలుపుకుంటూ అందులో కుంకుమ పువ్వు రేకులు వేసి బాగా కలపాలి. అందులోనే యాలకుల పొడి వేసి బాగా కలపాలి. రెండు నిమిషాలు మరిగించిన తర్వాత అర స్పూన్ పంచదార వేసుకోని బాగా కలపాలి. ఇందులో గ్రైండ్ చేసి పెట్టుకున్న బాదం పేస్టును వేసి బాగా కలపాలి. మరో నాలుగు నిమిషాలు ఉడికించాలి. పాలు క్రీమ్ లాగా మారుతుంటాయి. ఇందులో కస్టర్డ్ పౌడర్ కలిపి ఉంచుకున్న పాలను కూడా మెల్లగా పోస్తూ కలపాలి. ఉండలు కట్టకుండా జాగ్రత్తగా కలుపుకోవాలి. కాస్త చిక్కబడే వరకు మరిగించి దించుకోని చల్లారిన తర్వాత రెండు నుంచి మూడు గంటలు ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. తర్వాత సర్వింగ్ గ్లాస్‌లలోకి తీసుకుని సన్నగా తరిగిన బాదం, పిస్తా పప్పులతో గార్నిష్ చేసుకుని సర్వ్ చేసుకోవచ్చు.



పోషకాలు..

- బాదంలో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ మరియు డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటాయి.
- జీడిపప్పులో విటమిన్ ఇ, బి6 పుష్కలంగా ఉంటాయి. మంచి ఫ్యాట్‌ను కలిగి ఉంటాయి.
- వాల్‌నట్స్‌లో శరీరానికి కీలకమైన ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు ఉంటాయి.
- పిస్తాపప్పు చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంతో పాటు గుండెకు మేలు చేస్తాయి. మధుమేహాన్ని నివారించడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడతాయి.
- ఖర్జూరంలో విటమిన్లు, ప్రొటీన్లు, మినరల్స్, సహజ చక్కెర పుష్కలంగా ఉంటాయి.
- అరటి జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. ఎముకల ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

పాలకు బదులుగా...



కాల్షియం... ప్రస్తుతం ప్రతి పది మంది మహిళల్లో ఎనిమిది మంది ఎదుర్కొంటున్న సమస్య. ఎందుకు అవసరం... ఏంటి దాని ప్రాముఖ్యత అంటే.. శరీర నిర్మాణంలో దాని పనితీరు అటువంటిది. శరీర పనితీరులో కాల్షియం చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. శరీర భౌతిక నిర్మాణానికి ప్రధాన మూలం ఎముక. ఎముక పటిష్టంగా ఉండాలంటే కాల్షియం తప్పనిసరిగా అవసరమైనంత శరీరంలో ఉండాలి. శరీర ఎదుగుదలకు ఇది చాలా కీలకం కూడానూ. పుట్టినప్పటి నుంచే కాల్షియం శరీరంలో ప్రధాన భాగమై పోతుంది. పిల్లల్లో కాల్షియం లోపిస్తే పెరుగుదలలో నెమ్మది, పెళుసు ఎముకలు, బోలు ఎముకలు వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. కండరాలు, నాడీ వ్యవస్థ, కొన్ని హార్మోన్ల పని, హృదయ స్పందన వంటివి సక్రమంగా ఉండాలంటే అధిక మొత్తంలో కాల్షియం అవసరం. అయితే కాల్షియం అనగానే మనకు గుర్తొచ్చేది పాలు.. కానీ పాలకంటే కూడా ఎక్కువ కాల్షియం ఉన్న పదార్థాలు కొన్ని ఉన్నాయి. పాలంటే ఇష్టపడని వారు, అదనంగా కాల్షియం కావాలనుకునే వారు ఏయే పదార్థాలు తీసుకువచ్చో తెలుసుకుందాం...

చీజ్ : ఇది పాలలోని ప్రోటీన్ ఉత్పత్తి. ఇందులో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. కానీ పాల కంటే తక్కువ లాక్టోస్‌తో ఉంటుంది. దీని వల్ల బరువు పెరగకుండా జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. మంచి ఆరోగ్యం కోసం చీజ్, జున్ను మితంగా తీసుకోవడం ఉత్తమం.

పెరుగు : పాలు అంటే ఇష్టపడని వారు పెరుగు తినవచ్చు. పెరుగులో జీర్ణవ్యవస్థకు ఉపయోగకరంగా ఉండే సూక్ష్మజీవులు ఉంటాయి.

విత్తనాలు : తెల్ల నువ్వులు, నల్ల నువ్వులు, అవిసె గింజలు, చియా గింజలు వంటి విత్తనాలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిల్లో పాలతో పోలిస్తే ఎనిమిది రెట్లు ఎక్కువ కాల్షియం ఉంటుంది. రోజువారీ కాల్షియం కోసం భోజనంలో కాల్చిన నల్ల నువ్వులను తీసుకోవచ్చు. నల్ల నువ్వుల పాలను కూడా ఒక గ్లాసు తాగొచ్చు.

సార్డినెస్ : డైట్‌లో ఉన్న వారికి సార్డినెస్ చేప సరైన ఆహారం. ఇందులో అధిక ప్రోటీన్‌తో పాటు మంచి కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఎముకల పోషణకు ఉపయోగపడే కాల్షియం పుష్కలంగా ఉన్న మాంసం, లేత ఎముకలు రెండింటినీ తీసుకోవచ్చు.

బాదం : సాయంత్రం స్నాక్స్‌లా ఏమైనా తినాలనిపించినపుడు బాదం గింజలు తినవచ్చు. ఇందులో ఉండే ఫైబర్ వల్ల త్వరగా కడుపు నిండినట్లు ఉంటుంది. పాల కంటే ఎక్కువ కాల్షియం వీటి నుంచి పొందవచ్చు. ఎముకల ధృఢత్వంతో పాటు మెదడు చురుకుగా ఉండేందుకు దోహదపడతాయి. అంతేకాదు, అల్జీమర్స్ రాకను నెమ్మది చేస్తుంది.

చిక్కుళ్ళు : బీన్స్‌తో పాటు బ్లాక్ బీన్స్, వైట్ బీన్స్, రెడ్ బీన్స్ వంటి గింజల రూపంలో తినే పప్పు ధాన్యాలలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయని మనందరికీ తెలుసు. వీటిల్లో విటమిన్లు, ఖనిజాలు, ప్రొటీన్‌లు అధికంగా ఉంటాయి. పచ్చి బఠానీల్లో కూడా కాల్షియం ఎక్కువగా ఉంటుంది.

అంజీర్ (అత్తి) : ఎండు అంజీర్‌ల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఫైబర్, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. చిరుతిళ్ళు తినాలని అనిపించినపుడు వీటిని తీసుకోవచ్చు. స్లిమ్‌గా ఉండేందుకు ఈ పళ్లు సహకరిస్తాయి. అయితే వీటిలో చక్కెర, క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. మితంగా తీసుకోవడమే హితం.

ఆకుకూరలు : ముదురు ఆకుపచ్చ ఆకు కూరలను సూపర్ ఫుడ్స్‌గా పరిగణిస్తారు. వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల కాల్షియం పుష్కలంగా ఉంటుంది.

అటవీ హక్కుల రక్షణకు కదంతొక్కిన రైతులు

(మొదటిపేజీ తరువాయి)

పంట పొలాల నుంచి తరిమికట్టే స్వాధీనం చేసుకున్నారని ఎఐకెఎస్ నేతలు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశోక్ ధావలే, రాష్ట్ర అధ్యక్షులు ఉమేశ్ దేశ్‌ముఖ్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అజిత్ నవాలే, రాష్ట్ర ఉపాధ్యక్షులు కిసన్ గుజార్, ఐద్వా జాతీయ ప్రధానకార్యదర్శి మరియం ధావలే, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వినోద్ నికోల్ ,స్థానిక ఎమ్మెల్యే ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు చంద్రకాంత్ గోర్ఖానాతో సహా పలువురు విద్యార్థి, యువజన సంఘాల నాయకులు కూడా పాల్గొన్నారు.


రాష్ట్రమంతటా ఎండ... హైదరాబాద్ చుట్టూతా వర్షం

(మొదటిపేజీ తరువాయి)

ఉష్ణోగ్రతలు బుధవారం మాత్రం అదే స్థాయిలో పెరిగాయి. సూర్యాపేట జిల్లా రాయినిగూడెంలో అత్యధికంగా 44.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. సూర్యాపేట, ములుగు, ఖమ్మం, నిర్మల్, కామారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, నల్లగొండ, పెద్దపల్లి, ఆదిలాబాద్ జిల్లాల్లోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చాలా ప్రాంతాల్లో వర్షం కురిసింది. ముఖ్యంగా రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో వర్ష ప్రభావం ఎక్కువగా ఉంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసరలో అత్యధికంగా 4.23 సెంటీమీటర్ల వర్షం పడింది. బుధవారం రాత్రి పది గంటల వరకు టీఎస్‌డీపీఎస్ నివేదిక ప్రకారం 41 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైతే...రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్ పరిధిలోనే 30కిపైగా ప్రాంతాలున్నాయి. రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అక్కడక్కడా ఈదురుగాలులతో కూడిన వర్షం పడే సూచనలున్నాయని పేర్కొంది. హైదరాబాద్‌లో వచ్చే 48 గంటల పాటు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై సాయంత్రం, రాత్రి సమయాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడే అవకాశముంది.

దిగిరాని ఇంధన ధరలు

- అంతర్జాతీయంగా తగ్గినా ఇక్కడ షరా మామూలే



న్యూఢిల్లీ : అంతర్జాతీయ చమురు ధరల్లో నెలకొన్న అస్థిరత, ధరల పెరుగుదల నుంచి సామాన్య ప్రజానీకాన్ని విజయవంతంగా ఒడ్డున పడేశామంటూ కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ గత వారం సీఐఐ నిర్వహించిన సదస్సులో గొప్పగా చెప్పుకున్నారు. అయితే ఆయన మాటలకు, వాస్తవ పరిస్థితికి ఏ మాత్రం పొంతన కుదరడం లేదు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం నేపథ్యంలో గత సంవత్సరం ఫిబ్రవరిలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఆకాశాన్ని తాకాయి. అప్పుడు ప్రభుత్వ రంగంలోని ఇంధన రిటైలర్లు ధరలు పెంచలేదు. కేంద్ర మంత్రి బహుశా ఈ విషయాన్ని ప్రస్తావించి ఉండవచ్చు. అయితే ఇక్కడ ఓ విషయాన్ని గమనించాలి. ఆ సమయంలో ప్రైవేటు రంగంలోని రిటైలర్లు పెట్రోల్, డీజిల్‌ను అమ్మేందుకు సుముఖత చూపలేదు. అప్పుడు నష్టం వచ్చినప్పటికీ ప్రభుత్వ రంగ రిటైలర్లు ధరలు పెంచలేదని మంత్రివర్యులు సెలవిచ్చారు. ప్రైవేటు రిటైలర్లకు బాధ్యతే ఉండదని కూడా చెప్పుకొచ్చారు. అయితే గత సంవత్సరంతో పోలిస్తే అంతర్జాతీయ ఇంధన ధరలు 40శాతం నుంచి 50శాతం వరకూ తగ్గినప్పటికీ మన దేశంలో వినియోగదారులు మాత్రం ఇప్పటికీ అధిక రేట్లు చెల్లిస్తూనే ఉన్నారు. మరింత నష్టంతో పెట్రోల్, డీజిల్ విక్రయించాలని ప్రైవేటు రిటైలర్లను ఒత్తిడి చేయలేమని పూరి చెప్పారు. పెట్రోలియం మంత్రిత్వ శాఖ వద్ద ఉన్న సమాచారం ప్రకారం దేశంలో 87 వేల ఇంధన రిటైల్ ఔట్‌లెట్లు ఉన్నాయి. వీటిలో 8.300 మాత్రమే ప్రైవేటు రిటైలర్లవి. వీటిలోనూ నయారా ఎనర్జీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ కంపెనీలవే ఎక్కువ. నయారా ఎనర్జీకి 6,400 బంకులు, రిలయన్స్‌కు 1500 బంకులు ఉన్నాయి.

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గోపన్‌పల్లిలో 9 ఎకరాల్లో నిర్మించిన విప్రహిత బ్రాహ్మణ సంక్షేమ సదనాన్ని సీఎం కేసీఆర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు.. రాష్ట్రానికి వచ్చే పీఠాధిపతులు, ధర్మాచార్యుల విడిది కేంద్రంగా ఈ సదనం సేవలను అందించనుందన్నారు. ఈ భవనంలో ఏర్పాటు చేసిన కల్యాణ మండపం పేద బ్రాహ్మణులకు ఉపయోగపడుతుందని అన్నారు. కులమతాలకు అతీతంగా పేదవారు తమ ఇండ్లలో నిర్వహించుకునే శుభకార్యాలకు పురోహితుల సేవలు కోరితే.. పురోహిత అర్చకులు ఈ భవనం నుంచి వెళ్లి ఆ ఇంట్లో కార్యక్రమాలు జరిపించి రావాలని ఆకాంక్షించారు. వివిధ క్రతువులు, ఆలయ నిర్మాణాలు, ఆగమ శాస్త్ర నియమాలు, దేవతా ప్రతిష్ఠలు, వివిధ వ్రతాల విధివిధానాలకు సంబంధించిన ఒక సమగ్రమైన లైబ్రరీ సదనంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయా వైదిక కార్యక్రమాలకు సంబంధించిన అరుదైన పుస్తకాలు, డిజిటల్ వీడియోలు ఈ లైబ్రరీలో లభిస్తాయన్నారు. వేదశాస్త్ర విజ్ఞాన భాండాగారంగా, ఆధ్యాత్మిక చైతన్య కేంద్రంగా, నిత్యం భారత భాగవత రామాయణాది కావ్య ప్రవచనాలకు వేదికగా, కళలకు కొలువుగా బ్రాహ్మణ సదనం విలసిల్లాలన్నారు. సూర్యాపేటలో డాక్టర్ ఏ.రామయ్య ఇచ్చిన ఎకరా స్థలంలో బ్రాహ్మణ పరిషత్ భవనాన్ని ప్రభుత్వం నిర్మించిందని గుర్తు చేశారు. దాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఖమ్మం, మధిర, బీచుపల్లి ప్రాంతాల్లో కూడా బ్రాహ్మణ భవనాలను తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. మహాకవి కాళిదాసు సాహిత్య ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహామహోపాధ్యాయుడు కోలాచల మల్లినాథ సూరి పేరిట ఆ మహనీయుని స్వస్థలమైన మెదక్ జిల్లా కొల్చారంలో సాంస్కృత విశ్వవిద్యాలయాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభిస్తున్నది ప్రకటించారు.

బ్రాహ్మణ సంక్షేమానికి పెద్దపీట..

బ్రాహ్మణ పరిషత్‌కు రూ. 100 కోట్లు కేటాయించినట్టు సీఎం కేసీఆర్ తెలిపారు. వివేకనంద స్కాలర్‌షిప్‌తో విదేశీ చదువులకు ఇప్పటి వరకు 780 విద్యార్థులు లబ్ది పొందినట్టు తెలిపారు. బ్రాహ్మణ ఎంపర్‌మెంట్ స్కీమ్ కింద పెట్టుబడి కోసం గరిష్ఠంగా రూ. 5 లక్షలు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. ఈ స్కీమ్‌కు రూ.150 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. ధూపదీప నైవేద్యం కింద దేవాలయ నిర్వహణ ఖర్చులు రూ. 6000 నుంచి రూ.10,000కు పెంచుతున్నట్టు ప్రకటించారు. వేదశాస్త్ర పండితుల భృతి రూ.2500 నుంచి రూ.5000కు పెంచడంతో పాటు అర్హత వయస్సు 75 నుంచి 65కు తగ్గిస్తున్నట్టు ప్రకటించారు. కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, సీఎస్ శాంతికుమారి, పీఠాధిపతులు, బ్రాహ్మణ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పదేండ్ల తెలంగాణ ప్రస్థానం..

(మొదటిపేజీ తరువాయి)

సెలూన్లకు ఉచిత విద్యుత్ సరఫరా, గిరిజన తాండాలకు గ్రామ పంచాయతీల హోదా, గురుకులాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, బ్రాహ్మణ విద్యార్థులకు ఉన్నత విద్య కోసం విదేశీ విద్యా పథకాలు, మిషన్ భగీరథ, కాకతీయ లాంటి ప్రతిష్టాత్మక పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయి.

రైతు బంధు, రైతు బీమా పథకాలు, పంట రుణాల మాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీలు, ఉచిత విద్యుత్, గోదాముల నిర్మాణం, సకాలంలో ఎరువులు, విత్తనాలు, సబ్సిడీ విత్తనాల సరఫరాతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా తెలంగాణ 'సాగును' సర్కారు ముందుకు తీసుకెళుతోంది.


ఆర్థికాభివృద్ధికి పారిశ్రామికీకరణ ప్రధాన వ్యూహమని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం... ఆ రంగంలో జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించటంపై ప్రధానంగా దృష్టి సారించింది. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో కూడా ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు, వాటిని సృష్టించేందుకు శ్రీకారం చుట్టింది. ఇందుకోసమే నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించి అమలు చేసింది. రీసెర్చ్ టూ ఇన్నోవేషన్ (పరిశోధన నుంచి ఆవిష్కరణ), ఇన్నోవేషన్ టూ ఇండస్ట్రీ (ఆవిష్కరణల నుంచి పరిశ్రమ), ఇండస్ట్రీ టూ ప్రాస్పరిటీ (పరిశ్రమ నుంచి శ్రేయస్సు) అనే లక్ష్యాలతో ఇన్నోవేటివ్, ఇంక్యుబేట్, ఇన్‌కార్పొరేట్ అనే నినాదాలతో 'నూతన పారిశ్రామిక విధానం-2015'ను రూపొందించి, అమలు చేస్తున్నారు. దీంతో పారిశ్రామిక అనుమతులు సులభతరమై పరిశ్రమల స్థాపనలో అనవసరమైన అడ్డంకులు తొలగిపోయాయంటూ ప్రభుత్వ నివేదికలు చెబుతున్నాయి. నేటి దశాబ్ది ఉత్సవ సంబురాల సమయంలో సంక్షేమ రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వమే అనేక రంగాల్లో రాష్ట్రానికి పలు అవార్డులు, రివార్డులు ప్రకటించింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల వేళ రాష్ట్రం మరింత నిబద్ధతతో ప్రగతిశీలకంగా, అభ్యుదయ పథంలో పయనించాలని కోరుకుందాం.

హమ్మ మోడీ..!

(మొదటిపేజీ తరువాయి)

లబ్ది కోసమే కేంద్రం ఇప్పుడు ఈ చర్చను తెరపైకి తెచ్చిందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. "హిందీ మాట్లాడే ఎనిమిది రాష్ట్రాల్లో సీట్లు దాదాపు 84 శాతం పెరుగుతాయి. దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే హిందీ రాష్ట్రాల సీట్లు దాదాపు రెట్టింపు అవుతాయి. దీనివల్ల బీజేపీకి లాభం కలుగుతుంది. గత ఎన్నికల్లో ఈ ఎనిమిది రాష్ట్రాల్లో బీజేపీకి 55శాతం సీట్లు వచ్చాయి" అని విశ్లేషిస్తున్నారు. 1971 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకుని 1976లో చివరిగా నియోజకవర్గాల పునర్విభజన చేశారు. ఆ సమయంలో దేశ జనాభా 54 కోట్లు కాగా ప్రతి 10 లక్షల జనాభాకు ఒక లోక్‌సభ స్థానం అనే ఫార్ములాను ఆమోదించారు. ఈ విధంగా మొత్తం 543 సీట్లను ఖరారు చేశారు.

1971 తరువాత దేశంలో ఐదు సార్లు జనాభా గణన జరిగింది. 2021 జనాభా గణన ఇంకా జరగాల్సి ఉంది. చివరిసారిగా 2011లో జనాభా గణన జరిగింది. అప్పుడు దేశ జనాభా 121 కోట్లు ఉంది. అంటే 1971 కంటే 2.25 రెట్లు ఎక్కువ. అయితే లోక్‌సభలో సీట్లు పెరగలేదు. అలాంటప్పుడు 46 ఏండ్ల తరువాత కూడా అదే ఫార్ములాకు ఎందుకు కట్టుబడి ఉన్నారనేది ప్రశ్న.



2019లో మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ లోక్‌సభలో 1,000 సీట్లు కావాలని డిమాండ్ చేశారు. ఆదివారం కొత్త పార్లమెంటు ప్రారంభోత్సవం అనంతరం ప్రధాని మోడీ కూడా రానున్న కాలంలో లోక్‌సభలో సీట్లు పెరుగుతాయని చెప్పారు. రాజ్యసభ డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ సింగ్, బీజేపీ రాజ్యసభ ఎంపీ సుశీల్ మోడీ కూడా డీలిమిటేషన్ గురించి ప్రస్తావించారు. అటువంటి పరిస్థితిలో 2026లో డీలిమిటేషన్ చేసే అవకాశం ఉంది.

వాస్తవానికి, 60-70 దశాబ్దంలో, ప్రభుత్వం జనాభాను నియంత్రించాలని పట్టుబట్టింది. ఇది దక్షిణాది రాష్ట్రాల్లో సమర్థవంతంగా అమలు చేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలో అమలు కాలేదు. ఫలితంగా ఆ రాష్ట్రాల్లో జనాభా గణనీయంగా పెరిగింది. ఇప్పుడు ఇదే అంశాన్ని దక్షిణాది రాష్ట్రాలు ప్రశ్నిస్తున్నాయి. కేంద్ర నిర్ణయాలు సమర్థవంతంగా అమలు చేస్తే, మమ్మల్ని రాజకీయంగా అణగదొక్కుతారా అని తెలంగాణ మంత్రి కే తారకరామారావు ట్విట్టర్ వేదికగా కామెంట్ చేశారు. ఇదే తరహా అభిప్రాయాన్ని పలు దక్షిణాది రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీలూ వ్యక్తం చేస్తున్నాయి. రాజ్యాంగంలో ఆర్టికల్-81 ప్రకారం సభలో 550 మందికి మించి ఎన్నికైన సభ్యులు ఉండకూడదు. ఇలాంటి పరిస్థితుల్లో సీట్ల సంఖ్య పెరగాలంటే రాజ్యాంగ సవరణ అవసరం. లోక్‌సభలో మోడీ సర్కారుకు పూర్తిస్థాయి మెజారిటీ ఉన్నందున గతంలో మాదిరే విపక్షాల వ్యతిరేకతను కాదని, బుల్డోజ్ రాజకీయంతో ఆ 'సవరణ' చేసుకున్నా ఆశ్చర్యం లేదు!

నేటినుంచి జూనియర్ కాలేజీలు పున : ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

తీసుకుని 26వ తేదీన ముద్రణ కోసం ప్రింటర్లకు ఆదేశాలిచ్చారు. పాఠ్యపుస్తకాల ముద్రణకు రెండు వారాల సమయం పడుతుందని తెలుస్తున్నది. ఆ తర్వాత వాటిని గోడౌన్లలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మీడియం, జిల్లా, కాలేజీ వారీగా వేరు చేస్తారు. అనంతరం టీఎస్‌ఆర్టీసీ కార్గో సేవల ద్వారా కాలేజీలకు పంపిస్తారు. ఇందుకోసం మరో రెండు వారాల సమయం పడుతుంది. అంటే పాఠ్యపుస్తకాలు విద్యార్థుల చేతుల్లోకి వచ్చేది వచ్చేనెలలోనే అని అర్థమవుతున్నది. అది ఇప్పుడు ప్రణాళిక ప్రకారం జరిగితేనే. ఒకవేళ ఎక్కడ ఇబ్బంది వచ్చినా పుస్తకాలు మరింత ఆలస్యమవుతాయి. అంటే గురువారం నుంచి విద్యార్థులు కాలేజీలకు వచ్చినా పాఠ్యపుస్తకాలు లేకుండానే నెలరోజుల వరకు గడపాల్సి ఉంటుంది.

మహిళా రెజ్లర్ల కు మద్దతుగా నేడు రాష్ట్ర వ్యాప్త నిరసనలు

(మొదటిపేజీ తరువాయి)

పి.ప్రభాకర్, పెద్దారపు రమేష్, మండల వెంకన్న, జక్కుల వెంకటయ్య, మామిడాల బిక్షపతి ఒక ప్రకటన విడుదల చేశారు. అంతర్జాతీయంగా పతకాలు సాధించి దేశానికి గౌరవాన్ని, ప్రతిష్ఠను తెచ్చిపెడుతున్న ఒలింపిక్ పతక విజేతలతోసహా మన అగ్రశ్రేణి క్రీడాకారులు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న మల్లయోధులను రోడ్లపై ఈడ్చుకుంటూ అరెస్టు చేయడం హేయమైన చర్య అని ఖండించారు. మన భవిష్యత్తు అథ్లెట్లు వారి కలలను సాకారం చేసుకునేందుకు ఇలాంటి ఘటనలు కారణం కాకూడదని తెలిపారు. నిరసన కార్యక్రమంలో ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక వాదులు, ప్రజలందరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషన్‌ను తొలగించాలి వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

రెజ్లర్లను లైంగికంగా వేధింపులకు గురి చేసిన బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషన్ శరణ్‌సింగ్‌ను పదవి నుంచి తొలగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. రెజ్లర్ల ఆందోళనకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో నిరసనలు చేయాలని పిలుపునిచ్చింది. ఈమేరకు బుధవారం ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి నాగయ్య ఆర్ వెంకట్రాములు ఒక ప్రకటనలో కోరారు.

ప్రతిపక్షాలు కలిస్తే బీజేపీ ఓటమి ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

ఓడించాలంటే ప్రత్యామ్నాయం అవసరమని, ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి పోరాడాలని అభిప్రాయపడ్డారు. కేవలం ప్రతిపక్షాలు ఏకమైతే సరిపోదని, ఆ పార్టీకి ఓ ప్రత్యామ్నాయ విజన్ కూడా అవసరమని రాహుల్ చెప్పారు. అందులో తొలి అడుగుగా భారత్ జోడో యాత్ర నిలుస్తుందని అన్నారు. ఈ యాత్ర పట్ల ప్రతిపక్ష పార్టీలు అసమ్మతి వ్యక్తం చేయలేదని చెప్పారు.

ప్రధానమంత్రి అభ్యర్థిని కాంగ్రెస్ అధ్యక్షుడు నిర్ణయిస్తారని ఒక ప్రశ్నకు జవాబుగా రాహుల్ చెప్పారు. దేశంలో ప్రతి ఒక్క పౌరుడి అభిప్రాయాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఆయన మండిపడుతూ అది ప్రజలను భయపెడుతోందని, దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని చెప్పారు. ప్రజలతో మమేకం కావడానికి అవసరమైన సాధనాలన్నింటినీ బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్‌లు తమ గుప్పెట్లో పెట్టుకున్నాయని, అందుకే పాదయాత్ర చేపట్టి ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్నానని రాహుల్ అన్నారు.

ఉపకార వేతనాలను నమోదు చేసుకోవాలి

కాలేజీలు, విద్యార్థుల కోసం ఇ-పాస్ వెబ్‌సైట్ : రాహుల్ బొజ్జా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

2022-23 విద్యాసంవత్సరానికి గాను తాజా, రెన్యూవల్ ఉపకార వేతనాల కోసం కాలేజీలు, విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా జూన్ ఒకటి నుంచి 15 వరకు తెలంగాణ ఇ-పాస్ వెబ్‌సైట్ అందుబాటులోకి తెచ్చినట్టు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. టీఎస్ఈసెట్ తదితర పోటీ పరీక్షలకు సంబంధించి దరఖాస్తు చేసుకోనందున ఈ అవకాశాన్ని కల్పించినట్టు తెలిపారు.

హిందూ ధర్మాన్ని పాటిస్తూ అన్ని మతాలను సమానంగా చూస్తున్న సీఎం

• కోలేటి దామోదర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హిందూ ధర్మాన్ని పాటిస్తూ అన్ని మతాలను సీఎం కేసీఆర్ సమానంగా చూస్తున్నారని తెలంగాణ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్ చైర్మెన్ కోలేటి దామోదర్ కొనియాడారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బ్రాహ్మణ సదనాన్ని హైదరాబాద్ లో నిర్మించి సంస్కృతి, సాంప్రదాయాలకు పెద్దపీట వేశారని తెలిపారు. వేదశాస్త్ర పండితులకు ఇస్తున్న గౌరవ భృతిని రూ.2,500 నుంచి రూ.5 వేలకు పెంచడం, దాన్ని పొందే అర్హత వయస్సును 75 ఏండ్ల నుంచి 65 ఏండ్లకు తగ్గించడం, 2,796 దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకం వర్తింపచేయడం, అర్చకులకు నెలకు ఇస్తున్న రూ.6 వేలను రూ.10 వేలకు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం సనాతన ధర్మ పరిరక్షణ నిలయంగా మారడం శుభ పరిణామమని తెలిపారు.

బ్లడ్ బ్యాంక్ ఉద్యోగులకు జీతాలేవి?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి (టీసాక్స్) పరిధిలోని బ్లడ్ బ్యాంకుల్లో పని చేస్తున్న సిబ్బంది జీతాల సమస్యను ఎదుర్కొంటున్నారు. గత కొంత కాలంగా ప్రతి నెలా జీతాలు ఆలస్యంగా ఇస్తుండటంతో ఇంటి అద్దె, ఇతర నెలవారీ చెల్లింపులు చేయలేక ఇబ్బంది పడుతున్నారు. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ పరిధిలో నుంచి బ్లడ్ సేఫ్టీ డివిజన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్ఎస్)లో విలీనం చేశారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణలో రక్తం, రక్త ఉత్పత్తుల భద్రత, లభ్యత తదితర పనులను ఇందులో సిబ్బంది నిర్వహిస్తుంటారు. బ్లడ్ బ్యాంకుల నుంచి సకాలంలో పెర్ఫార్మెన్స్‌కు సంబంధించిన వివరాలను సకాలంలో పంపించిన ప్పటికీ కొంత మంది ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఆలస్యమవు తున్నదని ఉద్యోగులు వాపోతున్నారు. అయితే టీసాక్స్ ఏపీడీ చెబుతున్న వాదన మరో రకంగా ఉంది. పెర్ఫార్మెన్స్ వివరాలు రావాల్సి ఉన్నందునే జాప్యం జరిగిందని తెలిపారు. ఏది ఏమైనా ఉద్యోగులకు ప్రతి నెలా సకాలంలో జీతాలు వస్తే తప్ప ప్రశాంతంగా పని చేసే పరిస్థితి కనిపించడం లేదు. ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

2న సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం : మాజీ ఎంపీ వి. హనుమంతరావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జూన్ 2 నుంచి 20 రోజులపాటు పలు కార్యక్రమాలు చేయాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. జిల్లా, మండల కేంద్రాల్లో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని మాజీ ఎంపీ వి హనుమంతరావు పిలుపునిచ్చారు. అందుకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం గాంధీభవన్‌లో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలను విస్మరిస్తూ...చేస్తున్న మోసాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ఇరవై రోజులపాటు జరిగే కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి, రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలపాలని విజ్ఞప్తి చేశారు.



సచివాలయంలో రాష్ట్రావిర్భావ దినోత్సవ వేడుకల రిహార్సల్స్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రావిర్భావ దినోత్సవ వేడుకల నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో పూర్తిస్థాయి రిహార్సల్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ ప్రాంగణంలో నిర్వహించిన పరేడ్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఉన్నతాధికారులు, ఆయా విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జూన్ 2న ఉదయం 10.30 గంటలకు ముఖ్యమంత్రి జెండా ఎగురవేస్తారనీ, ఆయా విభాగాల ఉద్యోగులందరూ విధిగా వేడుకల్లో పాల్గొనాలని ఆదేశించారు. అందరూ కూర్చునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. సరిపడినంత పోలీస్ భద్రత, సామాన్యులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

పరేడ్‌లో పాల్గొన్న వారిలో అడిషనల్ డీజీ స్వాతి లక్రా, ఆర్ అండ్ బీ శ్రీనివాస్ రాజు, సమాచార, పౌర సంబంధాలశాఖ ప్రత్యేక కమిషనర్ అశోక్ రెడ్డి, జలమండలి ఎండీ దానకిషోర్, ప్రోటోకాల్ అడిషనల్ సెక్రెటరీ అర్విందర్ సింగ్, అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ వేడుకల నిర్వహణ కమిటీ చైర్మెన్‌గా చిన్నారెడ్డి

నవతెలంగాణబ్యూరో హైదరాబాద్

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కమిటీ చైర్మెన్, మాజీ మంత్రి చిన్నారెడ్డిని కాంగ్రెస్ పార్టీని నియమించింది. కన్వీనర్లుగా జి నిరంజన్, చెరుకు సుధాకర్, సభ్యులుగా అనంతుల శ్యామ్ మోహన్, రియాజ్, రవి,జ్ఞానసుందర్‌ను నియమించింది. ఈ సందర్భంగా చిన్నారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరేర్చిన రోజును ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. జూన్ 2న అన్ని జిల్లాల్లో జాతీయ జెండా ఎగురవేయాలని కోరారు. ఆయా జిల్లాల్లో ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించాలని కోరారు

మణిపూర్‌లో ఆదివాసీలు, మైనార్టీలపై

దమనకాండ ఆపాలి

శాంతిని నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలి

- సోయం బాపూరావు వ్యాఖ్యలు సరికావు
- తెలంగాణలో బీజేపీ మెజారిటీయన్ సిద్ధాంతాన్ని తిప్పికొడతాం : ప్రజా సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశంలో నాయకులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మణిపూర్‌లో ఆదివాసీ గిరిజనులు, మైనార్టీలపై మతోన్మాదుల దమనకాండను ఆపాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీలు, మైనార్టీలపై జరుగుతున్న దాడులు, హత్యలను ఆపాలనీ, శాంతిని నెలకొల్పాలనే డిమాండ్‌తో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం, ఆవాజ్, తెలంగాణ గిరిజన సంఘం సంయుక్తాధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్ అధ్యక్షత వహించారు. మణిపూర్ బీజేపీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి శాంతి నెలకొల్పాలని వారు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీజేపీ మూల సిద్ధాంతమే మెజారిటియన్ సిద్ధాంతమనీ, అందులో భాగంగానే మణిపూర్‌లో హింసను ప్రేరేపించిందని విమర్శించారు. మెజారిటీల ఓట్లు దండుకునేందుకు మైనార్టీల పైకి ఉసిగొల్పడం, రాజకీయ లబ్ది పొందేందుకే బీజేపీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నదని తెలిపారు. ఎన్నికల కోసం మతాన్ని ఉపయోగించుకునే బీజేపీ విధానం మణిపూర్‌తో ఆగిపోదనీ, తెలంగాణలోనూ దాని వల్ల ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ పార్టీ ఎంపీ సోయం బాపూరావు 12 మంది పాస్టర్లను బుల్లెట్లు దింపి చంపుతానని ప్రకటించడాన్ని వారు ఖండించారు. రాష్ట్రంలో ఆ పార్టీ మతచిచ్చు పెట్టేందుకు చేస్తున్న కుట్రలను ఆదిలోనే తిప్పికొట్టాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు.

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్. శ్రీరాంనాయక్ మాట్లాడుతూ ఆదివాసీలకు స్వయంప్రతిపత్తి, అతివాదులతో చర్చలంటూ మొదటిసారి మణిపూర్‌లో అధికారంలోకి వచ్చిన బీజేపీ మాటమార్చిందని విమర్శిం చారు. హిందూ బ్రాహ్మణులతో సమానంగా ఉండే రాష్ట్రంలో 54 శాతంగా ఉన్నమెయితీలను ఎస్టీ జాబితాలో చేరుస్తామంటూ రెచ్చగొట్టి ఆదివాసీలపైకి ఉసిగొల్పిం దన్నారు. రాష్ట్రంలో దాదాపు 113 మంది హత్యలు, కాల్పుల్లో మరణించారనీ, 200 చర్చీలను కూల్చేశారనీ, గృహదహనాలు, లూటీలు జరిగాయని తెలిపారు. గిరిజనుల భూములను గిరిజనేతరులకు కట్టబెట్టేందుకు బీజేపీ తెగబడిందని విమర్శించారు.

ఆవాజ్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ అబ్బాస్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రకారం ఎస్టీ జాబితాలో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుందన్నారు. దీంతో అక్కడి బీసీలను ఎస్టీలో చేర్చేందుకు మణిపూర్ భూసంస్కరణల చట్టాన్ని ధ్వంసం చేసేలా బీజేపీ కుట్ర చేసిందని విమర్శించారు. అక్కడి ముఖ్యమంత్రి ఆదివాసీలపై కాల్పులు జరిపించి ఉగ్రవాదులుగా చిత్రీకరిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. మతమార్పిడి పేరుతో బీజేపీ ఆదివాసీలు, ఆదివాసీ యేతరుల మధ్య చిచ్చు పెడుతున్నదన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాలే ఉన్నా.... ఉద్దేశపూర్వకంగా హింసను ఆపలేదని ఆరోపించారు.

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమే ఉండి హింసను ఎందుకు నిలువరించలేదని? ప్రశ్నించారు. మారణహోమం, హింసాకాండ ఎంత పెరిగితే అంత లాభమని బీజేపీ భావిస్తున్నదని విమర్శించారు. ప్రధానమంత్రి ఎందుకు నోరు విప్పడం లేదు? అని ప్రశ్నించారు. ప్రదేశ్ ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘు మాట్లాడుతూ మైనార్టీలపై మతోన్మాద దాడులను తిప్పికొట్టేందుకు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ పోరాటంలో భాగస్వాములుగా ఉంటామని తెలిపారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ నాయక్ మాట్లాడుతూ వారం రోజుల పాటు జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూడావత్ ధర్మానాయక్ మాట్లాడుతూ హిందూ రాజ్యస్థాపనలో భాగంగా దాడుల్ని పెంచుతున్న బీజేపీని బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గద్దపాటి విజయరాజు మాట్లాడుతూ క్రైస్తవుల య్యారనే కక్షతోనే దాడులు చేయిస్తున్నారని విమ ర్శించారు. మతోన్మాదులకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య పరి రక్షణకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఏకం కావాలని పిలుపునిచ్చారు.

ఆదివాసీలు హిందువులు కారు...

ఆదివాసీలు హిందువులు కారని రచయిత పులిగుజ్జు సురేష్ తెలిపారు. అలాంటప్పుడు హిందువుల నుంచి క్రైస్తవులుగా మతమార్పిడి చేశారంటూ బీజేపీ ఎంపీ సోయంబాపూరావు చేసిన విమర్శల్లో హేతుబద్ధత లేదని కొట్టిపారేశారు. ఆదివాసీలు అనుసరించే దానికి, హిందువులు అనుసరించేవి వేరని తెలిపారు. మణిపూర్‌లో ఆదివాసీల ప్రత్యేక పాలనకు అనుమతించాలని డిమాండ్ చేశారు. లేకపోతే అక్కడ హత్యలు ఆగే పరిస్థితి కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వందలాది పార్థీవదేహాలకు మార్చురీలు సరిపోనంత భయానకంగా మణిపూర్ మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 124 గ్రామాల నుంచి ఆదివాసీలను తరిమేశారనీ, పారిపోయిన వారంతా బతికున్నారో? లేదో? కూడా తెలియ దని చెప్పారు. ఆత్మరక్షణ కోసం కుకీ తెగకు ఇచ్చిన ఆయుధాలను వెనక్కి తీసుకుని, మెయి తీలకు ఆర్మీ ఆయుధాలను ఇచ్చి దాడులు చేయించారని విమర్శించారు. ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎం.బాలునాయక్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఆర్.పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిజ్ భూషణ్‌ను పదవి నుంచి తప్పించాలి

అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి : టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్

- రెజ్లర్ల పోరాటానికి మద్దతుగా ర్యాలీ




నవతెలంగాణ-సిటీబ్యూరో

భారత రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను పదవి నుంచి తొలగించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య డిమాండ్ చేశారు. వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. రెజ్లర్ల పోరాటానికి మద్దతుగా బుధవారం టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సుందరయ్య పార్క్ నుంచి బాగ్‌లింగంపల్లి వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒలింపిక్స్‌లో దేశానికి పతకాలు సాధించిన మహిళా క్రీడాకారుల ఆవేదనను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవటం దుర్మార్గమన్నారు. సుప్రీం కోర్టు జోక్యం చేసుకున్న తర్వాతే నామమాత్రంగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని, నిందితుడు అధికార పార్టీ ఎంపీ కావడంతోనే అతనిపై చర్య తీసుకోకుండా కాపాడుతున్నారని విమర్శించారు. పార్లమెంట్ నూతన భవనం ప్రారంభం రోజున నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న రెజ్లర్లను అడ్డుకుని కేసు పెట్టారని, ఢిల్లీ జంతర్ మంతర్‌లో నెల రోజులుగా నడుస్తున్న ఆందోళనా శిబిరాన్ని తొలగించి నిలువ నీడ లేకుండా చేయటం దారుణమన్నారు. ప్రజాస్వామ్య వాదు లంతా క్రీడాకారులకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గాభవాని మాట్లా డుతూ.. కేంద్ర ప్రభుత్వం స్పందించి వెంటనే బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ని డబ్ల్యూఎఫ్ఐ పదవి నుంచి తప్పించి.. సత్వరమే రెజ్లర్లకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్తులో మరింత మంది మహిళా మల్ల యోధులు ముందుకొచ్చి భారత్‌కు పతకాలు తీసుకొచ్చేలా దారిచూపెట్టాల్సిన ప్రభుత్వమే ఈ విధంగా మౌనంగా ఉండటం సరైందని కాదన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, కోశాధికారి లక్ష్మారెడ్డి, కార్యదర్శులు సోమశేఖర్, వెంకట్, రాజశేఖర్ రెడ్డి, శాంతకుమారి, నాగమణి, రవికుమార్, శ్రీధర్, సింహాచలం, జ్ఞాన మంజరి, మహబూబ్ అలీ, కొండలరావు, పలువురు రాష్ట్ర కమిటీ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

రెట్టింపైన ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాలు

- సీఎం కేసీఆర్ దార్శనికతకు ఇదే రుజువు: మంత్రి హరీశ్



నవతెలంగాణ బ్యూరో హైదరాబాద్

బీఆర్ఎస్ పాలనలో ఆస్పత్రుల్లో ప్రసవాలు రెట్టింప య్యాయని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ట్వీట్ చేశారు. దీంతో ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల విషయంలో తెలంగాణ రికార్డ్ సష్టించిందని చెప్పారు. సంగారెడ్డి, నారాయణపేట, మెదక్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో 80 శాతం పైగా, మరో 16 జిల్లాల్లో 70 శాతం ప్రసవాలు ప్రభుత్వాస్పత్రుల్లోనే జరిగాయని వెల్లడించారు. 2014లో ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల శాతం 30 శాతముంటే 2022-23లో అది రెట్టింపు కన్నా అధికంగా 62 శాతానికి చేరిందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ లో 69 శాతం డెలివరీలు చేసి చరిత్ర సష్టించిందని పేర్కొన్నారు. ఆరోగ్య తెలంగాణ సాధన కోసం సీఎం కేసీఆర్ దార్శనికతతో తీసుకున్న చర్యలకు ఇది రుజువని తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలంటూ ఆరోగ్యశాఖకు అభినందనలు తెలిపారు.

ఈతకెళ్లిన యువకుడు అదృశ్యం



నవతెలంగాణ-హయత్‌నగర్

బావిలో ఈతకు వెళ్లిన యువకుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన హయత్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలి పిన వివరాల ప్రకారం...ఎన్ నగర్ ఎన్‌టీఆర్ నగర్‌లో అబ్దుల్ రజాక్ తన భార్య తో కలిసి నివాసం ఉంటు న్నాడు. హయత్ నగర్‌లోని పెద్ద మసీదు వెనుక ఉన్న సీతారాం బావిలో అతను ఈతకు వెళ్ళాడు. కానీ ఎంతకీ బయటకు రాలేదు. ఈ విషయాన్ని గమనించిన పక్కనున్న వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఘటనాస్థలానికి హయత్ నగర్ పోలీసులు చేరుకున్నారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను రంగంలోకి దింపారు. కానీ అతని ఆచూకీ లభించలేదు. మరో విషయం ఏమిటంటే అతనికి ఈత రాదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



నవతెలంగాణ-నాగోల్

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం అని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. హైదరాబాద్ నగరంలోని ఈసీఐఎల్‌కు చెందిన రాజుకు సీఎం సహాయ నిధి నుంచి రూ. 60 వేల చెక్కు మంజూరైంది. ఈ చెక్కును శ్రీనివాస్ గుప్త బుధవారం నాగోల్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో రాజుకు అందజేశారు.

గౌడ సంక్షేమానికి తెలంగాణ సర్కార్ కృషి చేస్తుంది

- తెలంగాణ కల్లు గీత కార్పోరేషన్ చైర్మెన్ పల్లె రవి కుమార్ గౌడ్



నవతెలంగాణ - ఎల్బీనగర్

గీత సామాజిక వర్గానికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర కల్లు గీత కార్మిక సహకార సంస్థ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్ అన్నారు. సరూర్ నగర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ సంఘం భవనంలో బుధవారం పల్లె రవి కుమార్ ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సామాజిక వర్గానికి సేవచేసే అవకాశం రావడం తన అదృష్టమని అన్నారు. గౌడ్లు ఆర్థికంగా బలపడాలన్న లక్ష్యంతో మద్యం షాపుల్లో రాష్ట్ర ప్రభుత్వం 15 శాతం రిజర్వేషన్లు కల్పించిందని గుర్తు చేశారు. రైతు బీమా తరహాలోనే ప్రభుత్వం గౌడ్ల కోసం గీతా బీమాను ప్రకటించిందని...త్వరలోనే అమలు చేసే దిశగా సర్కార్ అడుగులు వేస్తుందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన నీరా కేఫ్‌కు మంచి ఆదరణ వస్తోందన్నారు. అనంతరం చైర్మన్ పదవిని స్వీకరించిన సందర్భంగా పల్లె రవి కుమార్ గౌడ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దాయానంద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కందికంటి శ్రీధర్ గౌడ్, మారగోని ప్రవీణ్ కుమార్, రంగ బాలరాజు, బీసీ జేఏసీ చైర్మన్ ఓరుగంటి వెంకటేశం గౌడ్, సత్తయ్య, ముద్దాగౌని సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

- ఉద్యోగుల, ఆఫీసర్ల, పెన్షనర్ల జాతీయ నేత వి.కృష్ణ మోహన్



నవతెలంగాణ- సంతోష్ నగర్

తెలంగాణలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో పనిచేసే కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని ఉద్యోగుల, ఆఫీసర్ల, పెన్షనర్ల జాతీయ నేత వి.కృష్ణ మోహన్ సీఎం కేసీఆర్‌కు రాసిన లేఖలో కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న జనరల్, ఒకేషనల్ కాంట్రాక్టు అధ్యాపకులు, డిగ్రీ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను కొంతమందిని రెగ్యులరైజ్ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కొన్ని కారణాల వల్ల ఇంకా కొద్దిమంది క్రమబద్ధీకరణ కాలేదని పేర్కొన్నారు. వారికి కూడా తగిన సడలింపులివ్వాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న 184 మంది ఒకేషనల్ కాంట్రాక్టు లెక్చరర్లను మాత్రమే క్రమబద్ధీకరించారని వివరించారు. ఇంకా 417 మందిని పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. డిగ్రీ కాలేజీల్లో సుమారు 823 మంది కాంట్రాక్టు అధ్యాపకులు 20 ఏండ్లుగా పనిచేస్తుంటే, కేవలం 270 మందిని మాత్రమే రెగ్యులరైజ్ చేశారని మండిపడ్డారు. వివిధ కారణాలతో 553 మంది కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరణ కాలేదని తెలిపారు.

డిగ్రీ కాలేజీల్లో కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలు

రాష్ట్రంలో 494 మంది కాంట్రాక్టు అధ్యాపకులకు నెట్, సెట్, పీహెచ్‌డీ అదనపు విద్యార్హతలు లేవనే కారణంతో క్రమబద్ధీకరణ జాబితాలో చేర్చలేదని వి.కృష్ణ మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు.

మిర్యాలగూడలోని కేవీఎస్ఎం అన్‌ఎయిడెడ్ డిగ్రీ కళాశాలను 2018, ఏప్రిల్ ఆరో తేదీన జీవోనెంబర్ 10 ప్రకారం స్వాధీనం చేసినపుడు 18 మంది బోధన సిబ్బంది, అదనపు విద్యార్హతతో నెట్, సెట్ మినహాయింపుతో తీసుకుని రాష్ట్ర పేస్కేళ్లు ఇచ్చారని గుర్తు చేశారు. 2022 జులై 23న జీవో 27 ద్వారా చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబ్‌నగర్ అన్ ఎయిడెడ్ కాలేజీని స్వాధీనం చేసినపుడు 8 మంది బోధనా సిబ్బందికి నెట్, సెట్ అదనపు విద్యార్హతలో మినహాయింపులిచ్చి రాష్ట్ర పేస్కేల్లు ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు మిగిలిపోయిన వారికి కూడా ఐదేండ్ల కాలపరిమితినిచ్చి క్రమబద్ధీకరణ చేయాలని కోరారు.

2014 జూన్ రెండో తేదీ కంటే ముందే 33 మంది కాంట్రాక్టు అధ్యాపకులుగా కొనసాగుతున్నారని తెలిపారు. ప్రస్తుతం నెట్, సెట్, పీహెచ్‌డీ సంపాదించారని పేర్కొన్నారు. కానీ క్రమబద్ధీకరణ జాబితాలో వారి పేర్లు ఉన్నత విద్యాశాఖకు అందలేదని పేర్కొన్నారు. 2014 జూన్ రెండో తేదీ తర్వాత 26 మంది కాంట్రాక్టు అధ్యాపకులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్నారని, నెట్, సెట్, పీహెచ్‌డీ విద్యార్హతలున్నాయని, వారికి సడలింపులివ్వాలని కోరారు.

జూనియర్ కాలేజీల్లో కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలు

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రెగ్యులరైజ్ కాకుండా మిగిలిపోయిన సుమారు 417 మంది ఒకేషనల్ కాంట్రాక్టు అధ్యాపకుల పోస్టులను మంజూరు చేసి, అర్హతల్లో సడలింపులిచ్చి క్రమబద్ధీ కరించాలని కృష్ణ మోహన్ కోరారు. జనరల్ కోర్సుల్లో పనిచేస్తున్న 23 మందికి అవార్డ్ ఆఫ్ పాస్ డివిజన్ సమస్య ఉందని పేర్కొన్నారు. అలాగే మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (మహిళ) బోధిస్తున్న 15 మంది కాంట్రాక్టు అధ్యాపకుల విషయంలో 60 శాతం మార్కులు దాటి ఉన్నప్పటికీ 'అవార్డ్ ఆఫ్ పాస్' డివిజన్ లేదనే కారణంతో రెగ్యులరైజ్ చేయలేదని తెలిపారు. వారి విషయంలో మార్కులను పరిగణనలోకి తీసుకుని క్రమబద్ధీకరించాలని కోరారు.

పేదింటి ఆడబిడ్డల
వివాహాలకు అండగా ఉప్పల ఫౌండేషన్



నవతెలంగాణ -నాగోల్

పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఉప్పల ఫౌండేషన్ అండగా ఉంటుందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఉప్పల్ ఫౌండేషన్ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాసగుప్త అన్నారు. హైదరాబాద్‌లోని నాగోల్‌లో ఉన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంప్ కార్యాలయంలో నిరుపేద కుటుంబాలకు చెందిన జనగామ జిల్లాకు చెందిన చందన, హన్మకొండ జిల్లా ఉల్కనగర్ కు చెందిన మాడుగుల ప్రణీత, నాగోల్ డివిజన్ జైపూర్ కాలనీకి చెందిన రాణిలా కుటుంబ సభ్యులు బుధవారం ఉప్పల శ్రీనివాస్ గుప్తను కలిశారు. స్పందించిన శ్రీనివాస గుప్త ఆ ముగ్గురి అమ్మాయిలకు మంగళసూత్రం, మెట్టెలు, చీర, గాజులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెళ్లి కూతుర్లు, వారి తల్లిదండ్రులు, బంధువులు, బీఆర్ఎస్ నాయకులు యాదగిరి, యాది లాల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని వనస్థలి శబరిమల అయ్యప్ప దేవస్థానం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా రత్నమాల మాత, అధ్యక్షుడిగా గూడూరు సంజీవరెడ్డి, కార్యదర్శిగా పున్న ఓంకార స్వామి, కోశాధికారిగా కొమ్మిడి కృష్ణారెడ్డి, సలహాదారుడిగా ఎం. భాస్కరరావులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ మాట్లాడుతూ ప్రతి రెండేళ్లకు ఒకసారి కమిటీని మారుస్తుంటామని తెలిపారు. ఈ నెల దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు, అష్టమి, నవమి, దశమి రోజుల్లో అయ్యప్ప స్వామికి ఉదయం అభిషేకం, హోమం, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం పడిపూజ కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ వివరించింది.

రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ- వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ శ్రీ శ్రీనివాస కాలనీలో రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని బుధవారం ఆ డివి జన్ జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యజమాని కొమ్మగని సైదులు, శృతి, కాలనీ అధ్యక్షుడు చిత్రంజన్, వేంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి, నరేష్, అశోక్ రెడ్డి, రాము నాయక్, పార్టీ నాయకులు పవన్ రెడ్డి పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

- కార్పొరేటర్ నర్సింహ గుప్తా



నవతెలంగాణ - చైతన్యపురి

చైతన్యపురి డివిజన్ లోని దుర్గా నగర్ మెయిన్ రోడ్డుపై చేపట్టిన ఎస్‌డబ్ల్యూజీ పైప్ లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ రంగ నరసింహ గుప్తా అన్నారు. ఈ మేరకు బుధవారం ఆ పనులకు కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రెండు లక్షలతో మరమ్మతు పనులు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు గోపాల్ రెడ్డి, ప్రభాకర్, శ్రీకాంత్ చౌదరి, పీటీ శ్రీనివాస్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాటరీ ట్రై సైకిళ్ల పంపిణీ



నవతెలంగాణ- సంతోష్ నగర్

రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో అర్హులైన దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు మలక్ పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాల, రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ కె. వాసు దేవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంచల్గూడ జూనియర్ కళాశాలలో బుధవారం దాదాపు 36 లక్షల వ్యయంతో 84 బ్యాటరీ ట్రై సైకిళ్లను అందజేసినట్లు చెప్పారు. బ్యాటరీ ట్రై సైకిళ్లలో ఏవైనా సమస్యలుంటే మలపేటలో ఉన్న వికలాంగుల సంక్షేమ భవన్‌లో ఉన్న అధికారులను సంప్రదించాలని సూచించారు. అనంతరం వాసుదేవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన దివ్యాంగులకు నెలకు రూ.3016 చొప్పున పెన్షన్ అందజేస్తుందని కొనియాడారు. రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు 100% సబ్సిడీతో సహాయ ఉపకరణాలు, సబ్సిడీ రుణాలను అందజేస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో కూడా మరిన్ని క్యాంపులు ఏర్పాటుచేసి అర్హులైన దివ్యాంగులందరికి మరిన్ని సహాయ ఉపకరణాలు అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఏడీ రాజేందర్, కార్పొరేటర్లు ఎండీ సైఫుద్దీన్ షఫీ, సయ్యద్ మిన్హాజుద్దీన్, సాలం షాహిద్, నాయకులు షేక్ మోహిద్దున్ అబ్రర్, షఫీ సిబ్బంది, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ బోర్డు కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి



నవతెలంగాణ - సంతోష్ నగర్

సైదాబాద్ డివిజన్‌లోని రెవెన్యూ బోర్డు కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి అన్నారు. రెవెన్యూ బోర్డు కాలనీలో చేపట్టిన నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఏఈ తిక్కన, కాలనీ సభ్యులు వరప్రసాద్, రామచంద్ర రావు, మంజుల, కాలనీ కార్యవర్గ సభ్యులు, డివిజన్ నాయకులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. డివిజన్ పరిసర ప్రాంతాల్లో డ్రైనేజీ, తాగునీటి సరఫరా, రోడ్డు రవాణా, స్థానిక సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత జీహెచ్‌ఎంసీ అధికారులదే అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు, యువకులు, పెద్దలు, సీనియర్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా
నూతన డైరెక్టర్ జనరల్‌గా జనార్దన్ ప్రసాద్



నవతెలంగాణ-నాగోల్

నాగోల్ డివిజన్‌లోని బండ్ల గూడలో గల జి.ఎస్.ఐ లో అదనపు డైరెక్టర్ జనరల్ అండ్ డిపార్ట్మెంట్ హెడ్‌గా విధులను నిర్వహించిన జనార్ధన్ ప్రసాద్ డైరెక్టర్ జనరల్‌గా పదోన్నతి పొందారు. ఈ మేరకు కలకత్తాలో పదవి బాధ్యతలను తీసుకోనున్నారు. ఈ సందర్భంగా బుధవారం జీఎస్ఐ కార్యాలయంలోని కాకతీయ హాలులో జీఎస్ఐ ఆల్ ఇండియా ఎస్సీ ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సదరన్ రీజియన్ అండ్ హైదరాబాద్ కార్యాలయం అధికారులు, సిబ్బంది, జనార్దన్ ప్రసాద్ కు సన్మాన కార్యక్రమం తో పాటు వీడ్కోలు సభను నిర్వహించారు. అఖిల భారత జిఎస్ఐ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం దక్షిణ ప్రాంతం హైదరాబాద్ చైర్మెన్ ఆదర్ల మహేష్ ,ప్రాంతీయ కార్యదర్శి దళిత రత్న మదిర సత్యనారాయణ, కోశాధికారి ఆనంద్ కుమార్ లతోపాటు డైరెక్టర్లు ,డిప్యూటీ డైరెక్టర్లు, అదనపు డైరెక్టర్లు, ఉద్యోగులు జనార్దన్ ప్రసాద్ ను శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి.ఎస్.ఐ అభివృద్ధికి జనార్దన్ ప్రసాద్ ఎంతో కృషి చేశారని, డైరెక్టర్ జనరల్‌గా నియమించడం పట్ల మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. మినిస్ట్రీ మైన్స్ కార్యదర్శి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాబోయే రోజుల్లో జిఎస్ఐ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సంతోష్ కుమార్ త్రిపాఠి, అన్స్ మాన్ ఆచార్య, ఆర్ పి నగర్ ఎల్విసింగు, అనూఫ్ కాంబ్లేల తో పాటు జాయింట్ డైరెక్టర్స్ సీఈసీ అండ్ ఆర్ ఈ సి సభ్యులు ,అధికారులు ,ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఫలక్ నూమ
ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు



నవతెలంగాణ- సంతోష్ నగర్

ఫలక్ నూమ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు కమల్ కుమార్, ఎస్ఐ మోజిరామ్ నాయక్ నేతృత్వంలో యాకత్ పురా నియోజకవర్గం సంతోష్ నగర్, చంద్రాయన గుట్ట నియోజకవర్గం కంచన్ బాగ్ డివిజన్ పరిధిలోని ఎస్‌బీఐ బ్యాంక్ వద్ద వాహనాలు తనిఖీలు చేసి..నిబంధనలకు విరుద్ధంగా ఉన్న బ్లాక్ ఫిల్మ్‌లు, పోలీస్, ప్రెస్ సిక్కర్లను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ప్రతి రోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తామన్నారు. వాహనాల నెంబర్లను ఏమాత్రం సరిగా లేకున్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఎండీ మహమూద్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

'దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలి'



నవతెలంగాణ- సంతోష్ నగర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని బీఆర్ఎస్ మలక్ పేట్ ఇంచార్జి మహమ్మద్ అజాం అలీ అన్నారు. హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంగోత్ అనిత నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సంవత్సరం పూర్తైన సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మహమ్మద్ అజాం అలీ, వైస్ చైర్ పర్సన్, కార్యదర్శులు, డైరెక్టర్లు హాజరై కేక్ కట్ చేశారు. తర్వాత దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై ఇంచార్జి మహమ్మద్ అజాం అలీ సిబ్బందితో కలిసి కార్యాలయంలో సమీక్షించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా రోజుకో కార్యక్రమం చొప్పున 21 రోజుల పాటు తెలంగాణ సాధించిన విజయాలను ప్రజలకు తెలిసేలా నిర్వహించాలని సూచించారు. అమరుల త్యాగాలను స్మరిస్తూ అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఉద్యమాలు చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకొని పదేళ్ల పాటు పరిపాలన అందించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొరుడు భూమేశ్వర్, డైరెక్టర్లు విద్యా ఆనంద్, రవికాంత్, యాదగిరి, నాగేష్, రాము యాదవ్, సల్మాన్, ఎజాజ్, రాహుల్ కన్నా, మాణిక్ రావు, లలిత తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నర్సమ్మకు కీరవాణి నివాళులు



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రముఖ సినీ నిర్మాత బొమ్మకు మురళి మాతృమూర్తి బొమ్మకు లక్ష్మీ నర్సమ్మ మరణం పట్ల సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం లక్ష్మీ నర్సమ్మ కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న సినీ, రాజకీయ ప్రముఖులు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మురళి నివాసానికి చేరుకుని ఆమె పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బుధవారం బోడుప్పల్‌లో లక్ష్మీ నర్సమ్మ అంత్యక్రియలను కుటుంబ సభ్యులు నిర్వహించారు.

సత్య శ్రీ సద్గురు భరత్ గురూజీ మాసపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-వనస్థలిపురం

చైతన్య మఠం పీటపాలిత శ్రీ ఆది మహావిష్ణు దేవస్థానంలో నిర్జల ఏకాదశి సందర్భంగా బుధవారం సుదర్శన నారసింహ హోమం, మూలవిరాట్‌కు అభిషేకం ప్రత్యేక పూజలు, నవకలశారాధనలతో విశేష కార్యక్రమాలు నిర్వహించారు. తర్వాత చైతన్య స్వామి తిరునక్షత్ర జన్మదిన మహోత్సవం నిర్వహించారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌కు చెందిన సత్య శ్రీ గురు పీఠాధీశులు డాక్టర్ భరత్ గురూజీ ప్రత్యేక కథనంతో మాసపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి అన్నపూర్ణ సేవా ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ విజయలక్ష్మి, అన్నపూర్ణ జనరల్ సెక్రటరీ సాయినాథన్, ఆదిమహావిష్ణు ఆలయ చైర్మన్ జంగారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

చెరువు కబ్జా చేసినట్టు ఆధారాలుంటే దేనికైనా రెడీ

- బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి



నవతెలంగాణ-హయత్‌నగర్

మన్సూరాబాద్ చిన్న చెరువును కబ్జా చేసినట్లు నిరూపిస్తే దేనికైనా రెడీ అని బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి మన్సూరాబాద్ బీజేపీ కార్పొరేటర్‌కు సవాలు విసిరారు. బుధవారం డివిజన్ పరిధిలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధి అంతా కేవలం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితోనే అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. అభివృద్ధితో పోటీపడకుండా..కొందరి అనుచరులను ఏర్పాటు చేసుకుని కార్పొరేటర్ నర్సింహ రెడ్డి వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. మా ఎమ్మెల్యే ఎక్కడ బస్తీ నిద్ర చేయాలో చెప్పాల్సిన అవసరం లేదని, ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే సుధీర్ రెడ్డి అక్కడ ఉంటారని కొప్పుల నర్సింహ రెడ్డి చురకలు అంటించారు. మన్సూరాబాద్ డివిజన్‌కు ఎవరు ఎక్కువ నిధులు తెచ్చారో దమ్ముంటే బహిరంగ చర్చకు సిద్ధమా అని బీజేపీ కార్పొరేటర్ కు సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షుడు టంగుటూరి నాగరాజు, యువజన నాయకులు జక్కిడి రఘువీరా రెడ్డి, జగదీష్ గౌడ్, ఆనంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మనిషా ఫైల్స్ వరల్డ్ షో రూమ్ ప్రారంభం



నవతెలంగాణ- వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలో మనిషా ఫైల్స్ వరల్డ్ షో రూమ్ ను బుధవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, సినీ నటి శివాత్మికలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ షోరూం అంచెలంచెలుగా అభివృద్ధి చెందాలని, నిర్వాహకుడు గిరిబాబు మధ్యతరగతి కుటుంబీకులకు అందుబాటులో ఉండే విధంగా ధరలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు చింతల రవికుమార్ గుప్తా, శ్రీధర్ గౌడ్, కిశోర్ కుమార్, కొలిశెట్టి సంజయ్ కుమార్ పాల్గొన్నారు.

'దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి'



నవతెలంగాణ - మీర్ పేట్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ పిలుపునిచ్చారు. దశాబ్ది ఉత్సవాల నిర్వహణ, జయప్రదంపై కార్పోరేషన్ కార్యాలయంలో బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జూన్ 2 నుండి 22 తేదీ వరకు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఉత్సవాల నిర్వాహణకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. పార్టీలకు అతీతంగా అందరం ఉత్సవాల్లో పాలు పంచుకొని దశాబ్ది ఉత్సవాలను దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కమిషనర్ నాగేశ్వర్, మేనేజర్ ఎన్ వెంకట్ రెడ్డి, డీఈ గోపీనాథ్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫలక్ నుమా
ట్రాఫిక్ సీఐగా కమల్ కుమార్



నవతెలంగాణ- సంతోష్ నగర్

ఫలక్ నుమా ట్రాఫిక్ సీఐగా వై. కమల్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ సీఐగా పని చేసిన రవికుమార్ బదిలీపై వెళ్లారు. కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్ లో లా అండ్ ఆర్డర్ డీఐగా పని చేస్తూ బదిలీపై ఫలక్ నుమా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు వచ్చి సీఐగా కమల్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పలువురు కమల్‌కుమార్‌కు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్రమ బిల్డింగ్ నిర్మాణ పనులు నిలిపివేత



నవతెలంగాణ - ఘట్కేసర్

ఘట్కేసర్ మండలం ఘనపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 1140 కుమ్మిడి ప్రతాపరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్మిస్తున్న అక్రమ బిల్డింగ్‌ను స్థానికుల ఫిర్యాదు మేరకు ఎంపీడీవో నందకిశోర్ బుధవారం పరిశీ లించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గ్రామ పంచాయతీలో పరిశీలించగా..కార్యదర్శి శశి కుమార్ ఎలాంటి అనుమతులు లేవని చెప్పారు. దీంతో వెంటనే కళాశాలలో నిర్మిస్తున్న అక్రమ బిల్డింగ్ నిర్మాణ పనులను నిలిపివేయాలని కార్యదర్శికి ఆదేశా లు జారీ చేశారు. వెంటనే ఆ నిర్మాణ పనులను నిలిపివేసినట్లు కార్యదర్శి తెలిపారు.

కార్పొరేటర్‌ను కలిసిన టీచర్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులు



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌ను టీచర్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో కమిటీ హాల్ ఎదురుగా సీసీ రోడ్డు కావాలని కోరారు. అందుకు కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి రూ. 10 లక్షలు వచ్చే బడ్జెట్‌లో పెడతానని హామీ ఇచ్చా రు. అధ్యక్షులు ఫో రెడ్డి శ్రీకాంత్, శాశ్వత సలహాదారులు వేముల నరసింహ గౌడ్, మేడ్చల్ జిల్లా లంబాడి ఐక్యవేదిక అధ్యక్షులు ధీరావత్ హనుమత్ నాయక్, ఉపాధ్యక్షులు మా ఊరి తిరుమల కొండల్ ప్రసాద్, సలహాదారులు పనిగంటి ఆంజనేయ చారి, జాయింట్ సెక్రెటరీ నరసింహ ముదిరాజ్, టీచర్స్ కాలనీ సలహా దారులు ఆలేటి మహిపాల్ రెడ్డి, టీచర్స్ కాలనీ మాజీ అధ్యక్షులు, బీఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఆలయ శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు కనక దుర్గ ఆలయం శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. అనంతరం శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో ధ్వజ స్తంభం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దమ్మాయిగూడా మున్సిపల్ చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ , వైస్ చైర్మెన్ ఎం.నరేందర్ రెడ్డి , కౌన్సిలర్ స్వప్న , బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు కౌకుంట్ల తిరుపతి రెడ్డి ,ప్రధాన కార్యదర్శి సంపన్న బోల్ హరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవలందించేలా ప్రయివేటు ఆస్పత్రులు ఉండాలి

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు
- కుషాయిగూడలో సన్ సీడ్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ-కాప్రా

ప్రయివేటు హాస్పిటల్స్ కేవలం బిజినెస్ పరంగా కాకుండా పేద ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని.. అప్పుడే వైద్య వత్తి పట్ల నమ్మకం పెరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బుధవారం కుషాయిగూడలో డాక్టర్ అన్వేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్ సీడ్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డిలతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కుషాయిగూడ పరిధిలో అత్యాధునిక సాంకేతిక పరికరాలతో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు. ధనార్జనకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రజా సేవ చేయాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.





ఆస్పత్రి చైర్మెన్ డాక్టర్ అన్వేష్ మాట్లాడుతూ అత్యాధునిక సౌకర్యా లతో 60 పడకల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేశామ న్నారు. పేదలకు నాణ్యమైన వైద్యంతో పాటు అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకుంటామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య శ్రీ కార్డు దారులకు, రిటైర్డ్ ఉద్యోగులకు 30 శాతం రాయితీ అందిస్తున్నట్టు చెప్పారు. అదేవిధంగా గర్భిణులకు మొదటి మూడు నెలలు డయాగ్నసిస్, కన్సల్టెన్సీ, ఫార్మసీ సేవలలో రాయితీ కల్పిస్తున్నామన్నారు. లాప్రోస్కోపి, ఎండోస్కోపీ, న్యూరో సర్జరీ, కార్డియాలజీ, ఆప్తమాలజీ మొదలగు సేవలు అందుబా టులో ఉన్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా డీఎం అండ్ హెచ్‌వో పుట్ల శ్రీనివాస్, కార్పొరేటర్‌లు బొంతు శ్రీదేవి యాదవ్, సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయి జన శేఖర్, బన్నాల గీత ప్రవీణ్, నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బండారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న డీజీ నరసింహారావు, చెరుపల్లి సీతారాములు

సన్ సీడ్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభోత్సవంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నరసింహారావు, మాజీ ఎమ్మెల్యే చెరుపల్లి సీతారాములు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా డీజీ నర్సింహారావు మాట్లాడుతూ ఆస్పత్రి ప్రారంభం సంద ర్భంగా డా. అన్వేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికులు,పేద ప్రజలు, నివసిస్తున్న ఈసీఐఎల్ ప్రాంతంలో హాస్పిటల్ పెట్టడం చాలా మంచి ప్రయత్నం అని అన్నారు. అన్వేష్ గతంలో నిమ్స్ హాస్పిటల్ లో పనిచేసినప్పుడు కూడా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం చేశారన్నారు. ఈసీఐఎల్ ప్రాంతంలో సన్‌సీడ్ హాస్పిటల్ యాజమాన్యం పేదలకు అండగా ఉంటారని, నాణ్యమైన వైద్యం అందిస్తారని ఆశిస్తున్నామన్నారు. పలు కార్పొరేట్ హాస్పిటల్స్ బిజినెస్ పరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.శ్రీని వాసులు, పి.సత్యం, మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి,జై చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. వెంక టేష్, రాథోడ్ సంతోష్, జర్నలిస్టు రాష్ట్ర నాయకుడు బసవ పున్న య్య, ఆస్పత్రి ఎండీ డాక్టర్ తేజస్విని, సీఈవో రాములు, డాక్టర్ భాను చందర్,

అమ్మాయి దుస్తులు వేసుకొని దొంగతనం

- నిందితుడు అరెస్ట్



నవతెలంగాణ-బేగంపేట్

అమ్మాయి దుస్తులు ధరించిన ఓ సెక్యూరిటీ గార్డ్ చేసిన దొంగతనం అందరినీ విస్మయానికి గురి చేసింది. అమ్మాయిలు వేసుకునే రాత్రి దుస్తులు(నైటీ) ధరించి అర్ధరాత్రి తాను పనిచేసే దుకాణానికే కన్నం వేశాడు అతను. దొంగ తనం జరిగిన తర్వాత సెలవు పై స్వగ్రామానికి వెళ్లడంతో అనుమానం వచ్చిన పోలీసులు అతన్ని పట్టుకుని విచారించగా నిజాన్ని ఒప్పుకున్నాడు. నింది తుడి నుంచి పోలీసులు రూ. 8 లక్షల విలువైన సెల్‌ఫో న్‌లను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఏసీపీ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్.డి రహదారిలో ఉన్న మొబైల్ దుకాణంలో యాకయ్య అనే వ్యక్తి సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నాడు. అయితే దుకాణంలో సీసీ కెమె రాలు పనిచేయకపోవడాన్ని ఆసరాగా తీసుకున్న యాకయ్య అర్ధరాత్రి గుర్తుపట్టకుండా ఉండేందుకు అమ్మాయిలు రాత్రి వేసుకునే దుస్తులు ధరించి దుకాణంలోకి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డాడు. దొంగతనం చేసిన వెంటనే మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో తన స్వగ్రామానికి సెలవుపై వెళ్లాడు. దాంతో అనుమానం వచ్చిన పోలీసులు యాకయ్యను విచారించగా తానే దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. డబ్బుల కోసం దొంగతనానికి పాల్పడినట్టు ఒప్పుకున్నాడు. కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మహంకాళి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, ఎస్సై పాల్గొన్నారు.

యువతకు పూర్తి స్థాయిలో ప్రోత్సాహం : తలసాని సాయి కిరణ్

నవతెలంగాణ-కాప్రా

యువత తలుచుకుంటే సాధ్యం కానిది లేదని, యువతకు పూర్తిస్థాయిలో ప్రోత్సాహం అందిస్తామని బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ అన్నారు. బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో కాప్రా , ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని క్రీడాకారులకు ఈసీఐఎల్ గ్రౌండ్‌లో 3 రోజుల పాటూ ఫ్రీ ఎంట్రీతో సాగిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫైనల్ విజేత గాంధీ నగర్ టీమ్‌కు రూ. 50,000 నగదుతో పాటు షీల్డ్, రన్నరప్ కమలానగర్ జట్టుకు రూ. 25,000 బహుమతులు అందించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో 36 క్రికెట్ జట్లు పోటీ పడ్డాయని, క్రీడల్లో గెలుపోటములు సహజమని, మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలన్నారు. కప్



ఆర్గనైజర్ బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి బైరి నవీన్ గౌడ్, కాప్రా, ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు సుడుగు మహేందర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జేన్ శేకర్, ఇందయ్య ,రవీందర్ రావు, బైరి భాస్కర్ గౌడ్ ఇంద్ర,రహీం, శ్రీకాంత్ గౌడ్, కొండల్ గౌడ్, తాజా పాషా, కాశీనాద్, గణేశ్ యాదవ్, డప్పు బాబు, తదితరులు పాల్గొన్నారు.

మెంట్రా ఎలక్ట్రికల్ ఆటో షోరూం ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయిన్‌పల్లిలో సౌజన్య కాలనీలో బుధవారం మంత్రి చామకూర మల్లారెడ్డి, ఐటీ క్లీన్ మొబిలిటీ సీఈవో సుశాంత్ జెనాతో కలిసి మెంట్రా ఎలక్ట్రిక్ ఆటో షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూఎలక్ట్రిక్ ఆటో షోరూంను మొట్టమొదటిసారిగా హైదరాబాద్‌లో ప్రారంభించడం సంతోషమని అన్నారు. పెట్రోల్ డీజిల్ కాకుండా ఒక సింగిల్ చార్జింగ్‌తోనే 19 కిలోమీటర్లు,



శక్తివంతమైన మోటార్‌తో సూపర్ ఆటో పరిశ్రమలలో సంచలనాలను సృష్టించిందని తెలిపారు. అనంతరం సుశాంత్ జెనా మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి వారి ఉత్పత్తిని తీసుకువస్తున్నందుకు సంతోషిస్తున్నా మన్నారు. ఇతర ఆటోల కంటే అత్యంత భిన్నమైన ఆకర్షణీయమైన డిజైన్లతో, మెంట్రా ఎలక్ట్రిక్ సూపర్ ఆటో 60 ఎస్.ఎం. ఇండస్ట్రీ బెస్ట్ పిక్ టర్క్‌తో 55 కేఎంపిహెచ్ గరిష్ట వేగంతో ప్రయాణిస్తుందని, వాహనాన్ని మరింత మెరుగ్గా నడపడం కోసం, అసిస్ట్ మోడ్ పాటు తక్కువ ఖర్చు కోసం మల్టీ డ్రైవ్ మోడ్‌లను కలిగి ఉందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం https://www.muru gappa.comను సందర్శించాలని పేర్కొన్నారు. అలాగే వివరాల కోసం 9959154371,9963980259 ను సంప్రదించాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రీన్ హబ్ ఆటోమోటివ్స్ పార్ట్‌నర్లు శ్రీకాంత్ అల్లూరు, తేజ పవన్ కుమార్, కిరణ్ కుమార్, గంజి విద్యాధర్ బి.యం, పాత లక్ష్మణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.



రైలు ఎక్కబోతూ జారిపడిన మహిళ

- కాపాడిన కానిస్టేబుల్



కానిస్టేబుల్ సరిత

నవతెలంగాణ-బేగంపేట్

కదులుతున్న ఎంఎంటీఎస్ రైలు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు ఓ ప్రయాణికురాలు కిందపడగా వెంటనే రైల్వే రక్షక దళం పోలీసు కానిస్టేబుల్ అప్రమత్తమై మహిళను రక్షించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సరస్వతి అనే ప్రయాణికురాలు బేగంపేట రైల్వే స్టేషన్‌లో లింగంపల్లి ఫలక్ నామా ఎంఎంటీఎస్ రైలును కదులుతున్న సమయంలో ఎక్కుతున్న క్రమంలో అదుపుతప్పి కింద పడిపోయింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న రైల్వే రక్షక దళం పోలీస్ కానిస్టేబుల్ సరిత హుటాహుటిన సరస్వతిని అక్కడి నుంచి లాగేయడంతో ఆమెకు ప్రాణాపాయం తప్పింది. సకాలంలో సరస్వతి ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ సరితను రైల్వే ఉన్నతాధికారులు అభినందించారు.. సరస్వతిని కాపాడిన దశ్యాలు సీసీ కెమెరాలలో నమోదయ్యాయి.

ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ-బేగంపేట్



ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం రాంగోపాల్ పేట డివిజన్ పాన్ బజార్‌లో గల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం ఆవరణలో నూతనంగా నిర్మించనున్న శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం నిర్మాణ పనులను మంత్రి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ముందుగా మంత్రి వేణుగోపాల స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రవికాంత్, వాసు, ఉపేందర్, శ్రీనివాస్, వినోద్, వెంకట్, రాము, లావణ్య, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు పరీక్ష రద్దు చేయాలి

- ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం రేవతి కళ్యాణి

నవతెలంగాణ-కాప్రా



గత 18 సంవత్సరాలుగా ఆశా వర్కర్లుగా పని చేస్తున్న వారికి ఎగ్జామ్ పెట్టి తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటిం చడం దుర్మార్గమని, వెంటనే పరీక్ష రద్దు చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ కార్యదర్శి ఎం రేవతి కళ్యాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏ హేమలత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎం రేవతి కళ్యాణి మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి జిల్లాలో ఆశా వర్కర్లు పేద ప్రజలకు అనేక రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. కానీ ఆశాలను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ ,ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధత సౌకర్యాలు ఏమీ ఇప్పటివరకు ఆశాలకు కల్పించలేదని.. కనీసం ఫిక్స్ వేతనం కూడా ఇప్పటివరకు నిర్ణయించలేదన్నారు. పైగా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా ఆశాలకు ఎగ్జామ్ నిర్వహించి ఉత్తీర్ణత సాధించని ఆశాలను ఇంటికి పంపాలని నిర్ణయించిందన్నారు. ఇది ఆశాలను కించపరచడంతో పాటు ఆశాల సీనియార్టీని తగ్గించి ఉద్యోగ భద్రత లేకుండా చేయడం తప్ప మరొకటి కాదన్నారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశాలకు కనీస వేతనం రూ. 18 వేలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, ఇతర సమస్యల పరిష్కరించాలని కోరుతూ జూన్ 5న ఆశా డే సమావేశాల సందర్భంగా పీహెచ్‌సీల ముందు, జూన్ 12న కలెక్టరేట్ ఆఫీస్ ముందు జరుగు ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

బస్తీ సమస్యలపై పర్యటించిన ఆర్ఎల్ఆర్



నవతెలంగాణ-కాప్రా

హౌసింగ్ బోర్డ్ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో బస్తీ సమస్యలపై కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి విస్తృతంగా పర్యటించారు. సమస్యలు పరిష్కరించడంలో అటు రాష్ట్ర ప్రభుత్వం ఇటు ఉప్పల్ ఎమ్మెల్యే పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఎన్టీఆర్ నగర్‌లో పర్యటిస్తూ డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని. ఇండ్ల మధ్యల డ్రయినేజీ నీరు పొంగిపొర్లడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తద్వారా ప్రజలకు డెంగ్యూ, మలేరియా లాంటి ప్రాణాంతకమైన వ్యాధులు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ ప్రజలన్నా వారి సమస్యల అన్న స్థానిక ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోవడంలేదని అలాగే డివిజన్ కార్పొరేటర్ కూడా పట్టించుకోకపోవడం చాలా దురదష్టమని అన్నారు. ఎన్టీఆర్ కాలనీ ప్రెసిడెంట్ వాసు, కురుమ సంఘం అధ్యక్షులు బీరప్ప, హౌసింగ్ బోర్డ్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పోలిపాక అంజయ్య, ఎండీ రిజ్వాన్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, ఉప్పల్ నియోజకవర్గం బీ బ్లాక్ మైనార్టీస్ వైస్ చైర్మెన్ జహీరుద్దీన్,ఉప్పల్ ఎస్సీ సెల్ వైస్ చైర్మెన్ నరేష్,పవన్ రెడ్డి, అల్లు, సోను, అజీజ్, మజీద్, మదన్, రాహుల్ గౌడ్, అరవింద్, పవన్, సన్నీ గౌడ్, అజయ్ పాల్గొన్నారు.

'ఎగ్జిబిషన్‌లో దశాబ్ది ఉత్సవ వేడుకలు'

నవతెలంగాణ-కంటోన్మెంట్



జింఖానా మైదానంలో గత 30 రోజులగా కొనసాగుతున్న దుబాయి సిటీ ఎగ్జిబిషన్‌లో ఈ నెల 2వ తేదీన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఎగ్జిబిషన్ నిర్వాహకుడు బుజ్జి తెలిపారు. బుధవారం జింఖానా మైదానంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎగ్జిబిషన్‌లో ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రజల్లో తెలంగాణ స్ఫూర్తిని చాటేందుకు తమ వంతు బాధ్యతగా ఎగ్జిబిషన్ ఆవరణలో బతుకమ్మ ఉత్సవాలు, బోనాల జాతర, తెలంగాణ ధూంధాం, పోతురాజుల విన్యాసాలు తదితర తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఈ వేడుకలకు తెలంగాణ ఉద్యమ వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ ఇన్నరెడ్డి, ప్రజా గాయకుడు గద్దర్, బీఆర్ఎస్ నాయకులు మర్రి రాజశేఖర్‌రెడ్డిలతో పాటు పలువురు ఉద్యమకారులు హజరుకానున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ నూర్, సయ్యద్ మార్షెద్ పాల్గొన్నారు.

మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలి

- ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్‌కుమార్



నవతెలంగాణ-కాప్రా

ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళా రెజర్లకు న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్‌కుమార్, జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసఫ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేవారు. మహిళా రెజ్లర్లును పార్లమెంట్ సాక్షిగా పోలీసులతో దాడి చేయించి అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు. మహిళా రెజ్లర్లు వారికి అన్యాయం జరిగిందని గత 30 రోజులకు పైగా శాంతియుత ధర్నాలు నిర్వహిస్తుంటే వారిపై దాడులు చేయడం సరైన చర్య కాదన్నారు. పార్లమెంటు వద్ద మహిళల రెజ్లర్ల పై దాడి దేశం తలదించుకునేలా ఉందని పేర్కొన్నారు. బ్రిష్ భూషణ్ సింగ్ ను అరెస్టు చేసి ఆయనన ఎంపీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, మహిళా రెజర్ల అసోసియేషన్ అధ్యక పదివి నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేస్తామని, మహిళా రెజ్లర్లకు మద్దతుగా పోరాటం చేస్తామని హెచ్చరించారు.

మౌలాలి కమాన్ సమస్య పరిష్కారం చేసిన ఘనత నాదే..!



- ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు

నవతెలంగాణ-నేరేడ్ మెట్

మౌలాలి కమాన్ రోడ్డు సమస్యను పరిష్కారం చేసిన ఘనత తనదేనని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు అన్నారు. బుధవారం ఆయన మౌలాలి కమాన్ వద్ద బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి తన శాయ శక్తులా కృషి చేస్తున్నట్లు చెప్పారు. అభివద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు.అభివద్ధి విషయంలో ఎట్టి పరిస్థితుల్లో తాను రాజీ పడే ప్రసక్తే లేదనిస్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్,జితేంద్ర నాథ్, మిన ఉపేందర్ రెడ్డి, ఆమినుద్దీన్, సతీష్ కుమార్,పిట్ల శ్రీనివాస్, సత్తయ్య, ఆదినారా యణ, సంతోష్ రాందాస్,జోగు శ్రీనివాస్,నవాబ్, దుర్గేష్, శ్రీనివాస్ గౌడ్, మబ్బు, ఫైజల్, ప్రవీణ్ గౌడ్, చుంకు శ్రీనివాస్,పాండు రంగా చారి,దశరథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

'మతోన్మాదం కార్మిక వర్గ కర్తవ్యం' అనే అంశంపై సదస్సు

నవతెలంగాణ-కాప్రా

సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో 'మతోన్మాదం కార్మిక వర్గ కర్తవ్యం' అనే అంశంపై సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో విస్తృతంగా జెండాలు ఎగరవేశారు. అనంతరం సురాణా చౌరస్తా వద్ద నిర్వహించిన సదస్సుకు ముఖ్య వక్తగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ హాజరయ్యారు. అలాగే సదస్సుకు చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బీవీ సత్య నారాయణ అధ్యక్షత వహించారు. సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి జై చంద్ర శేఖర్, ప్రధాన కార్యదర్శి జీ శ్రీనివాసులు మాట్లాడారు. ఈ సందర్భంగా జే వెంకటేష్ మాట్లాడుతూ.. సీఐటీయూ 1970 మే 30వ తేదీన కార్మిక వర్గము యొక్క



ఐక్యత కోసం హక్కుల కోసం ఏఐటీయూసీ నుంచి విడిపోయి సీఐటీయూగా ఏర్పడి ఇప్పటివరకు కార్మికుల, కార్మిక సంఘాల ఐక్యత కోసం ఐక్య పోరాటాలు నిర్వహిస్తున్నదన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గాన్ని నియంతత్వ ధోరణితో వ్యవహరిస్తున్నారన్నారు.

సోయం బాబూరావు పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి



నవతెలంగాణ-అంబర్‌పేట

క్రైస్తవులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు సోయం బాబురావు పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేసి భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయకుండా చర్యలు తీసుకోవాలని అల్ ఇండియా క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు సల్మాన్ రాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తిలక్‌నగర్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశం కులాల మతాలకతీతంగా లౌకిక దేశం అనేది గుర్తుంచుకోవాలన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న వ్యక్తులు హుందా తనంతో ఉండాలన్నారు. వెంటనే క్రిస్టియన్లకి క్షమాపణ చెప్పాలనీ లేదంటే భవిష్యత్తులో తీవ్ర పరిమాణాలు ఉంటాయని హెచ్చరించారు.

ఆశా వర్కర్లకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ. 18వేల పారితోషికం ఇవ్వాలని గోషామాల్ సీఐటీయూ జోన్ కన్వీనర్ కె.జంగయ్య అన్నారు. బుధవారం బేగంబజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరవింద్ కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆశా వర్కర్లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని హామీనిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ గోషామహల్ జోన్ కన్వీనర్ కె.జంగయ్య, సీఐటీయూ నాయకులు పి.కుర్మయ్య, ఆశా వర్కర్లు చైతన్య, లక్ష్మి., అనిత, జయశీల, సువర్ణ, వరలక్ష్మి, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట

మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తున్నానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం గోల్నాక డివిజన్ పరిధిలోని కాంఫర్ నగర్ స్థానిక అధికారులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.20 లక్షల నిధులతో త్వరలో కాంఫర్ నగర్‌లో నూతన డ్రయినేజీ పైప్ లైన్ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సంజీవయ్యనగర్ సమస్యల పరిష్కారానికి కృషి



సంజీవయ్య నగర్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. నల్లకుంట డివిజన్‌లోని సంజీవయ్య నగర్‌లో పాదయాత్ర నిర్వహించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తమ ప్రాంతంలో తాగు నీరు తగినంతగా రాకపోవడం, నీటి సరఫరాలో లో ప్రెషర్ సమస్య, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ వైర్లు పాడవడం సమస్యలను స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే సానుకూలంగా స్పందించి అక్కడే ఉన్న అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే సంజీవయ్య నగర్ లో సీసీ రోడ్డు కూడా వేయిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం హిమాయత్ నగర్ ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మెల్యే కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్‌తో కలిసి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ 33 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంల బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఎర్ర భీష్మ దేవ్, మన్నె శ్రీనివాస్ యాదవ్, భీమ్ రాజు, మధు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



విద్య నైపుణ్యాల అభివృద్ధితో ఉన్నత స్థానాలకు

- సీనియర్ ఐఏఎస్ అధికారి రెడ్డి సుబ్రహ్మణ్యం



నవతెలంగాణ-ధూల్‌పేట్

విద్యా నైపుణ్యాల అభివృద్ధితోనే ఉన్నత స్థానాలను అధిరోహిస్తామని కేంద్ర ప్రభుత్వ పూర్వ కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాలలో గతేడాది రిటైల్ సెక్టార్ సంస్థల సహకారంతో తొలిసారిగా ప్రవేశపెట్టిన 'బిబిఏ రిటైలింగ్ కోర్సు' మొదటి ఏడాది పూర్తయిన సందర్భంగా కోర్సు క్షేత్ర స్థాయి పరిశీలన, విద్యార్థుల అనుభవాలను తెలుసుకోవటం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యతో పాటే ఉపాధి కల్పన నూతన విద్యా విధానమన్నారు. ఆ విధాన ఫలాలను తొలి ఏడాది నుంచి చూస్తున్నామని అన్నారు. బిబిఏ రిటైలింగ్ కోర్సు విద్యార్థులు వారంలో మూడు రోజులు తరగతులకు హాజరై, మిగిలిన మూడు రోజులు రిలయన్స్ ట్రెండ్స్, స్టార్ బక్స్, స్మార్ట్ వంటి రిటైల్ మార్కెట్‌లో పని చేస్తున్నారని గుర్తు చేశారు. నూతన విద్యా విధానంలో నైపుణ్యం చాలా కీలకమనీ, నైపుణ్యంతో పాటు ఉన్నత విద్యార్జనకు ప్రాముఖ్యత ఉందన్నారు. పని చేస్తూ చదువుకోవడం ద్వారా రెండింటి విలువను విద్యార్థులు గుర్తిస్తారని తెలిపారు. అతిథులు ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి, సెక్టర్ కౌన్సిల్ ప్రతినిధి సుబ్బారావు, ఏజీవో డాక్టర్.డిటి.చారి, ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్, రిటైల్ రంగ ప్రతినిధి చందా వడ్డి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులతో వారి విద్య, ఉపాధి సంబంధిత విషయాలపై చర్చించారు. ఆచార్య లింబాద్రి మాట్లాడుతూ సిటీ కళాశాలలో ఇలాంటి కోర్సులు ప్రవేశపెట్టడం వల్ల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు విద్యతోపాటు ఉపాధి అందుతుందన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి మరికొన్ని కళాశాలల్లో ఇలాంటి వినూత్న కోర్సులను ప్రవేశపెడతామని తెలిపారు. సెక్టర్ కౌన్సిల్ ప్రతినిధి సుబ్బారావు మాట్లాడుతూ స్కిల్ ఆధారిత కోర్సుల ద్వారానే విద్యార్థులు ఉపాధి అవకాశాలను సాధించగలుగుతారని తెలిపారు. కళాశాల విద్య ఏజీవో డా.డిటి.చారి మాట్లాడుతూ కమిషనర్ నవీన్ మిట్టల్ సూచనలు, సలహా మేరకు సిటీ కళాశాలలో ఈ ఏడాది మరో రెండు స్కిల్ ఆధారిత కోర్సులను ప్రవేశపెట్టామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉపాధి, నైపుణ్యాన్ని అందించే కొత్త కోర్సులను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వ సిటీ కళాశాల సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ క్షేత్ర స్థాయి పరిశీలనలో బిబిఎ విద్యార్థులు శివ, దీప్తి మాట్లాడుతూ చదువుకుంటూ, ఉద్యోగం చేయటం వల్ల స్కిల్స్ తో పాటు నాయకత్వ లక్షణాలు ఏర్పడతాయన్నారు. స్టార్ బక్స్ లాంటి అంతర్జాతీయ సంస్థల్లో పని చేయటంతో వినియోగదారుని అవసరాలు, క్రమశిక్షణ లాంటివి మెరుగవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.రత్న ప్రభాకర్, గజేంద్రబాబు, డాక్టర్.మల్లికార్జున్, డాక్టర్ ఝాన్సీ రాణి, డాక్టర్.రవీంద్రబాబు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ పనులను త్వరగా పూర్తి చేయాలి

- గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

నవతెలంగాణ-ధూల్‌పేట్

డాక్టర్ అంబేద్కర్ లోహియా ఫంక్షన్ హాల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. చుడి బజార్‌లో నిర్మాణ పనులకు డాక్టర్ అంబేద్కర్ లోహియా ఫంక్షన్ హాల్ బంధుమిత్ర సంఘం నాయకులతో కలిసి సందర్శించారు. జరుగుతున్న పనులను పరివేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ పనులను త్వరగా పూర్తి చేసి వీలైనంత త్వరగా బస్తీ వాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరితగతిన స్థానిక బస్తి కమిటీ సంఘాలకు అప్పగించాలని మాదిగ బంధు మిత్ర సంఘం ప్రతినిధులను ఆయనను కోరారు. ఎంతోమంది పేద కుటుంబాలకు ఉపయోగపడే కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ లేకపోవడంతో స్థానిక బస్తీ వాసులు బయట పెద్ద మొత్తంలో ఖర్చుపెట్టలేక ఇబ్బందులు గురవుతున్నారు. ఈ సందర్శనలో బంధుమిత్ర సంఘం నాయకులు సుమన్ కుమార్, వెంకటేష్, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాకు ఇండ్లు ఇప్పించండి సారూ..

- ముఖ్యమంత్రికి కమలానగర్ వాసుల విజ్ఞప్తి



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రతిష్టాత్మక పథకం కోసం తమ స్థలాలు ఇస్తే తమకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ, తమకు ఇండ్లు ఇప్పించాలని జూబ్లీహిల్స్ కమలానగర్ వాసులు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను వేడుకున్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు హైదర్, విజయ్, షేక్ ఫాతిమా, షేక్ అలీ, లతా శారదాతో పాటు పలువురు తమ గోడును మీడియా ముఖంగా ముఖ్యమంత్రికి విన్నవించారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మిస్తామని హామీ ఇస్తే 2003లో అప్పటి ప్రభుత్వం తమకు ఇచ్చిన స్థలాలను కమలానగర్‌లో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఇచ్చామని చెప్పారు. స్థలాలు వదులుకున్న తమకు మొదటి ప్రాధాన్యత కల్పించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా కేటాయింపులు చేశారని ఆరోపించారు. ఇదేమిటని ప్రశ్నించిన తమపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని కన్నీరు పెట్టుకున్నారు. తమ పరిస్థితిని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు విన్నవించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోతుందని వాపోయారు. సుమారు ఏడేండ్ల క్రితం తమ ఇండ్లను వదిలి ఇతర ప్రాంతాల్లో వేలకు వేలు అద్దె చెల్లిస్తూ నివసిస్తున్న తమపై కక్ష సాధింపులు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 40 ఏండ్లుగా అదే ప్రాంతంలో ఉంటున్న మాలాంటి పేదల పట్ల సానుభూతిగా ఉండాల్సిన నేతలు ఇబ్బందులకు గురి చేయటం ఏమిటని నిలదీశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని ప్రాధేయపడ్డారు.

ఆశా వర్కర్లకు ఎగ్జామ్ రద్దు చేసి, ఫిక్స్‌డ్ వేతం అమలు చేయాలి

నవతెలంగాణ-ధూల్‌పేట్

ఆశా వర్కర్లకు ఎగ్జామ్ రద్దు చేయాలనీ, వారికి ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు నిర్ణయించాలని సీఐటీయూ గోషామహల్ జోన్ కన్వీనర్ కె.జంగయ్య డిమాండ్ చేశారు. బేగం బజార్ యూపీహెచ్సీ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరవింద్ కు సీఐటీయూ గోషామహల్ జోన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రాంతాల్లో మహిళలకు శిష్యులకు ఆరోగ్య సేవలు అందిస్తూ పని చేస్తున్న ఆశా వర్కర్లను వేతనాలు అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఆశా వర్కర్లకు పారితోషికం లేని అదనపు పనులను చేయించకూడదన్నారు. ఆశా వర్కర్లకు కనీస సౌకర్యాలు కల్పించి, సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పి.కుర్మయ్య ఆశా వర్కర్లు చైతన్య, లక్ష్మి, అనిత, జయశీల, సువర్ణ, వరలక్ష్మి, మాధవి, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-అడిక్‌మెట్

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు తెలియజేసి దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాసరావు కోరారు. బుధవారం రాంనగర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 2వ తేదీ నుంచి 22వ తేదీ వరకు జరిగే దశాబ్ది ఉత్సవాలను నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన 21 రోజుల కార్యక్రమాలను నియోజకవర్గంలో నిర్వహిస్తూ పార్టీ పట్ల ప్రజలను ఆకర్షితులను చేస్తామన్నారు. కేసీఆర్ పాలలో అమలు జరుగుతున్న ఆసరా పెన్షన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పట్టణ ప్రగతి, మహిళా సంక్షేమం, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి పథకాలు, నిరంతర విద్యుత్ రైతుబంధు, రైతు బీమా, ఇంటింటికి నల్ల కలెక్షన్, సాగునీరు, తాగునీరు వంటి ఎన్నో పథకాలను సీఎం ప్రవేశపెట్టారనీ, వాటిని ప్రజలకు మరోసారి దశాబ్ది ఉత్సవాల ద్వారా తెలియజేస్తామన్నారు. దశాబ్ద కాలంలో హైదరాబాదు ప్రగతి ఐటీ రంగం అభివృద్ధి, ఫ్లై ఓవర్లు, స్కై ఓవర్లు నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారని చెప్పారు. కాబోయే ఎన్నికల్లో కేసీఆర్ మరోసారి సీఎం కావడమే లక్ష్యంగా అందం పని చేస్తామని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్‌లు అధికారం కోసం పగటి కలలు కంటున్నాయన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు నేత శ్రీనివాస్, సయ్యద్ అస్లాం, బుజ్జి వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

4న ఉచిత డయాబెటిస్ మెడికల్ క్యాంపు

నవతెలంగాణ-ధూల్‌పేట్

ఈ నెల 4వ తేదీన అవాజ్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు అవాజ్ నగర నాయకులు అబ్దుల్ సత్తార్ తెలిపారు. ఈ క్యాంప్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఐఎస్ సదన్ రుమాన్ హోటల్ వెనుక సీఐటీయూ కార్యాలయంలో ఉంటుందన్నారు. డయాబెటిక్ కావాల్సిన వివిధ రక్త పరీక్షలు, డాక్టర్ కన్సల్టెన్సీలతో సహా ఒక నెల ఉచితం మందులు కేవలం రూ.150కే అందిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బీఆర్ఎస్‌తోనే గోషామాల్ నియోజకవర్గం అభివృద్ధి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తుందని గోషామహల్ నియోజకవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షుడు శేఖర్‌చారి అన్నారు. సుల్తాన్ బజార్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో గోషామహల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని తెలిపారు. గోషామహల్ నియోజకవర్గం అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని చెప్పారు. ప్రజలకు ఉచిత మంచినీరు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పింఛన్లు ఇస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వాదే అన్నారు. గోషామహల్ నియోజకవర్గంలోని ఆరు డివిజన్లలో పార్టీని పటిష్టం చేసి ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని చెప్పారు. కొన్నేండ్లుగా పాలిస్తున్న వారు గోషామహల్‌ను అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించి అభివృద్ధిలో ముందుండాలని కోరుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్‌ఏ.వినోద్ కుమార్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎండి.ఒమర్ ఖాన్



నవతెలంగాణ-ఓయూ

ప్రజా సంఘాల్లో పనిచేస్తూ ప్రజా ఉద్యమాల్లో తనదైన ముద్రను వేసుకున్న సికింద్రాబాద్‌కు చెందిన ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఎండి. ఒమర్ ఖాన్ సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనట్టు ఆ పార్టీ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి తెలిపారు. ఒమర్ ఖాన్‌ను సీపీఐ సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జిగా కూడా నియమించామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఒమర్‌ఖాన్ మాట్లాడుతూ కార్మికవర్గ సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గంలోని పేద, అనగారిన వర్గాల ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తూ అంచలంచలుగా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో ఎదుగుతున్న తనను హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి. నరసింహ, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవిలకు విప్లవ ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ప్రజా సంఘాల ద్వారా సీపీఐ బలోపేతానికి కృషి చేస్తానని ఎండి.ఒమర్ ఖాన్ తెలిపారు. ఉమర్ ఖాన్ కార్మిక సమస్యలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాజీలేని ఉద్యమాలు చేశారు.

సీపీఐ హైదరాబాద్ జిల్లా సమితి సభ్యులుగా బైరగోని రాజుగౌడ్



నవతెలంగాణ-అడిక్‌మెట్

సీపీఐ హైదరాబాద్ జిల్లా సమితి సభ్యులుగా ప్రముఖ రవాణారంగ కార్మిక నాయకుడు బైరగోని రాజుగౌడ్ ఎన్నికయ్యారు. సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి నియామక పత్రాన్ని అందజేసినట్టు భైరగోని రాజు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. పార్టీలో నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, అమరజీవి కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం ఆశయాలను కొనసాగిస్తానని తెలిపారు. కార్మిక వర్గ సమస్యలతోపాటు, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై రవాణ రంగ కార్మికులంతా సీపీఐ ఎర్రజెండా నాయకత్వం రాజులేని పోరాటాలు సాగిస్తామన్నారు. తనను ఎన్నుకున్నందుకు జిల్లా కార్యవర్గానికి, సహకరించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి. నరసింహ, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, రాష్ట్ర సమితి సభ్యులు బి.వెంకటేశంలకు ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

వాహనాలు తీసుకెళ్లకుంటే వేలం వేస్తాం

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగర పోలీస్‌కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను తీసుకెళ్లకుంటే వేలం వేస్తామని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. నగర పోలీస్ కమిషనరేట్ పరిధిల్లోని వివిధ పోలీస స్టేషన్లలో వివిధ కేసుల్లో దాదాపు 1,743 వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు. వాటిని గోషామహల్‌లోని పోలీస్ స్టేడియంలో ఉంచామన్నారు. వాహన యజమానులు ఆరు నెలల్లోగా వాహనానికి సంబంధించిన పత్రాలను బంజారాహిల్స్‌లోని (ఐసీసీసీ) పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గడువులోపు తీసుకెళ్లని వాహనాలను సీజ్ చేస్తామన్నారు.



మైసమ్మ ఆలయానికి శంకుస్థాపన చేసిన జైస్వాల్ గార్డెన్ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్. ఈ కార్యక్రమంలో మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ప్రసన్నాంజనేయులు, ప్రధాన కార్యదర్శి యాదవ రెడ్డి, అడ్వైజర్ సురేందర్, కార్యదర్శి శ్రీహరి చారి, ఉపాధ్యక్షులు సీహెచ్ ఇంద్రసేన, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-అంబర్‌పేట

రాష్ట్ర అభివృద్ధి వీడియో, ఆడియో ఆవిష్కరణ



నవతెలంగాణ-అంబర్‌పేట

బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ హయంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రూపొందించిన వీడియో, ఆడియో, ప్రచార సామాగ్రిని బుధవారం బీఆర్ఎస్ అంబర్‌పేట ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి బుధవారం చే నెంబర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా అంబర్‌పేట నియోజకవర్గం లోని ఐదు డివిజన్‌లలో జూన్ రెండో తేదీ నుంచి 22వ తేదీ వరకు దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసినందుకు రెండు ప్రచార రథాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సీఎం పిలుపు మేరకు నియోజకవర్గంలో రైతు దినోత్సవ వేడుకలు, విద్యుత్ విజయోత్సవ వేడుకలు, పారిశ్రామిక వేడుకలు, సాగునీటి దినోత్సవం, సాంస్కృతిక వేడుకలు, సంక్షేమ పథకాల సభలు, తెలంగాణ సుపరిపాలన వేడుకలు, సాహిత్య దినోత్సవం వేడుకలు, తెలంగాణ రన్, మహిళా సంక్షేమ దినోత్సవం వేడుకలు, వైద్య, ఆరోగ్య వేడుకలు, పల్లె ప్రగతి దినోత్సవ వేడుకలు, పట్టణ ప్రగతి దినోత్సవం, గిరిజన దినోత్సవ వేడుకలు, మంచినీటి పండుగ, హరిత దినోత్సవ వేడుకలు, తెలంగాణ విద్యా దినోత్సవం, ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలు, అమరవీరులకు నివాళులు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్ పులి జగన్, గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు గరిగంటి రమేష్, దేవి రెడ్డి విజితా రెడ్డి, కె.మురళీ కృష్ణ, బి.నాగేష్ గౌడ్, జీవన్ గౌడ్, రాహుల్, ఎం.జనార్దన్, చందర్ చారి, దిలీప్ కుమార్, బాబా గౌస్ పాష, ప్రకాష్ రెడ్డి, పి.శంకర్, ఖలీద్ యూసఫ్, లక్ష్మీ, సూర్యలక్ష్మి, దయానంద్, దేవేందర్, కనకయ్య భూషణ్ పాల్గొన్నారు.

నోటి క్యాన్సర్‌కు దారి తీసే ప్రధాన ముప్పు పొగాకు..

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యపల్లి నంద



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

పొగాకు సేవించడం వల్ల నోటి క్యాన్సర్, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉందనీ, దానికి ప్రధాన కారణం పొగాగు అని హైకోర్టు న్యాయమూర్తి సూర్యపల్లి నంద అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం 'పొగాకు వల్ల వచ్చే అనర్ధాల' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్యపల్లి నంద మాట్లాడుతూ పొగాకులోని నికోటిన్ విషతుల్యాలు రక్తనాళాల లోపల దెబ్బ తీస్తుందని తద్వారా గుండెపోటుకు దారితీస్తుందన్నారు. నేటి యువత, విద్యార్థులు ధూమపానం, గుట్కా, పాన్ మసాలా వల్ల తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షాపిడ్ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ మీరా మాట్లాడుతూ మనదేశంలో సిగరెట్ల కారణంగా ప్రతి ఏటా 3.5 లక్షల మంది చనిపోతున్నారనీ, దీనిపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. అందుకే పార్లమెంటు స్థాయి సంఘం సిఫార్సు మేరకు సిగరెట్ల చిల్లర అమ్మకాలపై నిషేధం విధించాలన్న యోచనలో ఉందన్నారు. కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు రాజ్ నారాయణ్ మాట్లాడుతూ 30 ఏండ్లుగా తమ సంస్థ సిగరెట్, గుట్కా, పాన్ మసాలా, తంబాకు వంటి తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అనేక శిబిరాలు నిర్వహించిందన్నారు. ఈ పోస్టర్ ద్వారా బస్ డిపో, రైల్వే స్టేషన్, పాఠశాలలు, కళాశాలలు, విద్యార్థి, యువజన సంఘాలకు పొగాకు వినియోగం, అనర్థాలపై ప్రజలకు సదస్సులు, ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ రాష్ట్ర కన్వీనర్ కాకి సదానంద స్వామి, కో-ఆర్డినేటర్ శివకుమార్, సి.రాజేందర్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సౌత్ డైరెక్టర్ లయన్ ప్రేంచంద్ మునోత్ జైన్, షాపిడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ ఉర్మిదాస్, మంజుల, కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశీమోని శ్యాంరావు, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఎంప్లాయీస్ మజ్దూర్ యూనియన్ నాయకులు రాధారి రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను బహిష్కరిస్తున్నాం : పిడమర్తి రవి



నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో గురువారం అన్ని విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2వ తేదీన నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను బహిష్కరిస్తున్నట్టు తెలిపారు. అన్ని విద్యార్థి సంఘాలు ఏకతాటి పైకి వచ్చి నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. తెలంగాణ విద్యార్థి అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ రాష్ట్రం దోపిడీకి గురై అప్పుల రాష్ట్రంగా మిగిల్చిందన్నారు. కేసీఆర్ దగా పడ్డ తెలంగాణలో దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. త్వరలోనే ఈ ప్రభుత్వాన్ని గద్దె దించుతామన్నారు. ఓయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ మిడతనపల్లి విజయ్ మాట్లాడుతూ బతుకు తెలంగాణ కావాలని ప్రజలు కోరుకుంటుంటే బార్ల తెలంగాణగా మార్చారన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి దశాబ్ది ఉత్సవాలను విరమించుకుని ప్రగతి తెలంగాణ కోసం పాటుపడాలని లేదంటే త్వరలోనే అన్ని విద్యార్థి సంఘాల పిడమర్తి రవి నాయకత్వంలో ఏకతాటపైకి వచ్చి విద్యార్థి గర్జన భారీ బహిరంగ సభ నిర్వహించి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, ఓయూ జేఏసీ నాయకులు దాత్రిక స్వప్న, ఆజాద్, ఈశ్వర్ నాయక్, దేవేందర్ నాయక్, పద్మ , గిరిజన మహాశక్తి స్టేట్ ప్రెసిడెంట్ చందర్ నాయక్, మాదిగ జేఏసీ స్టేట్ సెక్రెటరీ జెస్సీ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ యాదవ్, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోహన్ నాయక్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం దశరథ నాయక్, బీఎస్ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎం.ప్రసాద్, నక్క మహేష్, గణేష్, నరేష్, కిరణ్, రేవంత్, టీబీఆర్ఎస్ అధ్యక్షులు బొమ్మెర స్టాలిన్ పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యంతో వ్యాధులు నయం

- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవికుమార్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఆయుర్వేద వైద్యంతో వ్యాధులు నయమవుతాయని కోఠి ఇసామియా బజార్ ప్రభుత్వ ఆయుర్వేద పాలి క్లినిక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవికుమార్ తెలిపారు. కొఠారీ ఇసామియా బజార్ కమిటీ హాల్‌లో గల ప్రభుత్వ ఆయుష్ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్, ఆయుర్వేద క్లినిక్‌లో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎండాకాలంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆయుర్వేద వైద్యంతో ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. ఈ మందులు తీసుకోవడం వల్ల ఇతర వ్యాధులు దరి చేరవని చెప్పారు. బీపీ, షుగర్, ఫైల్స్, కీళ్లవాతం లాంటి వ్యాధులకు మందులు అందిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ రోగులను పరీక్షించి అవసరమయ్యే వారికి మందులను ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. యోగా సెంటర్ ఉందన్నారు. ఆయుర్వేదంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రజలు ఆయుర్వేద వైద్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

నవతెలంగాణ
11
కుత్బుల్లాపూర్
గురువారం 01 జూన్ 2023

బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు శివ యాదవ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాల్టీ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివ యాదవ్‌ను బుధవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ బహదూర్ పల్లి గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. దుండగుల దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో శివ యాదవ్ త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎల్లుగారి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కొమురయ్య, సీనియర్ నాయకులు మైసిగారి వెంకటేష్, సగ్గిడి శ్రీను, పద్మారావు, శ్యామ్, సద్దాం తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సమావేశం

- చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ

నవతెలంగాణ-దుండిగల్



దుండిగల్ మున్సిపల్ పరిధి గండిమైసమ్మలోని మన్సిపల్ కార్యాలయంలో జూన్ నెల 2వ తేదీ నుంచి 22వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా దుండిగల్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీ.శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్యనారాయణ, వైస్ చైర్మెన్ పద్మా రావు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను భావితరాలు గుర్తుంచుకునేలా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్
- వేడుకలకు జిల్లా ప్రత్యేక అధికారిణిగా బోయి విజయేందిర
- కలెక్టర్, అధికారులతో ఆలయం, చెరువులు పరిశీలించిన ప్రత్యేకాధికారిణి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు భావితరాలకు ఎల్లప్పుడూ గుర్తుండిపోయేలా ఘనంగా నిర్వహించాలని ఈ విషయంలో అధికారులందరూ సమన్వయంతో వ్యవహరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలకు సంబంధించి ఏర్పాట్లలో భాగంగా బుధవారం జిల్లా ప్రత్యేక అధికారిణి బోయి విజయేందిరతో కలిసి కలెక్టర్ అమోయ్ కుమార్, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా స్థాయి అధికారులు శామీర్‌పేట్‌లోని కట్టమైసమ్మ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం శామీర్‌పేట్ చెరువు, చీర్యాల్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జిల్లా ప్రత్యేక అధికారిణి విజయేందిర బోయి, జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్లకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కీసరలోని రైతువేదికను పరిశీలించి చేపట్టాల్సిన మరిన్ని పనులకు సంబంధించి సలహాలు, సూచనలు చేశారు. ఉత్సవాల్లో రైతు దినోత్సవాన్ని , సాగునీటి దినోత్సవాన్ని, ఊరూరా చెరువుల పండగతో పాటు ఇప్పటి వరకు ఏఏ పనులు చేశారన్న వివరాలను అడిగి తెలుసుకొని మరికొన్ని సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రత్యేక అధికారిణి బోయి విజయేందిరకు వివరిస్తూ ఉత్సవాలను ఘనంగా, పకడ్బందీగా నిర్వహించడానికి అధికారులతో పలుమార్లు ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష సమావేశాలు నిర్వహించామని వారికి పూర్తి స్థాయిలో దిశా నిర్దేశం చేసినట్టు తెలిపారు. దీంతో పాటు ఆదివారం సైతం జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో మంత్రి చామకూర మల్లారెడ్డి సమక్షంలో కార్యాచరణ ఆమోదించుకోవడంతో పాటు గ్రామ, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే కార్యక్రమాలపై అవగాహన తీసుకువచ్చి సిబ్బంది విధులు కేటాయిస్తూ ఆదేశాలు సైతం జారీ చేసినట్టు చెప్పారు. అలాగే ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో సమావేశాలు సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రధానంగా క్లస్టర్ పరిధిలో, గ్రామాల్లో చేపట్టబోయే రైతు దినోత్సవం, ఊరూరా చెరువుల పండగలను ఘనంగా నిర్వహించడానికి ఇప్పటికే అధికారులను సమాయత్తం చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. దీంతో పాటు నోడల్ అధికారులు తమ శాఖ ఇచ్చే ఆదేశాలతో పాటు కార్యక్రమాల షెడ్యూల్ ప్రకారం 2014కు ముందు ప్రస్తుతం ఇప్పటి వరకు సాధించిన ప్రగతిపై నియోజకవర్గం వారీగా గ్రామ, మండలాల వారీగా నాడు నేడు పరిస్థితులను అద్దం పట్టే విధంగా అవసరమైన చోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడానికి అవసరమైన ఆదేశాలను జారీ చేసినట్టు కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు కరపత్రాలను సైతం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని లబ్దిదారుల విజయగాథలు, అభిప్రాయాలను నలుగురికి తెలిసేలా కార్యక్రమాలను రూపొందిస్తున్నామన్నారు.

జూన్ 7వ తేదీన బుధవారం "సాగునీటి దినోత్సవంలో భాగంగా సాగునీటి రంగంలో సాధించిన రికార్డు స్థాయి ప్రగతిని వివరిస్తూ ప్రతీ నియోజకవర్గంలో సభలు ఏర్పాటు చేయాలని, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే జూన్ 8న "ఊరూరా చెరువుల పండగ"నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా డప్పులు, బోనాలు, బతుకమ్మలతో కూడిన సాంస్కృతిక ప్రదర్శనలు, గోరేటి వెంకన్న రచించిన చెరువు పాటలు సహా చెరువు మీద ఇతర కవులు రచించిన పాటలను పాడుతూ మత్స్యకారుల వలల ఊరేగింపులతో ఘనంగా నిర్వహించాలని చెరువు కట్టలపై సభలు నిర్వహించాలన్నారు. చెరువు కట్టలపై సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయడానికి అన్ని రకాల ఏర్పాటు చేయాలని అందుకు ఇప్పటి నుంచి అధికారులు ముందస్తు సన్నాహాలు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ అధికారిణి పద్మజారాణి, ఆర్డీవో రవి, ఇరిగేషన్ డీఈ సురేష్, జిల్లా వ్యవసాయాధికారిణి రేఖా మేరీ, ఉద్యాన శాఖ అధికారి నీరజ గాంధీ ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెడిసిటీ మెడికల్ కాలేజీ గుర్తింపు రద్దు

- ఎన్ఎంసీ నిర్ణయాన్ని స్వాగతించిన ఎస్ఎఫ్ఐ
- మౌలిక సదుపాయాల్లేని కాలేజీలపై విచారణ జరపాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-సిటీబ్యూరో / మేడ్చల్

మెడిసిటీ(మెడిసిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) మెడికల్ కాలేజీ గుర్తింపును నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసీ) రద్దు చేసింది. మేడ్చల్ మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలోని మెడిసిటీ మెడికల్ కళాశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేవని కళాశాల గుర్తిపును రద్దు చేయడం మంచి విషయమని అన్నారు. ఈ కళాశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేవని ఎన్ఎంసీ ఈ నిర్ణయం తీసుకుంది. ఎన్ఎంసీ తీసుకున్న నిర్ణయాన్ని ఎస్ఎఫ్ఐ స్వాగతించింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. నిబంధనల మేరకు అధ్యాపకులు, కనీస మౌలిక సదుపాయాలు లేకుండా రాష్ట్రంలో వందలాది మెడికల్ కాలేజీలు ఉన్నాయని, వాటిపైన విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎన్ఎంసీని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. అదేవిధంగా మెడికల్ కాలేజీల యజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, పేద బడుగు, బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు మెడికల్ విద్య అందుకోవాలంటే లక్షల్లో చెల్లించాల్సి పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఫీజుల విషయంలోనూ నేషనల్ మెడికల్ కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కనీస మౌలిక సదుపాయాల లేని మెడికల్ కాలేజీలపై చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని ఎస్ఎఫ్ఐ తరపున ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రగతి యాత్రలో భాగంగా 73వ రోజు ఎమ్మెల్యే పర్యటన

- ఎమ్మెల్యే కేపి వివేకనంద్

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాల్టీ పరిధిలోని బహదూర్ పల్లి ఇందిరమ్మ కాలనీలో 'ప్రగతి యాత్ర'లో భాగంగా 73వ రోజు బుధవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా పూర్తి చేసిన రోడ్లు తదితర అభివృద్ధి పనులు పరిశీలించారు. అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో లేదో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాగా మిగిలి ఉన్న మంచినీటి కనెక్షన్ల సమస్యను, అధిక కరెంటు బిల్లు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కమిషనర్ సత్యనారాయణ, సీఐ రామకృష్ణ, ఏఈ ప్రవీణ్, కౌన్సిలర్ ఎల్లుగారి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కొమురయ్య సీనియర్ నాయకులు మైసిగారి వెంకటేష్, సగ్గిడి శ్రీను, పద్మారావు, శ్యామ్, సద్దాం, పాల్గొన్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి



- కూకట్‌పల్లి కమిషనర్ వి.మమత

నవతెలంగాణ, కేపీహెచ్‌బీ

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని కూకట్ పల్లి జోనల్ కమిషనర్ వి మమత అన్నారు. బుధవారం జోనల్ కమిషనర్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని డిపార్ట్మెంట్ల అధికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలకు సంబంధించి జూన్ 2 నుండి 22 వరకు అన్ని డిపార్ట్మెంట్లు, కార్పొరేటర్లతో పాటు, కలెక్టర్ , డీసీ , స్పెషల్ ఆఫీసర్, ఏసీ నిర్దేశించిన విధంగా కార్యక్రమాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మల్లయ్య, ఏసీపీ చంద్రశేఖర్, ఎమ్మార్వో లు, వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్, ఇరిగేషన్, వెల్ఫేర్ డిపార్ట్మెంట్, తదితరులు పాల్గొన్నారు

గోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తుడుం గణేష్



నవతెలంగాణ-మేడ్చల్

సీఎంఆర్ హాస్పిటల్ చైర్మెన్ చామకూర గోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా మేడ్చల్ మున్సిపాల్టీ 4వ వార్డు కౌన్సిలర్ తుడుం గణేష్ బుధవారం మల్లారెడ్డి కళాశాల ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలసి కేక్ కట్ చేయించి శాలువా కప్పి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తుడం గణేష్ మాట్లాడుతూ సీఎంఆర్ ఆస్పత్రి ద్వార పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తూ సేవా మార్గంలో ముందుకు సాగుతున్న గోపాల్ రెడ్డి నిండు నూరేండ్లు ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. పేదోడికి మంచి వైద్యం అందించాలనే సంకల్పంతో పని చేస్తున్న గోపాల్ రెడ్డి కృషి అమోఘమని కొనియాడారు. పేద ప్రజలకు మరింత సేవ చేసేలా భగవంతుడు గోపాల్ రెడ్డికి శక్తిని ఇవ్వాలని కోరుకుంటున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ హాస్పిటల్ డైరెక్టర్ అలీ,డీన్ శ్రీనివాస్ ఆచార్య,ఫ్లోర్ మేనేజర్ ప్రసాద్,విష్ణువర్ధన్ రెడ్డి,పిఆర్‌ఓ దుర్గ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని అయోధ్యనగర్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ గోపయ్య స్వామి సమేత లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవానికి ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించిన రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే. ఏం. ప్రతాప్,ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు , అచ్చిబాబు, శరభయ్య, సుభాష్ నగర్ ఫేస్ – 1 సంక్షేమ సంఘం అధ్యక్షులు బిజిలి కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు గౌరీ శంకర్, రాము , కామేశ్వరరావు , మచ్చ శివ గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బాలాజీనగర్ డివిజన్ కమిటీ ఎన్నిక

- పీపీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం

నవతెలంగాణ-బాలానగర్ / కేపీహెచ్‌బీ



బాలాజీనగర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీని ఎన్నుకున్నారు. బుధవారం డివిజన్ అధ్యక్షులు చౌదరి క్రిష్టా రాజ్ పుత్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ డివిజన్ ప్రగతి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు తూము వేణు, బషీర్ భాయ్, అక్బర్ పటేల్ లు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. బాలాజీ నగర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్లుగా ప్రకాష్ ముదిరాజ్, మైసయ్య, యాహియా ఖాన్, ఉదయ్ కుమార్ లను, జనరల్ సెక్రెటరీలుగా నర్సింహా చారి, మొహమ్మద్ అక్బర్, శ్రీకాంత్ ముదిరాజ్, బాలరాజు, అరుణ్, శివకుమార్ లను, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా రాము, నరేష్, కిషన్, పోతన్న, లక్ష్మణ్ గుప్తా, బెన్సర్, ఎండీ జహంగీర్ లను, సెక్రెటరీలుగా శివ గౌడ్, శంకర్ కుమార్, పవన్ కుమార్, సాయి కుమార్, లక్ష్మణ్ లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ ఆలయ నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధిలో ఎల్లవేళలా ముందుంటానని పేర్కొన్నారు. డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, వెంకటస్వామి, రాజ్ కుమార్ ,ప్రభాకర్ , మన్నన్,విష్ణువర్ధన్ రెడ్డి, శేఖర్ ఆలయ కమిటీ సభ్యులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయానికి శంకుస్థాపన



జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని సిల్వర్ స్ప్రింగ్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ చేశారు. కాలనీవాసులు రాజేష్ , నవీన్ గౌత, బోస్ బాబు , బుచ్చిబాబు , రాజేంద్ర , శంకర్ రావు, శంకర్ రెడ్డి నాయకులు వేణు , నదీమ్ రాయ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న భరత్ సింహారెడ్డి

జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని సిల్వర్ స్ప్రింగ్ అపార్ట్మెంట్ సభ్యులు నూతనంగా నిర్మిస్తున్న



పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో సిల్వర్ స్ప్రింగ్ అపార్ట్మెంట్ ఉమ్మడి అధ్య క్షులు రాజేష్, నవీన్, బోస్ బాబు, బుచ్చిబాబు, రాజేంద్ర , శంకర్ రావు, శంకర్ రెడ్డి, కృష్ణ, ప్రతాప్, సాయిలు పాల్గొన్నారు.

ఆర్టీఏ సర్వర్ డౌన్!

- రాష్ట్రవ్యాప్తంగా వాహన రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు బ్రేక్
- బుధవారం నాటి స్లాట్స్ నేటికి బదిలీ
- ఈవీ, ట్రాన్స్‌పోర్టు వెహికల్‌తో పాటు మిగతా సర్వీసులు యథాతథం
- ఇబ్బంది పడిన వాహనదారులు
- హార్డ్‌వేర్ సమస్యలే కారణమని ఆర్టీఏ వర్గాల వెల్లడి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రవాణాశాఖలో మరోసారి సర్వర్ డౌన్ కావడంతో బుధవారం పౌర సేవలు పూర్తిగా స్తంభించాయి. సర్వర్‌లో తలెత్తిన సాంకేతిక(హార్డ్‌వేర్) సమస్య కారణంగా ఉదయం నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీఏ కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఆర్టీఏ వెబ్‌సైట్‌లో పాత, కొత్త వాహనాల వివరాలు కనిపించలేదు. దీంతో రాష్ట్రంలోని అన్ని ఆర్టీఏ ఆఫీసుల్లో వాహన రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు సంబంధించిన సేవలకు అంతరాయం ఏర్పడింది. ఈ సమస్య కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు రెండు వేల నూతన వాహన రిజిస్ట్రేషన్లకు బ్రేక్ పడింది. ఈవీ, ట్రాన్స్‌పోర్టు వాహనాల రిజిస్ట్రేషన్, ఎల్ఎల్ఆర్, డ్రైవింగ్ లైసెన్స్ జారీ, తదితర మిగతా సేవలు యథావిధిగా కొనసాగాయని సంబంధిత అధికారులు చెప్పారు. బుధవారం ఉదయం ఉన్నట్టుండి సర్వర్లు డౌన్ కావడంపై ఆర్టీఏ అధికారులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకుని ఆ వెంటనే చర్యలకు ఉపక్రమించారు. సాంకేతిక నిపుణుల సాయంతో సమస్యను పరిష్కరించారు. మధ్యాహ్నం 2గంటల తర్వాత తిరిగి సేవలను అందుబాటులోకి తెచ్చారు. అప్పటికే ఆర్టీఏ కార్యాలయాల్లో వేచిచూస్తున్న వారికి సాయంత్రం అయిదు గంటల వరకు సేవలందించారు. మిగతా వారికి గురువారానికి అవకాశం కల్పించినట్టు రవాణాశాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

సర్వర్‌లో సాంకేతిక సమస్య..


రవాణాశాఖ ఆన్‌లైన్ సేవల కోసం ఉపయోగించే సర్వర్‌లో తరుచుగా సమస్యలు తలెత్తుతున్నాయి. గతంలోనూ అనేకసార్లు సర్వర్‌లో సమస్య కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీఏ సేవలను నిలిచిపోయిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి హార్డ్‌వేర్ సమస్య కారణంగా సర్వర్‌లో ఇబ్బందులు తలెత్తడంతో ఒక్కసారిగా సేవలు నిలిచిపోయాయి. అయితే ఈసారి కేవలం వాహన రిజిస్ట్రేషన్లకు సంబంధించిన ప్రక్రియ వరకు మాత్రమే అంతరాయం ఏర్పడిందని, మిగతా సేవలు యథావిధిగా కొనసాగాయని ఆర్టీఏ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఆ సమస్యను కూడా మధ్యాహ్నం 2గంటల లోపే పరిష్కరించడంతో పాటు సాయంత్రం 5గంటల వరకు సేవలు అందించామని తెలిపారు. గురువారం నుంచి యథాతథంగా సేవలు అందుతాయని, బుధవారం రోజుకు స్లాట్ బుక్ చేసుకున్న వారికి గురువారం యథావిధిగా సేవలు అందిస్తామని తెలిపారు.

ప్రగతి నగర్‌లో సీఐటీయు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

సీఐటీయు ఆవిర్భవించి 53 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం జెండా ఆవిష్కరణల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బాచుపల్లి మండలం ప్రగతి నగర్ అలీప్ ఇండస్ట్రియల్ ఏరియా ఇంద్రానగర్లలో జెండా ఆవిష్కరించారు. మేడ్చల్ జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ మండల కన్వీనర్ బాలపీరు మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని ఐక్యం చేయడం కోసం 1970 మే 30వ తేదీన సీఐటీయు ఆవిర్భవించింది అన్నారు. కార్మికవర్గ వ్యతిరేక విధానాలు తెస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అంగన్వాడీ ,ఆశ, మధ్యాహ్నం భోజనం తదితర స్కీముల్లో పనిచేసే కార్మికులను కార్మికులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనాలు ఇవ్వాలని తీర్మానాలు చేసినా 2014 నుండి అధికారంలో ఉన్న బీజేపీ ధరలు విపరీతంగా పెంచిందన్నారు. కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను నేషనల్ మానిటైజేషన్ పేరుతో ఆరు లక్షల కోట్లకు తెగ నమ్మేందుకు సిద్ధమైందని మండిపడ్డారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలు, కార్మికులు తిరుగుబాటు చేయకుండా మతోన్మాదాన్ని, పెంచి పోషిస్తున్నదని మైనార్టీల పైన, దళితు లపైన, దాడులు దౌర్జన్యాలు చేస్తుందని, భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చాలని ఉన్మాదుపు చర్యలు చేపడుతున్నదన్నారు. భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి 3000 సంవత్సరాల నాటి మనుధర్మ శాస్త్రాన్ని ప్రాచీన భారత రాజ్యాంగం అని ముందుకు తెచ్చేందుకు సిద్ధమైందని విమర్శించారు. హిందూ ఉన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయాలు చేయాలని మతాన్ని రాజకీయాలతో ముడివేసి అధికారం కోసం తాపత్రయ పడుతుందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా పోరాడాలని బీజేపీ కార్పొరేట్ విధానాలు, మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇండస్ట్రియల్ ఏరియా నాయకులు మాణిక్యం, ప్రవీణ్, యాద గిరి, అసంఘ టితరంగా సీఐటీయు నాయకులు కార్యకర్తలు శ్రీను మాన య్య విశ్వనాథ్, కిరణ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి నియోజకవర్గం ఏ బ్లాక్ ఎస్సీ సెల్ కన్వీనర్ గా ఇటీవల నియమితులైన చింతల ప్రకాష్ బుధవారం మర్యాదపూర్వకంగా పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగంను వారి కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించారు. అధిష్టానం ఆదేశాల మేరకు అధికార పార్టీ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేయాలని సూచిస్తూ ఈ మేరకు ప్రకాష్ కు సత్యం శ్రీరంగం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చెల్ మల్కాజ్ గిరి జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ ఏర్పుల ముఖేందర్, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ క్రిష్టా రాజ్ పుత్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-బాలానగర్



సేవలో సీఎం కేసీఆర్ నాకు స్ఫూర్తి...

- నియోజకవర్గ ప్రజల తలలో నాలుకలా ఉంటూ • విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యంగా ముందుకు
- కుటుంబ పెద్దలా 'ఉద్దీపన' భరోసా • నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే లక్ష్యం
- పేదలకోసం విస్తృత సేవా కార్యక్రమాలు • అంతర్జాతీయ కరోనా వారియర్ అవార్డుతో సత్కారం
- నవతెలంగాణతో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం



'కష్టాల్లో ఉన్న పేదలకు అందుబాటులో ఉంటూ వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలి' అని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన మాటలే తన సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి అంటారు నకిరేకల్ మాజీ శాసన సభ్యులు, ఉద్దీపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు వేముల వీరేశం. ప్రకృతి వైపరీత్యాలు అతలాకుతలం చేసినా, కరోనా విపత్తు లాంటి మహమ్మారి కకావికలం చేసినా ప్రజల్లో ధైర్యాన్ని నింపే వైద్యుడిగా మారాడా వీరేశం. కేసీఆర్ లక్ష్యాన్ని సాధించేందుకు కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మనోధైర్యాన్ని కల్పిస్తూ సేవ చేశారు. లక్షలాది మంది మనసుల్లో చెరగని ముద్ర వేశారు. ఆ సేవలకు గుర్తింపుగా అంతర్జాతీయ కరోనా వారియర్ అవార్డుతో సత్కరించారు. పదవి ఉన్నా లేకున్నా జనం గుండెల్లో కుర్చీ వేసుకు కూర్చున్న చక్రవర్తి వేముల వీరేశం. 'అన్నా...!' అని పిలిస్తే పలికే మనస్సు మారాజు. మోముపై ఎప్పటికీ చెరగని చిరునవ్వుతో ఎవరినైనా 'తమ్మీ ఎట్లున్నవ్?' అంటూ ఆప్యాయంగా పలకరిస్తాడు. పదవితో పని లేకుండానే నియోజకవర్గంలోని ప్రజలందరి మస్తిష్కాల్లో వీరేశన్నగా ఎన్నటికీ చెరగని ముద్రవేసుకున్నారు. సమాజంలోని అసమానతలను విద్య ద్వారానే కూకటి వేళ్లతో సహా పెకలించి రూపుమాపగలమని బలంగా నమ్మి 'ఉద్దీపన ఫౌండేషన్'ను స్థాపించి సామాజిక సంస్కర్తగా మారారు. కష్టపడి పనిచేసి అనుకున్నది సాధించాలను కోవడంలో పట్టువదలని విక్రమార్కుడిలా ఉంటాడు. వేలాది మంది విద్యార్థులకు, నిరుద్యోగులకు, గృహిణులకు ఉద్దీపన ద్వారా ఉపాధి కల్పించి వారి జీవితాలకు కల్పతరువుగా మారారు. బతికితే శత్రువుకూడా పొగడాలి.. చనిపోతే శత్రువు కూడా కన్నీరు పెట్టుకోవాలి అనే ధర్మ సిద్ధాంతం ఆయనది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయమైన బంగారు తెలంగాణ నిర్మాణంలో తన వంతుగా కృషి చేస్తూ ప్రజా సేవలో ఫరిడవిల్లుతున్నారు. రాజకీయాలంటే అందివచ్చిన అవకాశాలను వినియోగించుకుని తరతరాలకు సరిపడా డబ్బులు, ఆస్తులు సంపాధించడం కాదనీ, నిస్వార్థంతో సేవచేసి ప్రజల మనసులో ఎన్నటికీ చెరిగిపోని సుస్థిరస్థానం సంపాధించుకున్నారు. ఆయనే 'ఉద్దీపన ఫౌండేషన్' వ్యవస్థాపకులు, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం. ఆయన 'నవతెలంగాణ' తో ముఖాముఖిగా ముచ్చటించారు.

(ఎండి.సాదత్అలి-నార్కట్‌పల్లి)



నవతెలంగాణ : మీ కుటుంబ నేపథ్యం గురించి వివరించండి.

వేముల వీరేశం : నాది ప్రస్తుత తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలంలోని ఊట్కూరు గ్రామం. మాది మధ్య తరగతి రైతు కుటుంబం. నలుగురు అన్నదమ్ములం,ఒక అక్క.తల్లిదండ్రులు కొండయ్య, మల్లమ్మ, భార్య వేముల పుష్ప, కుమారుడు వేముల విపుల్‌కుమార్, కుమార్తె వినూత్న. విపుల్ కుమార్ బిటెక్, వినూత్న ఇంటర్ చదువుతుంది. మాది ఆదర్శ వివాహం. 2001 జులై 1న పార్టీ ఆధ్వర్యంలో జరిగింది.

విద్యాభ్యాసం ఎక్కడ కొనసాగింది...?

ఒకటి నుండి ఐదో తరగతి వరకు ఊట్కూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకున్నా. ఆరో తరగతి నుండి 10వ తరగతి వరకు మాదారంకలాన్ జెడ్పీహెచ్ఎస్‌లో చదువుకున్నా. ఇంటర్మీడియేట్ నకిరేకల్‌లో చదువుతూ పీడీఎస్‌యూ విద్యార్థి సంఘంలో పనిచేశాను.అనంతరం అజ్ఞాత వాసానికి వెళ్ళి అరెస్ట్ అయ్యాను. బెయిల్ మీద విడుదలై 2010లో టిఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే అయిన తర్వాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దూర విద్య ద్వారా డిగ్రీ, పీజీ పూర్తి చేశా.

నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా సాధించిన విజయాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తెలపండి..?

తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా కేసీఆర్ నేతృత్వంలో 2009 నుండి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాల్లో క్రియాశీలకంగా పాల్గన్నాను. రాష్ట్ర సాధన అనంతరం 2014లో జరిగిన ఎన్నికల్లో కేసీఆర్ తనకు టీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. కనీసం ఒక్క ఓటుతోనైనా గెలిచి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రత్యేకస్థానంలో ఉండేలా చేయాలనే లక్ష్యంతో పోటీ చేసి విజయం సాధించాను. తదనంతరం తన సంకల్పబలంతో సీఎం కేసీఆర్, జిల్లా మంత్రి ఇతర మంత్రుల సహకారంతో రూ.2800 కోట్లతో నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలను అమలు చేసి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యాను. నకిరేకల్ పట్టణకేంద్రంలో రైతుల చిరకాల వాంఛ అయిన నిమ్మమార్కెట్‌ను నిర్మించి తెలంగాణలోనే నకిరేకల్‌కు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. తద్వారా ఈ ప్రాంత రైతుల మనస్సులను గెలిచా. 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం నియోజకవర్గ కేంద్రంలో లేకపోవడం వెలితిగా అనిపించింది. దీంతో అన్నిహంగులతో జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మించాము. ఉన్నత పాఠశాలల్లో మౌలిక సదుపాయాల లోటు, సంపూర్ణంగా తరగతి గదులు లేకపోవడం గమనించా. పూర్తి స్థాయిలో నూతన భవనాన్ని నిర్మించి ఉన్నత విద్యను బలోపేతం చేశా. ప్రతి ఒక్కరూ కూడా ఈ పాఠశాలలో చదవాలనే కుతూహలం కలిగే విధంగా తీర్చిదిద్దా. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేశాను.నకిరేకల్‌లో ఎస్సీ కమ్యూనిటి హాల్,మినీ ట్యాంక్‌బండ్ పనులు పూర్తి చేశాను. రామన్నపేట,చిట్యాల కట్టంగూర్, కేతెపల్లి మండలాల్లో మార్కెటింగ్ గోదాములను ఏర్పాటు చేశాను. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్ల నిర్మాణంలో ఎక్కడ కూడా వెనకడుగు వేయకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడం, ఆయన నిధులు మంజూరు చేయడం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేశాం.

సాగునీటి రంగంలో ఏం కృషి చేశారు?

సీఎం కేసీఆర్ జిల్లా మంత్రి, ఇతర మంత్రుల సహకారంతో సంక్షేమం అభివృద్ధి ఈ రెండింటి కోసం దాదాపు 2800 కోట్ల రూపాయలు నియోజకవర్గం వ్యాప్తంగా ఖర్చు చేశాను. తన కాలంలో మూసీ ప్రక్షాళనలో భాగంగా ఈ నియోజకవర్గ ప్రాంత రైతులకు సాగునీరందించాలనే లక్ష్యంతో అనాదిగా ఉన్న తూములు, తుప్పు పట్టిన గేట్ల స్థానంలో రూ.18 కోట్ల రూపాయలతో కొత్తగేట్లను బిగింపజేశాను. శిథిలావస్థలోఉన్న చెరువు కట్టలను, కాల్వలను పటిష్ట పరిచేలా చర్యలు తీసుకున్నాను. కాల్వ చివరి రైతులకుకూడా నీరందేలా కృషి చేశాను.నార్కట్‌పల్లి, చిట్యాల, రామన్నపేట, కట్టంగూర్, నకిరేకల్, శాలిగౌరారం మండలాలకు ఉపయోగపడే బ్రాహ్మణవెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు సంబంధిత మంత్రిత్వ శాఖ ద్వారా నిధులు మంజూరు చేయించాను. పనులు వేగవంతం చేసేందుకు కృషి చేశాను. ధర్మారెడ్డి కాలువ, పిలాయిపల్లి కాలువ, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి హరీష్‌రావు సహకరించి నిధులు కేటాయించగా అప్పుడే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.నిర్మాణానికి నిధులు, ప్రభుత్వ పథకాలైన మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలను సమర్థవంతంగా నియోజకవర్గంలో పూర్తి చేయించాను.

ఎమ్మెల్యేగా ఉన్నపుడు నిధులు మంజూరైనా మిగిలిపోయిన పనులు ఏమిటి?

ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నిధులు మంజూరై మిగిలినవి పిలాయిపల్లి ధర్మారెడ్డికాలువ, ఎర్రకాలువ పనులు, చెక్ డ్యాంలు, మూసీ కాలువ ఆధునీకరణ, అయిటి పాముల లిఫ్టు, రైతు వేదికలు, తహశీల్దార్‌కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాలు, డిగ్రీ కాలేజీ మంజూరు కోసం మంత్రుల ద్వారా ఇచ్చిన హామీలు పూర్తి చేయలేకపోయాను. 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, కట్టంగూర్, కేతేపల్లి, రామన్నపేట, నార్కట్‌పల్లి జాతీయ రహదారి వెంబడి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, సర్వీసు రోడ్లు, అండర్‌పాస్‌లు, మార్కెట్ సబ్ యార్డులు, నార్కెట్‌పల్లి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరైంది కానీ ప్రారంభం కాలేదు.నార్కట్‌పల్లి పెద్దచెర్వులో మినీ ట్యాంక్‌బండ్ నిర్మించాల్సి ఉండే.



ఉద్దీపన ఫౌండేషన్ ఏర్పాటు ముఖ్య ఉద్దేశం ఏంటి...?

ఉద్దీపన ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం. అలాగే ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం ఉన్న ఆంగ్లభాషను బడుగు, బలహీనవర్గాల ప్రతిగడపకూ చేర్చడం. ఈ లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలలో ఎల్‌కేజీ, యూకేజీ నుంచి ఆంగ్లమాధ్యమాన్ని నియోజకవర్గంలోని 6 మండలాల్లో ప్రొఫెసర్ కె.ఎస్.ఆనందం సార్ నేతృత్వంలో పనిచేశారు.నియోజక వర్గంలోని 110 గ్రామాలకు విస్తరించింది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తెలుగుతో పాటు ఆంగ్లవిద్యలో ప్రావీణ్యం సాధించే దిశగా విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలను, నోట్‌బుక్స్‌ను సమకూర్చడంతో పాటు ఆయా పాఠశాలలో బోధన కోసం విద్యావాలంటీర్లను నియమిస్తున్నాము. వాలంటీర్లకు కావాల్సిన శిక్షణను ఇప్పించాం. తద్వారా 120 మంది విద్యావాలంటీర్లను కేరళకు చెందిన ఇంగ్లీష్ సీనియర్ ప్రొఫెసర్ కెఎస్.ఆనందం సార్ నేతృత్వంలో వారు పనిచేశారు. విద్యయొక్క ప్రాధాన్యతను గుర్తించడానికి ప్రధానంగా నేను బాల్యం లోనే బాలసంఘానికి అధ్యక్షునిగా



పనిచేశా. విద్యార్థిదశలో విద్యార్థి నాయకునిగా విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేశా. ఏడో తరగతిలో హాస్టల్‌లో చదువుతున్న కాలంలో సమస్యల పరిష్కారం కోసం తోటి విద్యార్థులను తీసుకుని మాదారంకలాన్ నుండి నకిరేకల్‌కు రాత్రి 10 గంటల వరకు పాదయాత్ర చేశా. నకిరేకల్‌లో రాత్రి బస చేసి ఉదయాన్నే సమస్య గురించి ఆర్డీఓకు వివరించాను. దీంతో సమస్య పరిష్కారించారు. ఆ పోరాట పటిమతోనే బడుగు, బలహీన వర్గాల్లో వెలుగులు నింపాలంటే కేవలం విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తెస్తేనే సాధ్యమవుతుందని ప్రగతి శీల భావాలు కలిగిన పీడీఎస్‌యూ విద్యార్థిసంఘం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశా. ఆ సంఘంలో నేర్చుకున్న పాఠాలే ఉద్దీపన ఫౌండేషన్ ఏర్పాటుకు మూలస్తంభాల య్యాయి. ఉద్దీపన ఆలోచనా విధానానికి అనుగుణంగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'మన ఊరు-మన బడి' కార్యక్రమానికి ప్రేరణ అని చెప్పవచ్చు.

ఉద్దీపన ద్వారా సాధించిన విజయాలు ఏంటి..?

ఉద్దీపన ఫౌండేషన్ ముఖ్య లక్ష్యం విద్య, వైద్యం, ఉపాధి. ఆ క్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెట్టడం ద్వారా ప్రయివేట్ విద్యాసంస్థలకు వెళ్లే విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లి ఆంగ్లమాధ్యమాన్ని నేర్చుకునే బాధ తప్పింది. పేద, బడుగు, బలహీనవర్గాల చిన్నారులు ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే ఆంగ్ల విద్య అందుబాటులోకి రావడంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమయ్యాయి. గణనీయంగా విద్యార్థుల సంఖ్య పెరిగింది. విద్యార్థుల డ్రాపౌట్స్ తగ్గిపోయింది. నియోజకవర్గంలో 50 ప్రభుత్వ పాఠశాలలను వందశాతం బలోపేతం చేశాము. మూతబడిన మూడు పాఠశాలలను రీఓపెన్ చేసి విద్యను అందుబాటులోకి తెచ్చాం. ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో 10 జీపీఏ సాధించే విధంగా ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చిన నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులను నియమించాము. ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి 100 శాతం ఫలితాలు సాధించాము. ఐఐఐటీ బాసరలో సీట్లు సాధించడం మాకు గర్వకారణం. ఉద్దీపన ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగులు పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న వారికి తమ వంతు సహకారంగా స్టడీ మెటీరియల్ అందిచాము. నిపుణులచే శిక్షణ ఇప్పించాము.ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్నభోజన ఏజెన్సీ వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించి భోజన ఏర్పాటులో తీసుకోవాల్సిన మెళకువలు, పాటించాల్సిన జాగ్రత్తలను నేర్పాము. అప్రాన్‌లు, గ్లౌజులు అందించాం. సమభావన సంఘాల మహిళలకు స్వయం ఉపాధికల్పించే విధంగా పారిశుధ్యంపై అవగాహన కల్పించాం. గ్రామీణ ప్రాంతాల్లో స్వయంగా ఇంటి వద్దనే సర్ఫ్, చేతులు శుభ్రం చేసుకునేందుకు ఉపయోగించే ద్రావణం, ఇంటిని శుభ్రం చేసే ఫినాయిల్ తయారీ విధానాన్ని నేర్పించి ప్రతిపాఠశాలలో విద్యార్థులు పరిశుభ్రతను పాటిస్తూ వినియోగించే విధంగా నిపుణుల సహకారంతో శిక్షణ ఇప్పించాం. తద్వారా వారికి ఉపాధికల్పించాం.

విపత్కాలంలో ఆపద్బాంధవుడిలా..!

ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా తన నియోజకవర్గ ప్రజలను తన ప్రాణాలను అడ్డు పెట్టి కంటికి రెప్పలా కాపాడుకుంటానని 2009లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తనను పార్టీ ప్రజాప్రతినిధిగా నియమించిన నాడే నిర్ణయించుకున్నాను. నాటి నుండి అదే ఉక్కు సంకల్పంతో నేటి వరకూ పేద ప్రజల పక్షాన నిలబడి వారి కోసం పనిచేస్తున్నాను. నియోజకవర్గ ప్రజలే నా కుటుంబ సభ్యులుగా సంకల్పించా. ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న కరోనా వైరస్ నకిరేకల్ నియోజకవర్గ ప్రజల దరి చేరొద్దనే ఉద్దేశంతో ప్రతి పౌరునికి ఆయూష్ మంత్రిత్వశాఖ వారిచే తయారు చేయబడిన ఆయుర్వేద మందును వైద్య నిపుణుల సహకారంతో ఇమ్యూనిటీని పెంచే మాత్రలను పంపిణీ చేశాం. ఇమ్యూనిటీ పెంచే కషాయ వితరణ కేంద్రాలను నియోజకవర్గ వ్యాప్తంగా 10 కేంద్రాలను ఏర్పాటు చేసి సుమారు 5లక్షల మందికి రెండునెలల పాటు 11 రకాల మందులను ఉచితంగా పంపిణీ చేశాం. కరోనా మొదటిదశలో వైరస్ సోకకుండా చేసిన ప్రయత్నాల్లో ప్రగతి సాధించినప్పటికీ నియోజకవర్గంలో కరోనా వైరస్ విజృంభించింది. కరోనా కట్టడి కోసం తల్లడిల్లిపోయా. కరోనా భయకరమైన వైరస్‌గా విజృంభిస్తున్న తరుణంలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతుండడాన్ని గమనించా. వైరస్ సోకి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా హోం ఐసోలేషన్‌లో ఉంటూ నివారణా చర్యలు తీసుకుంటున్న 3500 మందిని ప్రత్యక్షంగా కలిసి మనోధైర్యం కల్పించాను. మరో 1500 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారన్న విషయం తెలిసి ఆసుపత్రులకే వెళ్లి వారికి ధైర్యం చెప్పాను. నియోజకవర్గ వ్యాప్తంగా 7500 మందికి బలవర్ధకమైన ఆహారపదార్థాలు, రోగనిరోధకశక్తిని పెంచే మందులను కిట్ రూపంలో అందజేశాను. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఫోన్‌ఇన్ కార్యక్రమంలో వీడియోకాల్స్ ద్వారా బాధితులతో మాట్లాడడం, వైద్యులతో మాట్లాడించడం వారిలో మనోధైర్యం నింపేందుకు కృషి చేశా. ప్రతి మనిషికి భయాన్ని దూరం చేసి ఆత్మస్థైర్యాన్ని కల్పించడమే లక్ష్యంగా



పనిచేశా. మొత్తంగా 8వేల మంది కరోనా బాధితులకు సేవలందించా. ఈ క్రమంలో నాకు కరోనా ప్రబలినా, నా తోటి కార్యకర్తలకు ప్రబలినా ఈ సంకల్పాన్ని ఆపొద్దనే ఉద్దేశ్యంతో మనోధైర్యాన్ని పెంచుతూ ముందుకే సాగాము.

ప్రాణాలను పణంగాపెట్టి గౌరవ ప్రదంగా అంతిమ మజిలీ..!

కరోనా వైరస్ ప్రబలి మృతి చెందిన వ్యక్తులను స్వంత కుటుంబ సభ్యులే తాకడానికి భయపడుతున్న తరుణంలో నియోజక వర్గంలో ఉన్న మా ఆప్తులు, మిత్రులు, ప్రజలు చనిపోవడం నన్ను తీవ్రంగా కలచివేసింది. కానీ కరోనా సమయంలో మనిషి చనిపోతే అందరూ ఉండికూడా అనాథ శవాల మాదిరిగా పారేస్తున్న పరిస్థితులు చూసి మనసు చలించి పోయింది. కన్న వారు, కట్టుకున్న వారు కూడా మృతదేహం దగ్గరకు రాని పరిస్థితు ల్లో దిక్కులేని వారిలా పడేస్తున్న తీరు చూసి మనసు కకావికలమైంది. కరోనా వైరస్‌తో చనిపో యిన వారు అనాథ శవాలుగా మిగిలిపోవద్దని ఒక జంతువు చనిపోతే పారేసినట్టు కాకుండా అంత్యక్రియలు అనేది గౌరవ ప్రదంగా జరగాల్సిన కార్యక్రమం అని భావించాను. 40, 50 ఏండ్లు సహజీవనం చేసి మృతి చెందిన కుటుంబ సభ్యులు కూడా వైరస్ సోకుతుందన్న భయంతో దగ్గరకు వెళ్లేందుకు భయపడుతున్న తరుణం అది. అలాంటి పరిస్థితుల్లో ఆ కుటుంబానికి అండగా ఉండాలనే ఆలోచనతో ఆ కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ చనిపోయిన ఆప్తమిత్రులకు గౌరవప్రదంగా అంత్యక్రియలు చేసేందుకు తాను ముందడుగువేశా. చనిపోయిన వ్యక్తికి పిడికిలి మట్టి వేయడమో...చితిలో కట్టెను పేర్చడమో చేసే విధంగా మనోధైర్యం కల్పించాలనే ఆలోచ నతోనే అంత్యక్రియల్లో పాల్గనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టా.. అలా మొదటి దశలో 146 మందికి, రెండవ దశలో 65 మందికి మొత్తం 211 మృతదేహాలకు తాను ప్రత్యక్షంగా దహనసంస్కారాలు చేయడంలో పాల్గన్నా. రెండువిడతల్లో మరో 35 మందికి మా సహచర కార్యకర్తలు దహన సంస్కారాల్లో పాలుపంచుకున్నారు.

మాజీ ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో మీతో కలిసి పనిచేస్తున్న కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు ఇబ్బందులు రావడం లేదా?

కష్టాలను, ఇబ్బందులను ఇష్టంగా స్వీకరించి నిలబడి రాజకీయాల నుండి ప్రయాణం మొదలు పెట్టాను. కాబట్టి ప్రజల కోసం నిలబడ్డప్పుడు రాజకీయ నాయకుడిగా జీవితంలో ఎన్నోఆటుపోట్లు వస్తుంటాయి. అలాంటి సమయంలోనే ప్రజల మధ్య ధైర్యంగా ఉండాలనే స్ఫూర్తిని ఉద్యమంలో ఊహతెలిసినప్పటి నుండే నేర్చుకున్న వాడిని. ఇబ్బందుల గురించి ఆలోచించను. మా కార్యకర్తలూ ఏనాడూ ఆలోచించరు. కొట్లాడి నిలవడమే మాకు తెలిసిన నీతి.

రాబోయే కాలంలో మీ రాజకీయ భవిష్యత్తు ఎలా ఉండబోతోంది?

టీఆర్ఎస్ పార్టీలో వేముల వీరేశం యొక్క భూత, భవిష్యత్ కాలాన్ని నిర్ణయించింది, నిర్ణయించేది రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆరే. కేసీఆర్ నేతృత్వంలో పని చేస్తున్నాను. జనం కోసం అలనాడు ప్రాణ త్యాగానికి సిద్ధమై వనంలో 8 సంవత్సరాల అజ్ఞాత జీవితాన్ని గడిపాను. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చేంత అవసరం లేకపోయినా, నీతి, నిజాయితీతో పనిచేస్తున్నాను. చిత్తశుద్ధి, నిజాయితీ ముందు ప్రాణ భయమనేది కనిపించడంలేదు. కరోనా మహమ్మారి విజృంభించిన సందర్భంలోనే ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం పని చేశాను. ఇలాంటి ఉపద్రవాలు ఎన్ని వచ్చినా వెనుకడుగు వేసేది లేదు. నా కుటుంబం లాంటి నియోజక వర్గాన్ని ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడుకోవడంలో ముందుంటా. కేసీఆర్ నేతృత్వంలో నా నియోజకవర్గ ప్రజలు చూపే బాటల్లోనే నా రాజకీయ భవిష్యత్ కొనసాగుతుంది.



ప్రజాసేవకు పట్టాభిషేకం.. అంతర్జాతీయ కరోనా వారియర్ అవార్డు

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన ఫౌండేషన్ చైర్మెన్ వేముల వీరేశంకు కరోనా వారియర్ అంతర్జాతీయ అవార్డు అందుకు న్నారు. కరోనా కష్టకాలంలో నకిరేకల్ నియోజకవర్గంలో తాను న్నానంటూ నియోజకవర్గ ప్రజలకు కరోనా వ్యాప్తిపై అవగాహనా సదస్సులు నిర్వహించి, శాస్త్రీ యంగా ప్రజల్లో భయాందోళనలు తొలగిస్తూ కషాయ వితరణ కేంద్రాలు, హోమియో మందులు పంపిణీ చేశారు. కరోనా వైరస్ బారిన పడిన వారికి కరోనా కిట్లను అందజేశారు. కరోనాతో మృతిచెందిన వారి మృతదేహాలను శ్మశాన వాటికకు స్వయంగా తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. ప్రజాసేవను గుర్తించి విశ్వ గురు వరల్డ్ రికార్డు వారు కరోనా వారియర్ అంతర్జాతీయ అవార్డును అందజేశారు.

సేవకు సీఎం కేసీఆర్ నాకు స్ఫూర్తి : వేముల వీరేశం



కరోనా కష్టకాలంలో ప్రజా ప్రతినిధులు గులాబీ దండు ఎవరి ప్రాంతంలో వారే ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సేవ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇచ్చిన పిలుపు మేరకు ఆయన మాటలు స్ఫూర్తిగా తీసుకుని కరోనా మహమ్మారిని అంతం చేసేందుకు ధైర్యమే మందు అని గుర్తించి ప్రజలకు అండగా నిలిచి తన వంతు కృషి చేశానని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. అవార్డు అందుకున్న సందర్భంగా ఆయన మాట్లా డుతూ జీవితంలో ఎవరికి కూడా ఆస్తులు, అంతస్తులు శాశ్వతం కాదని, ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడమే మానవత్వ మని ముఖ్యమంత్రి మాటలతో ఏకీభవించి ప్రజలకు సేవ చేసేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కరోనా వైరస్‌కు మందు లేదని కేవలం మనో ధైర్యమే ప్రజల్ని కాపాడుతుందని శాస్త్రీయంగా ప్రజలను చైతన్యవంతం చేసినట్లు చెప్పారు. ఉద్యమంలో ముఖ్యమంత్రి నేర్పిన స్ఫూర్తి నా సేవకు ప్రధాన కారణమని ఆయన వెల్లడించారు. ప్రాణత్యాగానికి సిద్ధమై వనంలో 8 సంవత్సరాలు అజ్ఞాతవాసం చేశాను. నా ప్రాణంగా చూసుకునే నియోజకవర్గ ప్రజల్ని ఎల్లవేళల కంటికిరెప్పలా కాపాడుకోవడంలో ముందుంటా..నా నియోజకవర్గ ప్రజలు చూపే బాటల్లోనే నడుస్తా.కరోనా వారియర్ అవార్డు కేవలం తనకు దక్కినది మాత్రమే కాదనీ, నకిరేకల్ నియోజకవర్గానికి దక్కిన గౌరవమని అన్నారు.దీంతో తమపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.

ఆపదలో ఆప్తుడు వేముల వీరేశం

వర్సు రాజ్‌కుమార్ ఆర్‌కె కన్‌స్ట్రక్షన్స్ ఎండి



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలను స్ఫూర్తిగా తీసుకొని నకిరేకల్ నియోజకవర్గం లో కరోనా కష్టకాలంలో కషాయ కేంద్రాలు ఏర్పాటు చేసి ఎనిమిది లక్షల మందికి, ఐదువేల మందికి వ్యాధి నిరోధక శక్తి పెంచే మందులు, 1550 మందికి కరోనా నివారణ కిట్‌లు అందజేయడంతో పాటు కరోనాతో మృత్యువాత పడిన 1500 మందికి స్వయంగా అంత్యక్రియలు చేసిన యోధుడు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశమని ఆర్‌కె కన్‌స్ట్రక్షన్స్ ఎండి.వర్సు రాజ్‌కుమార్ పేర్కొన్నారు.విశ్వగురు సంస్థ వారు అందించిన అంతర్జాతీయ కరోనా వారియర్ అవార్డు వారు చేసిన సేవకు నిదర్శనం. కరోనా కష్టకాలంలో అండగా నిలవడం ఆయన సేవకు నిదర్శనమన్నారు. పదవులతో సంబంధం లేకుండా ప్రజల్లో నిత్యం ఉంటూ స్వంత కుటుంబ సభ్యులు కూడా చేయని సేవలు చేయడం ఆయనకే సాధ్యం ఆపదలో ఆప్తుడు వేముల వీరేశమని కొనియాడారు.



పేదలకలలను నిజం చేయడానికి ఉద్యోగ మేళ ,ఉచిత కోచింగ్

పేద విద్యార్థులకు అండగా ఉంటూ వారి తల్లిదండ్రుల కలలను నిజం చేసేందుకుగాను ఉద్దీపన ఫౌండషన్ ద్వారా ప్రధానంగా నేను స్టడీ మెటిరీయల్ అందించి నిపుణులైన ఉపాధ్యాయులచే ఉచితంగా నిరుద్యోగులకు 90 రోజులపాటు ఉచిత కోచింగ్‌ను నిర్వహించాము. అదే విధంగా నియోజకవర్గంలోని నిరుద్యోగులకు బాసటగా నిలిచేందుకు 80 కంపెనీలతో మెగా జాబ్ మేళను నిర్వహించి సుమారు 10500 మందికి ఉపాధి కల్పించాము. రానున్న కాలంలో నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థికి ఉద్యోగానికి కావాల్సిన సమగ్ర సమాచారాన్ని రూపొందించిన మెటీరియల్‌ను అందిస్తాము.

ADVT FEATURE

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బాసర ఆర్జీయూకేటీ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

- జూన్ 5 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
- ఎంపికైన విద్యార్థుల జాబితా జూన్ 26న విడుదల

నవతెలంగాణ-బాసర

రాష్ట్రంలోని ఏకైక సమీకృత ఇంజినీరింగ్, ఆరు సంవత్సరాల బీటెక్ విద్య అభ్యసించడానికి ప్రవేశాల నోటిఫికేషన్‌ను బుధవారం ఆర్జీయూకేటీ అధికారులు విడుదల చేశారు. 10వ తరగతి ఫలితాలు విడుదల కావడంతో బాసర ఆర్జీయూకేటి యూనివర్సిటీలో ఆన్‌లైన్ ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు యూనివర్సిటీ వీసీ వెంకటరమణ, డైరెక్టర్ సతీష్‌కుమార్ వెల్లడించారు. పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 85 శాతం వరకు అడ్మిషన్లు పొందే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఆన్‌లైన్‌లో, మీ సేవ, ఈ సేవ సెంటర్ ద్వారా దరఖాస్తులు అందజేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు జూన్ 5 నుంచి 19 జూన్ వరకు దరఖాస్తులకు గడుపు ఉందని తెలిపారు. ఎన్‌సీసీ, పీహెచ్‌సీ, స్పోర్ట్స్ కోటా అభ్యర్థులకు జూన్ 24 వరకు గడువు ఉందన్నారు. ఆర్జియూకేటీకి ఎంపికైన విద్యార్థుల జాబితాను జూన్ 26న ఆర్జీయూకేటి వెబ్‌సైట్లో, విద్యార్థుల మొబైల్ ఫోన్‌లకు మెసేజ్ వచ్చేలా ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. మొత్తం 1605 సీట్లను భర్తీ చేస్తామని, ఇందులో 1404 సీట్లు జనరల్, 96 స్పెషల్ కేటగిరి, 105 గ్లోబల్ కేటగిరి సీట్లు భర్తీ చేయనున్నామన్నారు. ఓసి, బిసిలకు అప్లికేషన్ ఫీజు రూ.500, ఎస్‌టి, ఎస్‌సిలకు రూ.450, గ్లోబల్ కేటగిరి వారికి రూ.1500 ఉంటుందన్నారు. ఏదైన సమాచారం కావాలంటే విద్యార్థులు ఆర్జీయూకేటీ బాసర వెబ్‌సైట్‌లో లాగిన్ కావాలని లేదా 7416002245, 7416058245, 7416122245 సెల్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. యూనివర్సిటీలో మిగిలిపోయిన బీటెక్‌లో ప్రవేశాల కోసం త్వరలో విధివిధానాలు రూపొందించి వివరాలు వెల్లడిస్తామని వీసీ తెలిపారు. సమావేశంలో అడ్మిషన్స్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్‌రావు, కో ఆర్డినేటర్ పావని, దత్తు, టెక్నికల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

వరంగల్ కాంగ్రెస్‌లో గ్రూపు పోరు

- కాలర్లు పట్టుకొని తన్నుకున్న కార్యకర్తలు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న గ్రూపు తగాదాలు ఒక్కసారిగా బహిర్గతమయ్యాయి. ఇటీవల ఎర్రబెల్లి స్వర్ణను అధిష్టానం పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా ఆమె ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వరంగల్ తూర్పు నియోజకవర్గం పోచమ్మ మైదాన్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్గీయుల్లో మాట మాట పెరిగి కాలార్లు పట్టుకొని తన్నుకున్నారు. అంతేకాకుండా చెప్పులు విసురుకోవడంతో ప్రమాణ స్వీకారం గందర గోళంగా మారింది. మూడు నియోజకవర్గాల నాయకులు ఎర్రబెల్లి స్వర్ణ, కొండా మురళి, దొంతి మాధవరెడ్డి అనుచరులు తోపులాడుకోవడం చూసిన నాయకులు వరద రాజేశ్వర్ రావు, జంగ రాఘవ రెడ్డి, దొంతి మాధవరెడ్డి వారిని శాంతింపజేసేందుకు ప్రయత్నం చేసినా సద్దుమణకపోవడం గమనార్హం. కాగా, స్వర్ణకు అధ్యక్ష పదవి రావడం ఇష్టం లేకనే కార్యకర్తలను ఉసిగొల్పి గందర గోళం చేశారని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో బలమైన నాయకులు నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు అనాసక్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో నాయకుల మధ్య గ్రూపు తగాదాలు రచ్చకెక్కడం పార్టీని మరింత బలహీన పరుస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ గొడవకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని వరద రాజేశ్వర్ రావు హెచ్చరించారు.

కలమే కాదు.. జూలూ విదల్చండి

సమాజహితం కోసం పనిచేసే సాహిత్యం రావాలి

- ఇందూరు జైలు ప్రాంగణంలో దాశరథి విగ్రహం : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



నవతెలంగాణ-కంఠేశ్వర్

సమాజహితం కోసం కలాన్ని విదల్చడమే కాకుండా జూలు కూడా విదిల్చాలని రచయితలకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. సమాజహితం కోసం పనిచేసే సాహిత్యం రావాలని ఆకాంక్షించారు. సున్నితత్వాన్ని, మానవత్వాన్ని కొల్లగొట్టడానికి వస్తున్న అంశాలను తరిమికొట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

బుధవారం నిజామాబాద్‌లో జరిగిన హరిద రచయితల సంఘం 5వ మహాసభలో కల్వకుంట్ల కవిత పాల్గొని ప్రసంగించారు. దాశరధి, వట్టికోట అళ్వారుస్వామిని నిజాం కాలంలో ఇందూరు జైలులో బంధించారని, ఆ జైలు గోడ మీద దాశరధి బొగ్గుతో రాసిన 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అన్న మాట యావత్తు తెలంగాణ ఉద్యమానికి బాట చూపించిందని తెలిపారు. ఆ జైలు గోడను తన ఎమ్మెల్సీ నిధుల నుంచి రూ. 40 లక్షలు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు.

జులై 22న దాశరధి జయంతి సందర్భంగా అక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు కొత్త తరానికి దాని ప్రాముఖ్యత తెలియచెప్పే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఢిల్లీ నగర నడిబొడ్డున ఒక ఆడపిల్లను కత్తిపోట్లు పొడిచి బండరాయితో తలపై మోది చంపేస్తే కూడా చుట్టూ ఉన్నవాళ్ల వీడియోను చిత్రీకరించారు కానీ ఎవరూ ఆపిన పాపానపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దరిద్రపు సెల్ ఫోన్ అనేది చేతికి, మనిషికి ఎక్స్ టెన్షన్ లా తయారయ్యి మనుషుల్లో మానవత్వం, సున్నితత్వం లోపిస్తున్నాయని, వాటిపై విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టంచేశారు. ఒక పుస్తకం చదువుతుంటే జీవితాన్ని చదువుతున్నట్టు, అనుభవిస్తున్నట్టు ఉంటుందని, కానీ సినిమాలు అలా ఉండవని, చాలా తక్కువ సినిమాలు ఆలోచింపజేసేలా ఉంటాయని చెప్పారు. లుక్ కల్చరా లేదా బుక్ కల్చరా అంటే.. తనదైతే బుక్ కల్చరేనని స్పష్టం చేశారు. పుస్తక సంస్కృతిలోకి మన పిల్లలను లాగకపోతే ఘోరాన్ని చూసి స్పందించే గుణాన్ని కోల్పోయి.. భవిష్యత్తులో ఇంకా దారుణాలను చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. మనిషి, సమాజపు ఆలోచనను మార్చే శక్తి ఒక చిన్న సిరా చుక్కకు ఉందని వ్యాఖ్యానించారు.

సమాజహితం కోసం పనిచేసే సాహిత్యం రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. హిందీ భాషలో రాసే కవులను కూడా కూడగట్టి భారతదేశంలో వస్తున్న నిర్లిప్తత ఏంటి? సంస్కృతి ఏంటి? అన్న అంశాలపై రాయాలని ప్రోత్సహిస్తున్నామని వివరించారు.

పార్టీలు, ప్రభుత్వాలు కూడా రాజకీయం కాకుండా ప్రజల బాగోగుల గురించి మాత్రమే ఆలోచన చేయాలని, అందుకు సీఎం కేసీఆర్ ఉదాహరణ అని తెలిపారు.

జీహెచ్ఎంసీ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలి

డాక్టర్.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

జీహెచ్ఎంసీలో చాలాకాలంగా పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సుమారు 100 మంది జీహెచ్ఎంసీ కార్మిక సంఘం జేఏసీ నాయకులు బుధవారం బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తానని ఇచ్చిన హామీ విషయాన్నిసీఎం కేసీఆర్‌కు గుర్తు చేశారు. ఇచ్చిన వాగ్దా నాలను నెరవేర్చడంలో సీఎం పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. జీహెచ్ఎంసీలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను అక్రమంగా రాంకీ ప్రయివేటు సంస్థకు అప్పగించి కార్మికుల పొట్టగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని పారిశుధ్య కార్మికులతో పాటు మిగిలిన అన్ని శాఖల్లోని అన్ని కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు కే.అరుణ, రుద్రవరం సునీల్, కార్మిక సంఘం జేఏసీ నాయకులు మిద్దె కృష్ణ, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సందర్భోచితంగా జగన్ పాలనపై స్పందిస్తా

మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సమయం, సందర్భం వచ్చినప్పుడు జగన్ పాలనపై స్పందిస్తానని మాజీ సీఎం ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో కిరణ్‌కుమార్‌రెడ్డితో ఏపీ బీజేపీ నేతలు భేటీ అయ్యారు. సుమారు మూడున్నర గంటల పాటు వారి సమావేశం కొనసాగింది. అనంతరం కిరణ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ అధిష్టానం ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఎక్కడ పనిచేయాలని సూచిస్తే అక్కడ పనిచేస్తానని చెప్పారు. తమ భేటీలో ఏపీలో బీజేపీని ఎలా బలోపేతం చేయాలనే అంశంపై చర్చించామని చెప్పారు. తనకున్న అనుభవంతో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు.

బీజేపీలో చేరాక నెల పాటు అమెరికా వెళ్తాననీ, ఇకపై పార్టీ కార్యక్రమాల్లో బిజీ అవుతానని తెలిపారు. ఈ భేటీలో ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, కార్యనిర్వాహక కార్యదర్శి మధుకర్ పాల్గొన్నారు.

టీటీడీ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

- పాల్గొన్న టీటీడీ చైర్మెన్ వైవీ.సుబ్బారెడ్డి, మంత్రి గంగుల



నవతెలంగాణ - కరీంనగర్

టీటీడీ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో నిర్మించనున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన, భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మెన్ వైవీ.సుబ్బారెడ్డి హాజరయ్యారు. అలాగే రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, ఎంపీ దామోదర్‌రావు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. పద్మానగర్ ప్రాంగణంలో తిరుమల తిరుపతి వేదపండితులచే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వెంకటేశ్వరుని కృపతోనే కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణం సాకారం అయిందన్నారు. ఆలయ అనుమతి కోసం కరీంనగర్ ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేకంగా లేఖ రాయడం, కరీంనగర్‌లో పదెకరాల స్థలాన్ని కేటాయించడం, తదనంతరం ఏపీ సీఎం ఆమోదంతో టీటీడీ ఆలయ నిర్మాణానికి అంకురార్పణ చేయడం చాలా సంతోషకరమన్నారు. టీటీడీ రూ.20 కోట్లతో ఆలయాన్ని నిర్మిస్తుందని, మిగతా నిర్మాణ నిధులను తామే సమకూర్చుకుంటామన్నారు. టీటీడీ చైర్మెన్ వైవీ.సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. టీటీడీ తరఫున రూ.20 కోట్ల నిధులను కేటాయించడంతోపాటు సంపూర్ణంగా తిరుమల మాదిరే క్రతువులు నిర్వహిస్తామని, తిరుమల వేద పండితులు నిరంతరం ఇక్కడే ఉంటారన్నారు. పోటు ద్వారా ప్రసాదాలను సైతం ఇక్కడే తయారు చేస్తామన్నారు. మంత్రి గంగుల కమలాకర్, స్థానిక ప్రజాప్రతినిధులు ఆలయ నిర్మాణంపై చూపిస్తున్న శ్రద్ధ సంతోషం కలిగిస్తుందన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ మాట్లాడుతూ.. కరీంనగర్‌లోనే టిటిడి అర్చకులకు ప్రత్యేకంగా వసతి నిర్మాణంతోపాటు, సమస్త కైంకర్యాలను ఆగమ శాస్త్ర పద్ధతుల్లో చేస్తామన్నారు. అలాగే, రాత్రి శ్రీనివాసుని కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రసమయి, సుంకే రవిశంకర్, ఎమ్మెల్సీలు, విప్‌లు భానుప్రసాద్‌రావు, కౌశిక్ రెడ్డి, టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మెన్ భాస్కర్‌రావు, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మెన్ రవీందర్ సింగ్, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ అనిల్ కుర్మాచలం, జెడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, కరీంనగర్ మేయర్ సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపారాణి హరిశంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ అనిల్ కుమార్‌గౌడ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మెన్ రుద్రరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ రెడ్డవేణి మధు, స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మహాజన్ సంపర్క్ అభియాన్‌తో ప్రజల్లోకి వెళ్తున్నాం : బీజేపీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నరేంద్రమోడీ తొమ్మిదేండ్ల పాలనపై మహాజన సంపర్క్ అభియాన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లనున్నట్టు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో త్వరలోనే ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా, జాతీయ అధ్యక్షులు జేపీ.నడ్డాతో మూడు బహిరంగ సభలు నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఏమీ చేయలేదన్న విషయాన్ని కొట్టిపడేశారు. గురువారం నుంచి ఏడో తేదీ వరకు పార్లమెంట్ వారీగా సమావేశాలు, సోషల్‌మీడియా టీమ్‌లతో భేటీలు నిర్వహించాలని సూచించారు. వికాస్ తీర్థ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను సందర్శించాలన్నారు.

ఆహార ధాన్యాల నిల్వ కోసం గిడ్డంగుల సామర్థ్యం పెంపు

- దీనికోసం రూ. లక్ష కోట్లు ఖర్చు
- తొలుత పది జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు : కేంద్రమంత్రివర్గం నిర్ణయం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశవ్యాప్తంగా ఆహార ధాన్యాల నిల్వ కోసం గిడ్డంగుల సామర్థ్యాన్ని పెంచాలని కేంద్ర మంత్రి వర్గం నిర్ణయించింది. ఇందులో భాగంగా సహకార రంగంలో పెద్ద ఎత్తున గోదాములను ఏర్పాటు చేయనున్నారు. మొత్తంగా 700 లక్షల టన్నుల సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యంగా తీసుకొచ్చిన ఈ పథకం కింద రూ. లక్ష కోట్లు ఖర్చు చేయనున్నారు. వృత్తిపరమైన పద్ధతిలో ప్రణాళిక కాలపరిమితి, ఏకరీతి అమలును నిర్ధారించడానికి సహకార మంత్రిత్వ శాఖ దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని ఎంపిక చేసిన కనీసం పది జిల్లాలలో పైలట్ ప్రాజెక్ట్‌ను అమలు చేస్తుంది. ఈ మేరకు బుధవారం ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రి వర్గ సమావేశం జరిగింది. సమావేశ అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ కేంద్ర మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించారు. "సహకార రంగంలో ప్రపంచంలోనే అతిపెద్ద ధాన్యం నిల్వ ప్రణాళిక" సులభతరం కోసం ఒక అంతర్ మంత్రిత్వ కమిటీ (ఐఎంసీ) రాజ్యాంగం, సాధికారతకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. దేశంలో ప్రస్తుతం గిడ్డంగుల సామర్థ్యం 1,450 లక్షల టన్నులుగా ఉందని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. రాబోయే ఐదేండ్లలో దాన్ని 2,150 లక్షల టన్నులకు పెంచాలన్నదే తమ లక్ష్యమని వివరించారు. సహకార రంగంలో ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార ధాన్యాల నిల్వ కార్యక్రమంగా దీన్ని అభివర్ణించారు. ప్రతి జిల్లాలో 2 వేల టన్నుల సామర్థ్యంతో గోదాములు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆహార పదార్థాల వృథాను తగ్గించేందుకే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు అనురాగ్ ఠాకూర్ తెలిపారు. గిడ్డంగుల సదుపాయం లేక ఆహార ధాన్యాలు వృథా అవుతున్నాయన్నారు. ఈ గోదాముల ఏర్పాటుతో నష్టానికి తమ ఉత్పత్తులను రైతులు విక్రయించాల్సిన అవసరం ఉండదని చెప్పారు. దిగుమతులు తగ్గడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగు అవుతాయని తెలిపారు. రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు ఆహార భద్రతకు డోకా ఉండదని చెప్పారు. ప్రతి బ్లాకులోరెండు వేల టన్నుల సామర్థ్యం గల గోడౌన్ ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దేశంలో ఏటా 3,100 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పండుతుండగా.. కేవలం 47 శాతం ఉత్పత్తులను మాత్రమే నిల్వ చేయడానికి అవకాశం ఉంటోంది.

ఢిల్లీలో యూనివర్సల్ పోస్టల్ యూనియన్ ప్రాంతీయ కార్యాలయం

యూనివర్సల్ పోస్టల్ యూనియన్ ప్రాంతీయ కార్యాలయం న్యూఢిల్లీలో ఏర్పాటు చేయటానికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదించింది. యుపియుతో ఒప్పందం కుదుర్చుకోవటంతో ఈ ప్రాంతంలో యుపియు అభివృద్ధి సహకారానికి, సాంకేతిక సహాయానికి దేశం కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. తపాలా రంగంలోని వివిధ సంస్థలలో చురుకైన పాత్ర పోషిస్తూ త్రిముఖ సహకారానికి పాటుపడుతుందని అన్నారు. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో దేశ ఉనికి అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతుందని పేర్కొన్నారు.


సిటీస్ 2.0కు ఆమోదం

సిటీ ఇన్వెస్ట్ మెంట్స్ టూ ఇన్నొవేట్, ఇంటిగ్రేట్ అండ్ సస్టెయిన్ 2.0 (సిటీస్ 2.0) కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఫ్రెంచ్ డెవలప్ మెంట్ ఏజెన్సీ క్రెడిటాన్ సాల్ట్, యూరోపియన్ యూనియన్, పట్టణ వ్యవహారాల జాతీయ సంస్థ భాగస్వామ్యంతో కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ కార్యక్రమం 2023 నుంచి 2027 వరకు నాలుగేండ్ల పాటు నడుస్తుందని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు.

కేంద్రం తీరు సరికాదు

- 'ఢిల్లీ ఆర్డినెన్సు' పార్లమెంటరీ ఫెడరలిజం స్ఫూర్తిని ఉల్లంఘిస్తుంది
- సమాఖ్య ప్రజాస్వామ్య లక్షణం 'అధికార విభజన'
- అధికారమనేది ఎన్నుకోబడినవారికే ఉంటుంది
- రాష్ట్రపతి, గవర్నర్లు, ఎల్జీలు వంటి నామమాత్రపు అధిపతులకు కాదు
- రాజకీయ విశ్లేషకులు, నిపుణులు

కేంద్రం ఢిల్లీ సర్వీసులపై అడ్డదారుల్లో పెత్తనం చలాయిస్తున్నది. అక్కడ ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని కాదని అధికారాన్ని తన చేతులోకి తీసుకుంటున్నది. కేంద్రం తీరును భారత సర్వోన్నత న్యాయస్థానం సైతం తప్పుబట్టింది. శాంతిభద్రతలు మినహా మిగతా అధికారాలను ఢిల్లీ ప్రభుత్వానికి కట్టబెట్టాలని సూచించింది. సుప్రీంకోర్టు తీర్పును సైతం లెక్క చేయకుండా ఒక్క ఆర్డినెన్సుతో ఢిల్లీ సర్వీసులను కేంద్రం తన చేతుల్లోకి తెచ్చుకున్నది. అయితే, మోడీ సర్కారు తీరును నిపుణులు, విశ్లేషకులు, మేధావులు తీవ్రంగా తప్పుబడుతున్నారు.



న్యూఢిల్లీ : ఢిల్లీ సర్వీసుల విషయంలో మోడీ సర్కారు వ్యవహరిస్తున్న తీరు విమర్శపాలవుతున్నది. ఢిల్లీలో సేవల విషయంలో ఢిల్లీ ప్రభుత్వానికి శాసన, కార్యనిర్వాహక అధికారాలను పునరుద్ధరిస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం విదితమే. అయితే, కేంద్రంలోని మోడీ సర్కారు మాత్రం ఢిల్లీ సర్వీసులపై పట్టు నిలుపుకునేందుకు ప్రత్యేకించి ఏకంగా ఒక ఆర్డినెన్సునే తీసుకొచ్చింది. అయితే, ఈ ఆర్డినెన్సు నిర్ణయం సరికాదని దేశంలోని విశ్లేషకులు, మేధావులు విమర్శిస్తున్నారు.

మోడీ సర్కారు తీరు పార్లమెంటరీ ఫెడరలిజం స్ఫూర్తిని ఉల్లంఘిస్తున్నదని ఆరోపించారు. భారత రాజ్యాంగం ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజన ఉంటుందనీ, కేంద్రం దానిని గౌరవించకుండా నియంతృత్వ ధోరణిలో ముందుకెళ్తున్నదని అన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన స్థానిక ప్రభుత్వాలకే అధికారం చలాయించే అర్హత ఉంటుందని వెల్లడించారు. రాష్ట్రపతి, గవర్నర్, లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్జీ)లు వంటి రాజ్యాంగ పదవులను అనుభవించే వ్యక్తులకు ఈ అధికారం ఉండదని స్పష్టం చేశారు. అయితే, ఢిల్లీ విషయంలో మోడీ ప్రభుత్వం అక్కడి ఎల్జీని ఉపయోగించుకుంటూ పెత్తనం చలాయించాలని చూస్తున్నదని చెప్పారు.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 239 కేంద్ర పాలిత ప్రాంతాలను (యూటీ) నియంత్రించే నిబంధన గురించి చెబుతుందని గుర్తు చేశారు. అయితే ఢిల్లీ మిగతా యూటీల కంటే భిన్నమైనదనీ, ఇది పూర్తి కేంద్రపాలిత ప్రాంతం కాదని చెప్పారు. అయితే, ఆర్టికల్ 239ఏఏ(3)(ఏ) ప్రకారం.. పోలీసు, శాంతిభద్రతలు, భూమి వంటి మూడు అంశాలు ఢిల్లీ ప్రభుత్వ పరిధిలో ఉండవన్నారు. ఈ మూడింటి మినహా మిగతా అధికారాలు ఢిల్లీలో ఎన్నిక కాబడిన ప్రభుత్వానికి ఉంటుందని నిపుణులు, విశ్లేషకులు తెలిపారు. ఆర్టికల్ 239ఏఏ(4) ప్రకారం 'సేవలు'(ఉదాహరణకు బ్యూరోక్రాట్‌ల నియామకాలు, బదిలీలు) రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక హక్కు అనీ, ముఖ్యమంత్రి సహాయం, సలహాతో తప్పక జరగాలని తెలిపారు. కేంద్రంలోని మోడీ సర్కారు ఈ విషయాన్ని తోసిపుచ్చుతూ ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని చెప్పారు. ఈ విషయంలో కేంద్రం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని, సమాఖ్య స్ఫూర్తిని ఖూనీ చేస్తున్నదనీ, వెంటనే ఆర్డినెన్సును వెనక్కి తీసుకొని ప్రజాస్వామ్యబద్ధంగా నడుచుకోవాలని మేధావులు, రాజకీయ విశ్లేషకులు సూచించారు. లేకపోతే ఇది ప్రజాస్వామ్య, సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలిగిస్తుందని హెచ్చరించారు. కేంద్ర ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా అక్కడి ఆప్ ప్రభుత్వం రాజకీయంగా తన ప్రయత్నాలను కొనసాగిస్తున్నది. ఇందులో భాగంగా ఢిల్లీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పార్టీల అధినేతలను కలుస్తూ కేంద్ర ప్రభుత్వ వైఖరిని వారికి వివరిస్తున్నారు. ఇప్పటికే ఆయన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ థాక్రే, ఎన్సీపీ చీఫ్ శరద్‌పవార్ లను కలిశారు. వీరంతా ఢిల్లీ ఆర్డినెన్సును వ్యతిరేకిస్తూ ఆప్ పోరాటానికి మద్దతు తెలిపిన విషయం విదితమే.



పసిపిల్లలకు మత విద్వేషపు పాఠాలు

- ఆరెస్సెస్ అనుబంధ పాఠశాలల్లో విష ప్రచారాలు
- ఇతర వర్గాలను విలన్లుగా చూపుతున్న వైనం
- చిన్నారుల మెదళ్లను కలుషితం చేస్తున్న కాషాయ సంస్థ

న్యూఢిల్లీ : దేశంలో ఆరెస్సెస్ చిన్నారుల మనుసుల్లో విషబీజాలు నాటుతున్నది. వారి మెదళ్లను మతవిద్వేషపు ఆలోచనలతో నింపుతున్నది. హిందూత్వాన్ని చిన్నారులకు బోధిస్తున్నది. ఒక వర్గంవారిని విలన్లుగా చూపిస్తూ చిన్నారుల తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నది. దేశవ్యాప్తంగా ఉన్న ఆరెస్సెస్ అనుబంధ పాఠశాలలు, ఇతర విద్యాసంస్థల్లో ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయి. బాల, బాలికలతో ఆరెస్సెస్ జరిపే ఇలాంటి కార్యక్రమాలకు ఇటు బీజేపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఇతర అనుబంధ సంఘాల నాయకులు హాజరవుతున్నారు. అయితే, ఆరెస్సెస్ చేస్తున్న ప్రయత్నాలు దేశంలో మత సామరస్యానికి ప్రమాదకరమని సామాజికవేత్తలు, పౌర సంఘాల నాయకులు అన్నారు. కాషాయ సంస్థ.. భావి భారత పౌరుల భవిష్యత్తును అంధకారంలోకి తీసుకెళ్తున్నదని చెప్పారు.

ఇటీవల నిర్వహించిన ఒక కార్యక్రమంలో దాదాపు వంద మంది విద్యార్థులు (11, 12వ తరగతులకు చెందినవారు) పాల్గొన్నారు. వీరంతా ఆరెస్సెస్ యూనిఫామ్ ధరించి.. బాబ్రీ మసీదుకు వ్యతిరేకంగా జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత్ మాతాకీ జై, జై శ్రీరామ్, జై బజరంగ్‌బలీ నినాదాలను ఆ పిల్లలతో చేయించిన దృశ్యాలు అక్కడ కనిపించాయి. బాబ్రీ మసీదు కూల్చివేత కేసులో సుప్రీంకోర్టు తన తుది తీర్పు వెలువర్చిన తర్వాత కర్నాటకలోని దక్షిణ కన్నడ జిల్లా కల్లడ్కలో ఉన్న శ్రీరామ విద్యా కేంద్రం హైస్కూల్ డే ఫంక్షన్‌లో ఇది చోటు చేసుకోవటం గమనార్హం. ఇస్లామోఫోబియా, ఇతర అప్రజాస్వామిక, రాజ్యాంగ విరుద్ధమైన, అసహనంతో కూడిన విశ్వాసాలను ఆరెస్సెస్ నడుపుతున్న ఒక పాఠశాల తన విద్యార్థులకు ప్రేరేపిస్తున్నట్టు ఆరోపణలు రావడం ఇదే మొదటిసారి కాదు.

నాగ్‌పూర్‌లోని భోన్సాలా మిలిటరీ స్కూల్ (బీఎంసీ)లో ఇటీవలి కాలంలో హిందూ తీవ్రవాదుల వివిధ దాడులతో ముడిపడి ఉన్నది. 2008 మాలేగావ్ పేలుళ్లు, 2006 నాందేడ్ బాంబు పేలుళ్ల కేసు దర్యాప్తు సందర్భంగా, మహారాష్ట్ర యాంటీ టెర్రర్ స్క్వాడ్ (ఏటీఎస్) ఈ విషయాన్ని కనుగొన్నది. దేశంలోని ఆరెస్సెస్ అనుబంధ పాఠశాలల్లో ఇలాంటి సంఘ విద్రోహ శక్తులు ఎదుగుతున్నాయని సామాజికవేత్తలు తెలిపారు.

యూపీలోనూ అనేక ప్రదేశాలలో ఆరెస్సెస్ అనుబంధ పాఠశాలలు స్థాపించబడ్డాయి. పాఠశాలల పనితీరును నిర్వహించడానికి, సమన్వయం చేయడానికి, రాష్ట్ర స్థాయి శిశు శిక్షా ప్రబంధక్ సమితిని సైతం ఏర్పాటు చేశారు. ఇటు ఢిల్లీ, బీహార్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి. అదేవిధంగా, పంజాబ్, చండీగఢ్‌లలో సర్విత్కారి శిక్షా సమితి స్థాపించబడింది. హర్యానాలో హిందూ శిక్షా సమితి ఉన్నది.


1977లో ఈ రాష్ట్ర కమిటీల మధ్య కార్యకలాపాలను సమన్వయం చేయడానికి, దేశవ్యాప్తంగా ఆరెస్సెస్ నిర్వహించే అన్ని పాఠశాలలను నిర్వహించడానికి విద్యాభారతి అఖిల్ భారతీయ శిక్షా సంస్థాన్ (విద్యాభారతి) పేరుతో అపెక్స్ ఆల్-ఇండియా బాడీని ఏర్పాటు చేశారు. విద్యాభారతి రిజిస్టర్డ్ కార్యాలయం లక్నోలో ఉండగా, ఫంక్షనల్ ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉన్నది. దేశంలో ఇప్పటికే దాదాపు 500 ఆరెస్సెస్ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో సుమారు 20,000 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ పాఠశాలల్లో ఆరెస్సెస్ తన భావజాలాన్ని విద్యార్థులపై బలవంతంగా రుద్దుతున్నదని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం హిందూత్వం అజెండాగా ఇవి నడుస్తున్నాయనీ, హిందూయేతర వర్గాలపై విషాన్ని చిమ్మే ప్రచారాన్ని ఈ విద్యాసంస్థలు చేస్తున్నాయని తెలిపారు. అయితే ఇలాంటి పాఠశాలలకు అడ్డుకట్ట పడకపోతే.. అందులో చదివే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, కేంద్రంలో, పలు రాష్ట్రాల్లో బీజేపీ, దాని మిత్ర పక్షాలు అధికారంలో ఉన్నందున సదరు పాఠశాలలపై చర్యలు తీసుకుంటారని ఆశించటం అత్యాశే అవుతుందని తెలిపారు.

తెలంగాణలో 'రజాకార్ల ఫైల్స్' తీసినా నష్టం లేదు!


ముఖేష్ సామల
9703973946

జాగృతమవుతున్న ప్రజాతంత్ర చైతన్యాన్ని గణనీయమైన మేరకు మతతత్వ ధోరణులలో మరలించడానికి అన్ని రకాల మాధ్యమాలను విస్తృతంగా వాడుకొని రాజకీయంగా మలుచుకోవాలనే అత్యాశతో, దురుద్దేశంతో బీజేపీ సినిమా రంగాన్ని ఎఫెక్టివ్‌గా వాడుకుంటున్నది వాస్తవం. ఆర్టికల్ 370 రద్దు అంశాన్ని కాశ్మీర్ ఫైల్స్ అనే సినిమా ద్వారా దేశంలో తాను చేసిన ఘన కార్యంగా ప్రగల్భాలు పలికి ప్రజలను మెప్పించడానికి సినిమాను ప్రభుత్వమే ప్రమోట్ చేసేంత స్థాయికి దిగజారింది. కానీ అక్కడున్న కాశ్మీర్ పండిట్‌లు మాత్రం ఈ సినిమాను తిప్పికొట్టడం బీజేపీకి చెంపపెట్టు! నిన్నటి కర్నాటక ఎన్నికల్లో 'కేరళ స్టోరీ' సినిమాను బాధ్యాతయుతమైన పదవిలో ఉన్న ప్రధానియే బహిరంగంగా ప్రచారంలో వాడుకోవడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం. అనేక తప్పుడు సందేశాలతో వాట్సప్‌ల్లో నిత్యం ప్రజలకు తప్పుడు సమాచారాన్ని ఒక ప్రాపగండగా చేసుకొని పనికట్టుకొని మరీ వాస్తవాలను వక్రీకరిస్తూ తాత్కాలిక భావోద్వేగాల్లో ప్రజలను ముంచెత్తి కాలం వెళ్లదీస్తున్న తరుణంలో సినిమాను కూడా ఇలాంటి తప్పుడు విషయాల ప్రచారాలకు వేదికగా మలుచుకొని నిత్యం మత రాజకీయాలను ప్రేరేపిస్తూ అభివృద్ధిని గాలికి వదిలేసిన బీజేపీకి కర్నాటక ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టారు.

కేరళ స్టోరీ అనే సినిమాలో కేవలం ముస్లింలను విలన్‌లుగా చూపించే క్రమంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రి వర్యులు లాజిక్ మిస్ అవ్వడం ఈ సినిమా మిస్‌ఫైర్ అయ్యి బీజేపీ పరిపాలనపై అనుమానాలు రేకెత్తించడం ఆసక్తి రేపుతోంది. దేశంలోని విదేశాంగశాఖ, ఇంటలిజెన్స్ సంస్థల పనితీరుపై ప్రజలను ఆలోచనలో పడిన మాట వాస్తవం. ఇటలీ, సిరియా దేశాల్లో ఇంత దారుణం జరుగుతున్న దాన్ని కనిపెట్టలేక ఇండి యన్ వ్యవస్థలు ఫైయిల్ అయ్యాయా అన్న అను మానాలు లేకపోలేదు. కేవలం కమ్యూనిస్టు రాష్ట్రం అయినటువంటి అత్యంత విద్యావంతులున్న కేరళలో బీజేపీ పాచికలు పారకపోవడంతో ఏదో రకంగా నిందించి ప్రభుత్వాన్ని అస్థిరపరిచి అధికారాన్ని హస్తగతం చేసుకోవాలన్న అత్యాశ తీరకముందే, సాక్షాత్తు ప్రధాని సొంత రాష్ట్రం బీజేపీ పాలనలో ఉన్నటువంటి గుజరాత్‌లో ఇటీవలే నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో వాళ్ళు గడిచిన ఐదేం డ్లలో నలభై వేల పైచిలుకు మహిళలు



మిస్ అయినట్టు విస్తుగొలిపే విషయాలను వెల్లడిస్తే ఇదే బీజేపీ సమా ధానం చెప్పలేక గుటికలు మింగుతోంది. ప్రజాస్వామ్య సౌధమైన పార్లమెంట్ ప్రారంభానికి రాజ్యాంగ పదవుల్లో ఉన్న రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ అయిన ఉప రాష్ట్రపతులను ఆహ్వానించకుండా సన్యాసులతో కూడి పట్టాభిషేకం లాగా చేసు కొని రాజ్యాంగ స్ఫూర్తికి తిలోదకాలద్ది అవమానించిన ఘనత ప్రధానిదే..! అదేవిధంగా ఎన్నో పథకాలు దేశానికి తెచ్చిపెట్టిన మహిళా రెజ్లర్లను బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ లైంగిక వేధింపులకు పాల్పడినట్లుగా ఆరోపణలు చేస్తూ నూతన పార్లమెంట్ ఆవరణలో శాంతి యుతంగా నిరసన తెలిపిన వారిలో హిందువులు, ముస్లింలు అన్ని మతాల మహిళలు ఉన్నప్పటికీ కనీసం కమిటీ వేసి విచారణ జరిపించకపోగా ఢిల్లీ పోలీసు బలగాలతో ఈడ్చి పారేసి నిర్బంధించిన కేంద్రం మహిళల గురించి మాట్లాడుతూ ముసలి కన్నీరు కార్చడం విడ్డూరమే..!? కేరళ స్టోరీలో గడిచిన పదేండ్లలో అంటూ నిరాధార పూరితమైన లెక్కలతో సినిమా తీస్తే చిత్ర యూనిట్‌ను బీజేపీలోని యోగి లాంటి ప్రభుత్వాలు సత్కారాలు, సడలింపులు ఇస్తుండడం, తెలంగాణ చీఫ్ బండి సంజయ్ లాంటి వాళ్ళు హిందూ ఏక్తా యాత్ర పేర మతపరమైన కార్యక్రమాల్లో గెస్టులుగా పిలుచుకోవడం ఆందోళనకరమైన అంశమే! తెలంగాణలో అధికారంలోకి రావడానికి అంశాల వారిగా విభేదించాలి, అభివృద్ధిలో పోటీపడే విషయాలను చర్చకు లేవనెత్తి ప్రజలకు విపులంగా వివరించాల్సింది పోయి, రజాకార్ ఫైల్స్ సినిమా తీస్తామని బెదిరిస్తూ, లవ్‌జిహాదీ వంటి పద ప్రయోగంతో ముస్లింలను బూచిగా చూపిస్తూ అధికార పీఠం దక్కించుకోవాలని అత్యాశ పడితే కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను తెలివి హీనులు, పాలనా అసమర్థుల చేతిలో పెట్టె సాహ సం తెలంగాణ ప్రజానీకం ముమ్మాటికీ చేయదు. వీర తెలంగాణ పోరాటాన్ని సైతం విమోచన దినోత్సవాల పేరిట మత కోణంలో ప్రజలకు చెప్పే ప్రయత్నం చేస్తే ఏ ఒక్కరూ చెవిన పెట్టకపోవడం తెలంగాణ ప్రజా చైతన్యానికి నిదర్శనం. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కన్ను తెలంగాణపై పడ్డది. కర్నాటకలో వాడిన రెట్టింపైన అస్త్రశస్త్రాలు ఇక్కడ వాడేందుకు కసితో ఉన్న పార్టీని చావుదెబ్బ కొట్టేందుకు తెలంగాణ సమాజం సిద్ధమైంది. ఇప్పుడు అన్ని రంగాల చైతన్య శీలులు, సామాజిక కార్యకర్తలు, కవులు, కళాకారులు, రచయితలు ఇంకింత అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు దుష్ప్రచారాలను తిప్పి కొట్టే బాధ్యతను భుజస్కంధాలపై వేసుకుని తెలంగాణ నేలను, భరతమాతను విచ్ఛిన్నవాదులు, విధ్వంసకారుల చెర నుండి విముక్తి కావించాల్సిన సమయం ఆసన్నమైంది.


కామిడి సతీష్‌రెడ్డి
9848445134

పాలు అంటే ఇష్టపడని వారు ఎవరుండరు. పాలలో మానవుని శరీరానికి కావలసిన ఎన్నో పోషక విలువలు వున్నాయి. చంటి పిల్లల నుండి వృద్ధుల వరకు అందరూ ఆరోగ్యంగా ఉండటానికి పాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ వారి సిఫారసు మేరకు ఒక వ్యక్తి ఆరోగ్యంగా వుండాలంటే ప్రతి రోజు 284 గ్రాముల పాలు తీసుకోవాలి. బలవర్ధకమైన ఆహారం పాలు. ప్రతి సంవత్సరం జూన్ 1న ప్రపంచ పాల దినోత్సవంని జరుపుతారు. దీన్ని మొట్టమొదటి సారిగా 2001 సంవత్సరంలో ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్.ఏ.ఓ) జరుపుతున్నది. పాలను ప్రపంచ ఆహారంగా పాడి రంగంలో అనుసంధానించబడినదిగా పాల దినోత్సవాన్ని అనేక దేశాలు జరుపుకొంటున్నాయి. ఆరోగ్యకరమైన ఆహారం, ఆహార ఉత్పత్తి జీవనోపాధికి తోడ్పడే పాడి పరిశ్రమపై అవగాహన కల్పిస్తుంది. సుమారు ఒక బిలియన్ పైగా ప్రజలు ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రపంచ బాలల దినోత్సవాన్ని వివిధ దేశాల్లో ర్యాలీలు, సమావేశాలు, ఆహార బ్యాంకులకు విరాళాలు, క్రీడలు, పాల ఉత్పత్తుల రుచి ప్రదర్శనలు, సెమినార్లు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ప్రపంచ ఆహారంగా పాల ప్రాముఖ్యతను తెలుపుటకు పాడిరంగాన్ని అభివృద్ధి పరచుటకు ఐక్యరాజ్యసమితి ఆహారం, వ్యవసాయ సంస్థ ప్రపంచ పాల దినోత్సవం జరుపుటకు నిర్ణయం తీసుకుంది. ఈ సంవత్సరం 22వ వార్షికోత్సవం సందర్భంగా ఆరోగ్యం, పోషణ అన్ని వర్గాలకు ఆహార ఇవ్వడంలో ప్రాధాన్యత ఇస్తున్నారు. పాలు సంపూర్ణ ఆహారం, సహజమైన పదార్థం, పాల నుండి జున్ను, వెన్న, పెరుగు, నెయ్యి, ఐస్ క్రీం, కేకు, స్వీటు వంటి పదార్థాలు లభిస్తాయి. పాలు మెగ్నీషియం, కాల్షియం, విటమిన్ ఎ, విటమిన్ డి,ప్రోటీన్, వంటి ఆరోగ్యకరమైన కొవ్వుల వంటి పోషకాలకు, అద్భుతమైన మూలం. పాలు శరీరానికి తక్షణ శక్తినిస్తుంది. ఎదిగే పిల్లలకు, క్రీడాకారులకు, ఎంతో పోషక విలువలు అందుతాయి. పాలు కండరాల, ఎముకల నిర్మాణానికి అవసర మైన ప్రోటీన్లు క్యాల్షియం, సమృద్ధిగా అందిస్తాయి. భారతదేశ గ్రామీణ ప్రజలలో ఉన్న నమ్మకం ప్రకారం పల్లె ప్రజలు కల్తీలేని అసలు సిసలైన స్వచ్ఛమైన పాలను పొందుతారు కాబట్టి ఆరోగ్యంగా ఉంటారనే విశ్వాసం. పాలు అధిక పోషకాలు గలవి. పేగుల్లో ఆరోగ్య సహాయక సూక్ష్మ జీవుల పెరుగుదలకు సహాయ పడతాయి. పాలలో ఉన్న విటమిన్ ఎ, కళ్ళ ఆరోగ్యానికి రక్ష. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ ఆఫ్ ఇండియా ప్రకారం పశువుల నుండి స్రవించే స్రావాన్ని పాలు అని పిలుస్తారు అని నిర్వచించారు. దురదృష్ట వశాత్తు ఈ రోజుల్లో స్వచ్ఛమైన పాలను పొందడం కష్టంగా ఉంది. పాలలో నీరు ఇతర పదార్థాలను కలిపి అమ్ముతున్నారు. కల్తీ

'సంపూర్ణ ఆరోగ్యానికి పాలు మేలు'



పాలు ఒక మోసపూరితమైన చర్యల ద్వారా తయారుచేసి విక్రయిస్తున్నారు. అయితే పాలు పాల ఉత్పత్తుల నాణ్యతను పరిశీలించటం కోసం నేషనల్ డెయిరీ డెవలప్ మెంట్ బోర్డు అనేది పాలు, పాల పరిమాణాన్ని పరిశీలిస్తువుంది. కానీ దేశంలో ఎక్కువ లేకపోవడం వల్ల వినియోగదారులు నష్ట పోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పాలు, పాల ఉత్పత్తులు తినేవారు సుమారు 600కోట్ల మందికి పైగా ఉన్నారు. భారతీయుల సాంప్రదాయం ప్రకారం భోజనంలో పాల ఉత్పత్తులు తప్పని సరిగా తీసుకుంటారు. పశువుల నుండి లభించే ఈ పాలను బాగా వేడి చేసిన పిదప తాగాలి. అధిక సమయం వేడి చేసినా పోషకాలు కొంత మేర కోల్పోతాం.

పాలలో విటమిన్ డి, భాస్వరం, విటమిన్ బి12, విటమిన్ ఎ, నియాసిన్, లాక్టోస్, కార్బోహైడ్రేట్స్, పొటాషియం, కొవ్వులు, వంటి పోషకాలు లభిస్తాయి. వీటి వలన ఎముకల నిర్మాణం, శక్తి, ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాల ఉత్పత్తి, దృష్టి, చర్మ సంబంధ వ్యాధులు రాకుండా తోడ్పడును. చెక్కర, కొవ్వు పదార్థాలు తయారగును. మానవుడు ఆరోగ్యవంతమైన జీవితానికి దోహదపడును. మధ్యవయస్సు వారు పాలు, పాల ఉత్పత్తులు తక్కువ తీసుకోవాలి. వయస్సు రీత్యా అధిక మోతాదులో తీసుకోవడం వల్ల మొటిమలు, చర్మ సంబంధ వ్యాధులు వస్తాయి. బ్లడ్ ప్రెషర్, రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. లాక్టోస్ అనే పదార్థం వలన డయాబెటీస్, గుండె సంబంధ వ్యాధులు వస్తాయి. పాలలో పిండి పదార్థాలు, డిటర్జెంట్ పౌడర్ మిశ్రమం చేస్తారు. అందుకు మనం పాలను వేడి చేస్తున్నప్పుడు కొన్ని చుక్కల అయోడిన్ వేస్తే పాలు నీలం రంగుకు మారితే కల్తీ పాలుగా గుర్తించ వచ్చును. ప్రస్తుతం భారత దేశంలో పాడి సంపద ప్రాధాన్యత తగ్గుతున్నది డెయిరీ పరిశ్రమను అభివృద్ధి చేయాలి. దాంతో ఉపాధి అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు ప్రాధాన్యత ఉంటుంది. ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి అనుబంధంగా పాడి రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి. యంత్రాల వినియోగం వల్ల ఈ రంగం ప్రాధాన్యం తగ్గింది. వాస్తవంగా వ్యవసాయానికి సేంద్రీయ ఎరువుల వాడకం తగ్గి క్రిమి సంహారక మందులు ప్రాధాన్యత ఇస్తున్న ఈ రోజుల్లో దిగుబడి తగ్గుతున్నది. అందుకు ప్రభుత్వాలు పాడిరంగానికి ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రతి వంద గ్రాముల పాలలో ఆవు పాలు 86.5 శాతం, గేదె పాలు 84.2 శాతం వరకు నీరు కలిగి ఉంటుంది. ఆవు పాలలో కొవ్వు 4.6శాతం, మాంసకృతులు 3.4శాతం, పిండి పదార్థాలు 4.9శాతం, ఖనిజ లవణాలు 0.7 వరకు ఉంటాయి. గేదె పాలలో ఇంచు మించు 6.6శాతం కొవ్వు, 3.9శాతం మాంస కతులు, 5.2శాతం పిండి పదార్థాలు వుంటాయి. నిత్యం పాలు తాగుదాం. ఆరోగ్యంగా ఉందాం.

(నేడు ప్రపంచ పాల దినోత్సవం)

ఎక్కడ ఫీజుల నియంత్రణ చట్టం?


సభావట్ కళ్యాణ్
9014322572

ప్రయివేట్, కార్పొరేట్ స్కూల్స్‌లో ఫీజుల మోత మోగుతోంది. ఇది ప్రతియేటా విద్యార్థుల తల్లిదండ్రులకు భారమవుతోంది. ప్రయివేట్, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పేరుతో నడిపిస్తున్న స్కూల్స్ ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఇటు విద్యాశాఖాధికారులుగానీ, అటు ప్రభుత్వంగానీ ఆ స్కూల్స్‌పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వ నిబంధనలు ఈ స్కూల్స్‌లో క్షేత్రస్థాయిలో అమలు కాకపోవడం దారుణం. ఫీజులను కట్టడి చేస్తామంటూ సంవత్సరాల నుంచి చెబుతున్న మాటలను ఆచరణలో మాత్రం పెట్టడం లేదు. ప్రొ. తిరుపతిరావు కమిటీ అంటూ కొన్ని రోజులు, మంత్రుల కమిటీ అంటూ కొన్ని రోజులు ప్రభుత్వ పెద్దలు కాలయాపన చేశారు. చివరికి ఈ రెండు కమిటీలు ఇచ్చిన సిఫారసులను పక్కన పెట్టేశారు. దీంతో ఫీజులు మళ్లీ ఎంత పెంచుతారో అంటూ తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో పైచిలుకు కార్పొరేట్, ప్రయివేట్ స్కూల్స్ ఉండగా, వీటిలో దాదాపుగా... లక్షల మంది చదువుతున్నారు. ఫలితంగా ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అడ్మిషన్ల కోసం వెళ్లిన తల్లిదండ్రులకు ఫీజులు చూస్తే దిమ్మ తిరుగుతుంది. రాష్ట్రంలో కొన్ని పాఠశాలకు పర్మిషన్ లేకపోయినా అద్దె భవనాలు చూపిస్తూ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అడ్మిషన్ల పేరుతో డబ్బులు



దండుకుంటున్నాయి యజమాన్యాలు. గత సంవత్సరం ఫీజు కంటే 20నుంచి 30శాతం వరకు ఫీజులు పెంచు తున్నాయి. స్కూల్స్ స్థాయిని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఫీజులు పెంపకం నడుస్తుంది. కార్పొరేట్ స్కూల్స్ బ్రాంచీల పేరుతో రాష్ట్రంలో నిర్మానుష్యంగా ఉండే ప్రాంతాల్లో స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రాంతాల్లో అడిగే నాథుడులేడనే ఉద్దేశాలతో విద్యాలయాలు నడిపిస్తున్నారు. విద్యార్థుల తల్లితండ్రులను పరోక్షంగా భయాందోళన గురిచేస్తున్నారు. రాష్ట్రంలో నారాయణ, శ్రీ చైతన్య, భాష్యం, సెయింట్ జోసెఫ్ పబ్లిక్, కృష్ణవేణి టాలెంట్, శాంతినికేతన్, నాగార్జున స్కూల్స్ వివిధ ప్రాంతాలలో బ్రాంచిల పేరుతో విద్యా వ్యాపారం సాగిస్తున్నారు. ఆఖరికి పుస్తకాలు, బూట్లు, టై, బెల్ట్ వరకు ఇష్టం వచ్చినట్లు రేటు పెట్టి అమ్ముతున్నారు. నిజానికి ప్రభుత్వ సూచనల మేరకు స్కూల్ పరిధిలో ఇవి అమ్మరాదు అని నిబంధన ఉన్న పట్టించుకోకుండా వీటిని అమ్ముతున్నారు. పూర్తిస్థాయిలో భవనాలు ఉండవు, క్రీడా స్థలాలు ఉండవు, ఇరుకైన తరగతి గదులు, మౌలిక సదుపాయాలు ఉండవు. ఫైర్ సేఫ్టీ ఉండవు అయినప్పటికీ ఈ స్కూలుకు రెన్యువల్‌కు దరఖాస్తు పెట్టుకుంటే విద్యాశాఖ అధికారులు అనుమతులిచ్చేస్తున్నారు. స్కూల్ ఫీజుల పెంపును నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఓ చట్టం చేయాలని నిర్ణయం తీసుకుంది. జనవరిలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో మంత్రులతో ఫీజు నియంత్రణకు విధివిధానాలు ఏర్పాటు చేసేందుకు ఉప సంఘాన్ని నియమించారు. ఈ కమిటీ కూడా ప్రతి ప్రయివేట్, కార్పొరేట్ స్కూల్లో ఫీజుల వసూళ్లపై సమగ్ర విచారణ చేసి తల్లిదండ్రులకు భారం కాకుండా ఉండే ఫీజులు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసులు చేసింది. వీటిపై ప్రత్యేక చట్టం చేసేందుకు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాలి. కానీ ఇప్పటివరకు ఆ ప్రయత్నం జరగలేదు. అటువైపు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు, అడుగులు కూడా పడకపోవడం గమనార్హం. ప్రత్యేక చట్టం చేయాలని విద్యార్థి సంఘాలు, పేరెంట్స్ అసోసియేషన్ నిరసనలు వ్యక్తం చేస్తున్న గాని ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం. వాస్తవానికి ఏ విద్యా సంస్థనైనా ట్రస్ట్ పేరిట నడపాలి. దానికి ఒక గవర్నమెంట్ బాడీ ఏర్పాటు చేయాలి. అయితే కార్పొరేట్ పాఠశాలలో నామమాత్రంగా గవర్నమెంట్ బాడీ చూపిస్తున్నా, అధికారం మొత్తం యాజమాన్యం చేతుల్లో పెట్టుకుంటుంది. కొన్ని స్కూల్స్ ఒకేసారి మొత్తం ఫీజు కట్టాలని నిబంధనలను అమలు చేస్తున్నాయి. లేదంటే అడ్మిషన్లు ఇవ్వడం లేదు. అందుకే వెంటనే రాష్ట్రంలోని అన్ని ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ ఉండేటట్టు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, తల్లితండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

బిజినెస్

భారత వృద్ధి తగ్గింది

- 2022-23లో 7.2 శాతంగా నమోదు
- తయారీ రంగం డీలా
- మందగించిన గనుల రంగం

న్యూఢిల్లీ : ఏడాదికేడాదితో పోల్చితే భారత వృద్ధి రేటులో తగ్గుదల చోటు చేసుకుంది. గడిచిన ఆర్థిక సంవత్సరం 2022 -23లో స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) 7.2 శాతంగా నమోద య్యిందని జాతీయ గణంకాల కార్యాలయం (ఎన్‌ఎస్‌ఒ) బుధవారం వెల్ల డించింది. ఇంతక్రితం 2021 -22లో 9.1 శాతం వృద్ధి చోటు చేసుకుంది. 2022-23లో మార్చితో ముగిసిన తుది త్రైమాసికం (క్యూ4)లో 6.1 శాతానికి పరిమితమయ్యింది. ఇంతక్రితం డిసెంబర్ త్రైమాసికం (క్యూ3)లో 4.4 శాతంగా, క్యూ2లో 6.3 శాతంగా, క్యూ1లో 13.2 శాతంగా నమోదయ్యింది. 2011-12 స్థిర ధరల ప్రకారం.. 2022-23లో వాస్తవ జిడిపి రూ.160.06 లక్షల కోట్లుగా చోటు చేసుకుంది. 2021-22లో ఇది రూ.149.26 లక్షల కోట్లుగా ఉంది. 2022-23లో తయారీ రంగం స్థూల ఉత్పత్తుల విలువ పెరుగుదల 1.3 శాతానికి పరిమితమయ్యింది. ఇంతక్రితం ఏడాది ఈ రంగం ఏకంగా 11.1 శాతం వృద్ధిని కనబర్చింది. ప్రజల కొనుగోలు శక్తికి కోలమానం అయినా తయారీ రంగం పేలవ ప్రదర్శన కనబర్చడం ఆర్థిక వ్యవస్థలోని బలహీనతలకు నిదర్శనం. ఇదే సమయంలో వ్యవసాయ రంగం పెరుగుదల 3.5 శాతంగా చోటు చేసుకోగా.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో 4 శాతం పెరిగింది. గనుల రంగం కూడా మందగించింది. ఈ రంగం 2022-23లో 4.6 శాతం మాత్రమే పెరిగింది. ఇంతక్రితం ఏడాది 7.1 శాతం వృద్ధిని కనబర్చింది. విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా, ఇతర సర్వీసులు 9 శాతం పెరిగినప్పటికీ.. ఇవి 2021-22లో ఏకంగా 9.9 శాతం వృద్ధిని సాధించాయి. నిర్మాణ రంగం 10 శాతానికి మందగించింది. ఈ రంగం 2021-22లో ఏకంగా 14.8 శాతం పెరిగింది. 2022-23లో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, రక్షణ, ఇతర సర్వీస్ రంగాలు 7.2 శాతం పెరగ్గా.. 2021 -22లో 9.7 శాతం వృద్ధిని నమోదు చేశాయి. 2021-22లో రూ. 15,75, 281 కోట్లుగా ఉన్న ప్రభుత్వ వ్యయం.. 2022-23లో రూ.15,77,306 కోట్లకు చేరింది. ప్రయివేటు వినిమయం రూ.87,03,541 కోట్ల నుంచి రూ.93,58,694 కోట్లకు పెరిగింది. గడిచిన మార్చి త్రైమాసికంలో తయారీ రంగం 4.5 శాతం, నిర్మాణ రంగం 10.4 శాతం, వ్యవసాయం 5.5 శాతం, సర్వీసు సెక్టార్ 6.9 శాతం చొప్పున పెరిగాయి. క్రితం క్యూ4లో జిడిపి రూ.43.62 లక్షల కోట్లుగా నమోదయ్యింది. ఇది గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.41.12 లక్షల కోట్లుగా ఉంది. దీంతో పోల్చితే క్రితం క్యూ4లో 6.1 శాతం పెరుగుదల చోటు చేసుకుంది.

వర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి : మంత్రి సబితకు టీఆక్టా వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 1,335 మంది కాంట్రాక్టు అధ్యాపకుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్ల సంఘం (టీఆక్టా) డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డిని బుధవారం హైదరాబాద్‌లో ఆ సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎం రామేశ్వరరావు నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 16 ప్రకారం ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసిందని గుర్తు చేశారు. అదే పద్ధతిలో విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులందర్నీ రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆక్టా నాయకులు పల్లా రేష్మరెడ్డి, జి వెంకటేశ్వర్లు, రాజేష్ ఖన్నా, సోమేశ్, దశరథం, యాదగిరి, కర్నాకర్‌రెడ్డి, వెంకటేశ్, నరేందర్, శరత్, సుదర్శన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఈడీ యాదగిరి ఉద్యోగ విరమణ

- సేవల్ని కొనియాడిన ఎమ్‌డీ సజ్జనార్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టీఎస్‌ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ యాదగిరి బుధవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయనకు సహచర ఉద్యోగులు, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్, చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా యాదగిరి సంస్థకు చేసిన సేవల్ని ఎమ్‌డీ కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఆర్టీసీకి 36 ఏండ్లపాటు సేవలందించారని తెలిపారు. హైదరాబాద్‌లోని రాణిగంజ్ డిపోలో బుధవారం ఈ వీడ్కోలు కార్యక్రమం జరిగింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీగా యాదగిరి కేఎంపీఎల్‌ను పెంచడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. సంస్థ క్లిష్ట పరిస్థితుల్లో చాలా కూల్‌గా పనిచేసి..

మంచి ఫలితాలను తీసుకువచ్చారని చెప్పారు. కార్యక్రమంలో టీఎస్‌ఆర్టీసీ సీవోవో డాక్టర్ రవీందర్, హైదరాబాద్ ఈడీ పురుషోత్తం, సీపీఎం కష్ణకాంత్, సికింద్రాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి ఆర్‌ఎంలు వెంకన్న, వరప్రసాద్, శ్రీధర్, మాజీ ఈడీలు వేణు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

బస్ భవన్ లో 8 మంది ఉద్యోగ విరమణ

హైదరాబాద్ బస్‌భవన్‌లో పనిచేస్తున్న 8 మంది ఉద్యోగులు బుధవారం ఉద్యోగ విరమణ చేశారు.

కుటుంబ సభ్యుల సమక్షంలో వారి వీడ్కోలు కార్యక్రమాన్ని యాజమాన్యం నిర్వహించింది. ఉద్యోగ విరమణ పొందిన వారిలో వీవీఎస్ సత్యనారాయణ(డిప్యూటీ సీటీఎం), ఎండీ రఫీ(డిప్యూటీ సూపరింటెండెంట్), ఎస్. ఎన్. రావు (టీటీఐ), డి.భాస్కర్ రావు(సీనియర్ అసిస్టెంట్), ఎస్. శ్రీనివాస్ (సీనియర్ అసిస్టెంట్), కె.మల్లయ్య(డ్రైవర్), మన్సూర్ అలీ (లైట్ వెహికల్ డ్రైవర్), జి.కష్ణ(డబ్ల్యూ.ఐ)లు ఉన్నారు. వీరందరినీ సంస్థ ఎమ్‌డీ వీసీ సజ్జనార్ సన్మానించారు. విధి నిర్వహణలో వారి నిబద్ధతను కొనియాడారు.



బెంగాల్‌లో తృణమూల్‌ను, బీజేపీని ఓడిద్దాం : సీపీఐ(ఎం) పిలుపు

కొల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లో త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్‌ను, బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) పిలుపునిచ్చింది. ఈ మేరకు సందేశ్‌కాలిలో బుధవారం నాడు నిర్వహించిన ర్యాలీలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు సుజాబ్ చక్రవర్తి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పలాష్ దాస్ పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వినాశకర విధానాల వల్ల రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తృణమూల్, బిజెపి పంచాయతీల్లో లూటీలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. అవినీతి, అక్రమాల్లో కూరుకుపోయిన ఈ రెండు పార్టీలనూ పంచాయతీ ఎన్నికల్లో ఓడించి వామపక్షాల అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

మసీదు కమిటీ పిటిషన్ కొట్టివేసిన అలహాబాద్ హైకోర్టు



వారణాసి: జ్ఞానవాపి మసీదు కేసులకు సంబంధించిన ఓ అంశంలో మసీదు కమిటీకి చుక్కెదురయ్యింది. శృంగార గౌరీ ఆలయంలో నిత్యం పూజలు చేసుకోవడంపై కొందరు హిందూ మహిళలు స్థానిక కోర్టులో వేసిన పిటిషన్‌ను రద్దు చేయాలని మసీదు కమిటీ వేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. వారణాసి జిల్లా కోర్టులో వారు వేసిన పిటిషన్‌పై విచారణ కొనసాగుతుందని స్పష్టం చేసింది.

జ్ఞానవాపి మసీదు కాంప్లెక్సులో ఉన్న శృంగార గౌరీతో పాటు ఇతర ఆలయాల్లో నిత్యం పూజలు చేసుకునే హక్కు ఉందంటూ ఐదుగురు హిందూ మహిళలు స్థానిక కోర్టులో ఆగస్టు 2021లో సివిల్ సూట్ దాఖలు చేశారు. ఇది విచారణకు అర్హమైనదని వారణాసి జిల్లా కోర్టు సెప్టెంబర్ 2022లోనే పేర్కొంది. అయితే, దీనిని అంజుమన్ ఇంతెజామియా కమిటీ వ్యతిరేకించింది. ఇలా హిందూ మహిళలు వేసిన పిటిషన్‌ను రద్దు చేయాలని కోరుతూ అంజుమన్ ఇంతెజామియా కమిటీతోపాటు యూపీ సన్నీ వక్ఫ్‌బోర్డు అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనికి సంబంధించిన వాదనలు 2022 డిసెంబర్ 23లో హైకోర్టులో ముగిశాయి. తీర్పును రిజర్వులో ఉంచిన అలహాబాద్ హైకోర్టు.. తాజాగా దానిని వెలువరించింది.

ఎస్సీ అభివృద్ధి శాఖ స్పెషల్ సెక్రటరీ విజయ్‌కుమార్ ఉద్యోగ విరమణ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఎస్సీ అభివృద్ధి శాఖ స్పెషల్ సెక్రటరీ విజయ్‌కుమార్ ఉద్యోగ విరమణ చేశారు. బుధవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో విజయ్‌కుమార్‌ను ఆ శాఖ ఉద్యోగులు, సిబ్బంది, మంత్రి కొప్పుల ఈశ్వర్ పేషి సిబ్బంది, తెలంగాణ సచివాలయం ఉద్యోగ సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానం చేశారు. విజయ్‌కుమార్ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరువ అయ్యేందుకు చేసిన సేవలు ఎప్పటికి మర్చి పోలేమని సిబ్బంది చెప్పారు.పదవి విరమణ చేసినప్పటికి సూచనలు, సలహాలు తీసుకుంటామని చెప్పారు. తాను పదవి విరమణ పొందినప్పటికి ప్రభుత్వం నిర్వహించే సంక్షేమ కార్యక్రమాల్లో తనవంతు భాగస్వామిగా ఉంటానని ఈ సందర్భంగా విజయ్‌కుమార్ చెప్పారు.

కార్యక్రమంలో ఎస్సీ అభివద్ధి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, అదనపు కార్యదర్శి ఉమాదేవీ, మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్యాలయ ఉద్యోగులు పి.ఎస్.రాజేశ్వర్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్విట్టర్ విలువ మూడో వంతుకు పతనం

వాషింగ్టన్: ఎలన్ మస్క్ విధానాలకు ట్విట్టర్ విలువ భారీగా పతనమవుతోంది. గతేడాది 44 బిలియన్ డాలర్లకు ఆయన ట్విట్టర్‌ను కొనుగోలు చేయగా.. ఇప్పుడు ఆ విలువ మూడో వంతుకు పడిపోయిందని ప్రముఖ ఆర్థిక సంస్థ ఫిడెలిటీ తెలిపింది. ట్విట్టర్‌లో ఫిడెలిటీకి వాటాలున్నాయి. ట్విటర్‌ను తాను కొనుగోలు చేసిన విలువలో వాస్తవానికి సగం కూడా ఉండదని స్వయంగా పలుమార్లు ఎలన్‌మస్క్ పేర్కొన్న విషయం తెలిసిందే. అదే విషయాన్ని తాజాగా ఫిడెలిటీ స్పష్టం చేసినట్లయ్యింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ట్విట్టర్‌ను ఎలన్ మస్క్ కొనుగోలు చేసిన తర్వాత దాని ఆర్థిక పరపతి మరింత పడిపోయింది. కాగా.. ట్విట్టర్ విలువను ఫిడెలిటీ ఎలా లెక్కగట్టిందనే విషయాన్ని వెల్లడించలేదు.

జిఒసిఎల్‌కు రెవెన్యూలో 126 శాతం వృద్ధి

GOCL

హైదరాబాద్: హిందుజా గ్రూప్ నకు చెందిన జిఒసిఎల్ కార్పొరేషన్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో 126 శాతం వృద్ధితో రూ.1410 కోట్ల ఆదాయన్ని ఆర్జించింది. ఇదే సమ యంలో నికర లాభాలు 20 శాతం పెరిగి రూ.211 కోట్ల లాభాలు నమోదు చేసింది. 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో 85 శాతం పెరుగుదలతో రూ.302 కోట్ల రెవెన్యూ నమోదు చేసింది.

క్రితివాసన్‌కు టిసిఎస్ బాధ్యతలు



ముంబయి : దేశంలోనే అతిపెద్ద ఐటి కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) చీఫ్ ఎగ్జి క్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ)గా క్రితివాసన్ బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు ఈ హోదాలో పని చేసిన రాజేష్ గోపినాథన్ ఇటీవల ఆయన తన పదవికి రాజీనామా చేశారు. టిసిఎస్‌తో తనకు 20 ఏండ్ల అనుబంధం ఉందని.. తనకు సహకరించిన ఉద్యోగులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సిబ్బందికి ఆయన ఓ లేఖ రాశారు. ఆరేండ్లు సీఈవోగా బాధ్యతలు నిర్వర్తించడం గర్వంగా ఉందన్నారు.

ఇంటర్ విద్యా ఫోరంలో కాంట్రాక్టు లెక్చరర్ల ఫోరం విలీనం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీజీవో ఇంటర్ విద్యా ఫోరంలో కాంట్రాక్టు లెక్చరర్ల ఫోరం (సీఎల్‌ఎఫ్) విలీనమైంది. టీజీవో అధ్యక్షురాలు వి మమత సమక్షంలో బుధవారం హైదరాబాద్‌లో సీఎల్‌ఎఫ్ నాయకులు పలువురు చేరారు. సీఎల్‌ఎఫ్‌ను రద్దు చేస్తున్నట్టు ఆ ఫోరం కన్వీనర్ సయ్యద్ జబీ ఉల్లా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీవో ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, నగర అధ్యక్షులు కృష్ణయాదవ్, నాయకులు వెంకట్, ఇంటర్ విద్యా ఫోరం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నాయకులు అస్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మరో 13 మంది అభ్యర్థుల డిబార్ : టీఎస్‌పీఎస్సీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రశ్నాపత్రాల లీకేజీతో సంబంధమున్న మరో 13 మంది అభ్యర్థుల భవిష్యత్తులో పోటీ పరీక్షలు రాయకుండా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) శాశ్వతంగా డిబార్ చేసింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీతో సంబంధమున్న 37 మంది అభ్యర్థులను మంగళవారం డిబార్ చేసిన విషయం తెలిసిందే. దీంతో డిబార్ అయిన అభ్యర్థుల సంఖ్య 40కి చేరింది. ప్రశ్నాపత్రాల లీకేజీతో సంబంధమున్న 44 మంది అభ్యర్థులను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వారిలో ఇప్పటి వరకు 40 మంది అభ్యర్థులను టీఎస్‌పీఎస్సీ డిబార్ చేసింది.

క్రీడా సంబురం ముగిసె!

- ఓవరాల్ చాంప్స్ హైదరాబాద్, రంగారెడ్డి
- విజేతలకు నగదు బహుమతి అందజేత
- ముగిసిన సిఎం కప్ 2023 పోటీలు





సిఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన కబడ్డీ, హ్యాండ్‌బాల్, ఖోఖో జట్లకు ట్రోఫీ, ప్రైజ్‌మనీ ప్రదానం చేస్తున్న శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, మల్లారెడ్డి, శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్

నవతెలంగాణ-హైదరాబాద్

మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పది రోజుల పాటు పండుగ వాతావరణంలో జరిగిన సిఎం కప్ 2023 పోటీలు ఘనంగా ముగిశాయి. 18 క్రీడాంశాల్లో 7500 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో పోటీపడ్డారు. అథ్లెటిక్స్, ఆర్చరీ, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, బాస్కెట్‌బాల్, హాకీ, ఖోఖో, బాక్సింగ్, రెజ్లింగ్, షూటింగ్, స్విమ్మింగ్, టెన్నిస్‌లో 33 జిల్లాల జట్లు పతకాల వేట సాగించగా.. అత్యధిక మెడల్స్‌తో హైదరాబాద్ (మెన్స్), రంగారెడ్డి (ఉమెన్స్) ఓవరాల్ చాంపియన్స్‌గా నిలిచాయి. ఎల్బీ స్టేడియంలో బుధవారం జరిగిన ముగింపు వేడుకలో హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్ విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు ప్రదానం చేశారు. మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి (సరూర్ నగర్), కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి (జింఖాన), విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి (గచ్చిబౌలి), శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్ (యూసుఫ్‌గూడ), మేయర్ విజయలక్ష్మి (హెచ్‌సియు)లు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.



నగదు బహుమతి ప్రదానం : సిఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు, జట్లు ట్రోఫీలతో పాటు నగదు బహుమానం దక్కించుకున్నాయి. జట్టు విభాగంలో పసిడికి రూ. 1 లక్ష, సిల్వర్‌కు రూ.75 వేలు, కాంస్యానికి రూ.50 వేలు అందించారు. వ్యక్తిగత విభాగంలో పసిడి విజేతకు రూ.25 వేలు, రజతానికి రూ.15 వేలు, కాంస్యానికి రూ.10 వేలు ప్రైజ్‌మనీ ప్రదానం చేశారు. 18 క్రీడాంశాల్లో పతక విజేతలు నగదు బహుమానం దక్కించుకున్నారు.

ఓవరాల్ చాంప్స్ హైదరాబాద్, రంగారెడ్డి : సిఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల ఓవరాల్ చాంపియన్‌గా మెన్స్, ఉమెన్స్ విభాగాల్లో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా జట్లు నిలిచాయి. మెన్స్ విభాగంలో (జట్టు, వ్యక్తిగత) హైదరాబాద్ జిల్లా జట్టు 98 పతకాలు సాధించగా, రంగారెడ్డి (56), మేడ్చల్ మల్కాజిగిరి (41) తర్వాతి స్థానాల్లో నిలిచాయి. మహిళల విభాగంలో రంగారెడ్డి (49), హైదరాబాద్ (36), మేడ్చల్ మల్కాజిగిరి (31) టాప్-3లో నిలిచాయి.

పతక విజేతల వివరాలు : బాస్కెట్‌బాల్‌లో మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, రంగారెడ్డి (మహిళలు) తొలి మూడు స్థానాల్లో నిలువగా.. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి (పురుషులు) టాప్-3 స్థానాలు సాధించాయి. హాకీ (మెన్స్)లో సంగారెడ్డి, నిజామాబాద్, హైదరాబాద్ జట్లు పతకాలు సాధించాయి. షూటింగ్ (మెన్స్)లో ఆషుతోశ్ కుమార్, అవినాశ్, సాకెత్‌లు రైఫిల్ విభాగంలో పతకాలు సాధించారు. మహిళల రైఫిల్ విభాగంలో అఖిల, అక్షిత, అవిక మెడల్స్ కొట్టారు. పిస్టల్ ఈవెంట్‌లో జయ తేజ, వివి జయంత్, కౌశిక్‌లు.. మహిళల్లో ఆర్‌ఈపి సరయు, స్రవంతి, వైష్ణవిలు గెలుపొందారు. ఓపెన్‌సైట్‌లో (మెన్స్) రిషికి రెడ్డి, రాజమహేందర్, లోహిత్‌లు.. మహిళల్లో సయేద ఫహీమీనా నజ్‌నీన్, భన్విత, రేవతి పతకాలు నెగ్గారు. కబడ్డీ (మెన్స్) ఫైనల్లో సూర్యాపేటపై రంగారెడ్డి గెలుపొందగా.. మహిళల ఫైనల్లో రంగారెడ్డిపై నల్గొండ గెలుపొందింది. బాక్సింగ్ 48 కేజీల విభాగంలో నితిన్ కుమార్, ఆదేశ్, నిఖిల్.. 54 కేజీల విభాగంలో బిలాల్, ముకేశ్, అర్బాజ్.. 57 కేజీల విభాగంలో పూర్విక్, వినయ్ భాస్కర్, మాలిక్.. 60 కేజీల విభాగంలో తరుణ్ యాదవ్, చందు, విష్ణు వర్దన్ వరుసగా పసిడి, సిల్వర్, కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారు. హ్యాండ్‌బాల్ (ఉమెన్స్)లో రంగారెడ్డి, హైదరాబాద్, వరంగల్ విజేతలుగా నిలువగా.. మెన్స్‌లో హైదరాబాద్, హన్మకొండ, వరంగల్ జట్లు ట్రోఫీలు దక్కించుకున్నాయి.

జెకెసిఎ అధికారిపై ఎఫ్ఐఆర్

- ఏజ్ ఫ్రాడ్ వివాదంపై కేసు నమోదు

న్యూఢిల్లీ : జమ్ము అండ్ కాశ్మీర్ ఆర్థిక నేరాల పోలీసు విభాగం జమ్ము కాశ్మీర్ క్రికెట్ సంఘం (జెకెసిఎ) ఇన్‌చార్జ్ మజిద్ దార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మజిద్ దార్ 2000-2013 సమయంలో జమ్ము కాశ్మీర్ జట్టుకు 37 ఫస్ట్ క్లాస్, 17 లిస్ట్-ఏ, ఐదు టీ20లు ఆడాడు. ఈ సమయంలో వయసుపై దార్ తప్పుడు ధృవ పత్రాలను సమర్పించాడని జెకెసిఎ మాజీ సీఈవో పోలీసులకు 2021లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదుపై దర్యాప్తు చేసిన ఆర్థిక నేరాల విభాగం.. దార్ వయో మోసానికి పాల్పడినట్టు ప్రాథమిక ఆధారాలు లభించాయని అతడిపై ఐపిసి 420, 467, 471 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. జమ్ము కాశ్మీర్ క్రికెట్ వ్యవహారాలను చూసేందుకు బీసీసీఐ ముగ్గురు సభ్యుల కమిటీని నియమించగా.. ఆ కమిటీకి మజిద్ దార్ ప్రస్తుతం రిపోర్టు చేస్తున్నారు. మజిద్ దార్‌పై కేసు నమోదును జెకెసిఎ త్రిసభ్య కమిటీ చీఫ్ అనిల్ గుప్త 'ప్రతీకార చర్య'గా అభివర్ణించారు. జమ్ము కాశ్మీర్ క్రికెట్‌లో అవినీతిని మజిద్ దార్ వెలుగులోకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ' రంజీ క్రికెట్‌లో ఆడేందుకు ఎటువంటి వయో పరిమితి లేదు. రంజీ మ్యాచులు ఆడేందుకు తప్పుడు ధ్రువ పత్రాలు సృష్టించాల్సిన అవసరం లేదు. ఇక మజిద్ దార్ తల్లిదండ్రులు 1973లో వివాహం చేసుకున్నారు. పోలీసులకు మజిద్ దార్ 1970లోనే జన్మించారని ఫిర్యాదు చేశారు. మజిద్‌ను వేధింపులకు గురి చేసేందుకు ఇదో ప్రయత్నమని తెలుస్తుంది' అని గుప్త తెలిపారు. మజిద్ దార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు అంశంలో బీసీసీఐ స్పందించాల్సి ఉంది. త్రి సభ్య కమిటీ పూర్తి వివరాలు బోర్డుకు తెలియజేయనుంది.

హాజిల్‌వుడ్ ఫిట్?!



లండన్ : ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు పేసర్ జోశ్ హాజిల్‌వుడ్ ఫిట్‌నెస్‌పై ఆస్ట్రేలియా శిబిరంలో ఆందోళన కనిపిస్తుంది. ఐపీఎల్‌లో బెంగళూర్ తరఫున 3 మ్యాచులు ఆడిన హాజిల్‌వుడ్ గాయంతో నిష్క్రమించాడు. ప్రస్తుతం లండన్‌లోని ఆసీస్ శిబిరంలో చేరిన హాజిల్‌వుడ్ జూన్ 7 మెగా పోరు సమయానికి మ్యాచ్ ఫిట్‌నెస్ సాధిస్తాడనే సానుకూల దృక్పథం కంగారూ క్యాంప్‌లో కనిపిస్తుంది. భారత్‌తో ఐసీసీ డబ్ల్యూటీసీ ఫైనల్ అనంతరం ఇంగ్లాండ్‌తో కీలక యాషెస్ సిరీస్, కరీబియన్, సఫారీ పర్యటనల నేపథ్యంలో హాజిల్‌వుడ్ ఫిట్‌నెస్ ఆసీస్‌కు కీలకంగా మారింది. నా ఫిట్‌నెస్ బాగుంది. డబ్ల్యూటీసీ ఫైనల్ సమయానికి సిద్ధమవుతానని ఆశిస్తున్నట్టు హాజిల్‌వుడ్ చెప్పాడు.

ఖతర్నాక్ కిరణ్

- వరల్డ్ నం.9పై జార్జ్ గెలుపు
- సైనా, అష్మిత, లక్ష్యసేన్ ముందంజ
- సింధు, ప్రియాన్షు, శ్రీకాంత్ ఓటమి
- థాయ్‌లాండ్ ఓపెన్ 2023





బ్యాంకాక్ (థాయ్‌లాండ్)

ప్రపంచ బ్యాడ్మింటన్‌లో టీమ్ ఇండియా యువ కెరటాల సంచలనాల మోత మోగుతోంది. 23 ఏండ్ల కిరణ్ జార్జ్ (కేరళ) థాయ్‌లాండ్ ఓపెన్‌లో ఖతర్నాక్ విజయం నమోదు చేశాడు. ప్రపంచ చాంపియన్‌షిప్స్ సిల్వర్ మెడలిస్ట్, వరల్డ్ నం.9 షి యుకి (చైనా)పై మెరుపు విజయం నమోదు చేశాడు. 21-18, 22-20తో చైనా స్టార్‌కు చుక్కలు చూపించిన కిరణ్ జార్జ్.. పురుషుల సింగిల్స్ ప్రీ క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించాడు. వెటరన్ షట్లర్ సైనా నెహ్వాల్, లక్ష్యసేన్, అష్మిత చాలిహ ముందంజ వేయగా.. అగ్రశ్రేణి షట్లర్లు పి.వి సింధు, కిదాంబి శ్రీకాంత్, ప్రియాన్షు సాయి ప్రణీత్‌లు పరాజయం పాలయ్యారు.

జార్జ్ జోరు : పురుషుల సింగిల్స్‌లో యువ షట్లర్ కిరణ్ జార్జ్ రెచ్చిపోయాడు. అంచనాలు లేకుండా బరిలోకి దిగిన జార్జ్ వరల్డ్ నం.9, మూడో సీడ్ చైనా ఆటగాడు షి యుకిపై వరుస గేముల్లో గెలుపొందాడు. 47 నిమిషాల్లో ముగిసిన మ్యాచ్‌లో జార్జ్.. షి యుకిపై ఓ గేమ్‌లో ఏకంగా వరుసగా 9 పాయింట్లు కొల్లగొట్టాడు. టైబ్రేకర్‌కు దారితీసిన రెండో గేమ్‌లోనూ పైచేయి సాధించిన జార్జ్ ప్రీ క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించాడు. 21-18, 22-20తో చైనా షట్లర్‌ను చిత్తు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. యువ కెరటం లక్ష్యసేన్ 21-23, 21-15, 21-15తో వాంగ్ జు వీ (చైనీస్ తైపీ)పై మూడు గేముల పోరులో పైచేయి సాధించాడు. మహిళల సింగిల్స్ మాజీ వరల్డ్ నం.1 సైనా నెహ్వాల్ శుభారంభం చేసింది. కెనడా షట్లర్ వెన్ యు జాంగ్‌పై 21-13, 21-7తో అలవోక విజయం నమోదు చేసింది. 26 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించిన సైనా ప్రీ క్వార్టర్స్‌లో అడుగుపెట్టింది. యువ షట్లర్ అష్మిత చాలిహ 21-17, 21-14తో సహచర షట్లర్ మాళవిక బాన్సోద్‌పై సాధికారిక విజయం నమోదు చేసింది. పురుషుల డబుల్స్‌లో టాప్ సీడ్ సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్ శెట్టి జోడి 21-13, 18-21, 21-17తో డెన్మార్క్ షట్లర్లపై 59 నిమిషాల్లో ప్రీ క్వార్టర్స్ బెర్త్ ఖాయం చేసుకున్నారు.

మహిళల సింగిల్స్ స్టార్ షట్లర్ పి.వి సింధు పరాజయం పాలైంది. 8-21, 21-18, 18-21తో కెనడా షట్లర్ మిచెలీ లీ చేతిలో మూడు గేముల మ్యాచ్‌లో ఓటమి చెందింది. 62 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో నిర్ణయాత్మక గేమ్‌లో సింధు చేతులెత్తేసింది. మెన్స్ సింగిల్స్ మాజీ వరల్డ్ నం.1 కిదాంబి శ్రీకాంత్ పరాజయాల పరంపర కొనసాగుతుంది. చైనా షట్లర్ హాంగ్ యంగ్ వెంగ్‌తో పోరులో 8-21, 21-16, 14-21తో శ్రీకాంత్ మూడు గేముల్లో పోరాడి ఓడాడు. సమీర్ వర్మ 15-21, 15-21తో మాగ్నస్ జొహాన్సెన్ (డెన్మార్క్), ప్రియాన్షు రజావత్ 19-21, 10-21తో మలేషియా షట్లర్ యోంగ్ చేతిలో ఓటమి చెందారు.



త్రిపుర క్రికెట్ కన్సల్టెంట్‌గా లాన్స్ క్లూసెనర్

- 100 రోజుల పాటు అన్ని జట్లకు శిక్షణ

అగర్తల : దక్షిణాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్ లాన్స్ క్లూసెనర్ భారత దేశవాళీ క్రికెట్‌లో త్రిపురకు కన్సల్టెంట్‌గా పని చేయనున్నాడు. ఈ శనివారం అగర్తల రానున్న క్లూసెనర్.. త్రిపుర రంజీ జట్టుతో పాటు మహిళల, ఏజ్ గ్రూప్ జట్లకు శిక్షణ ఇవ్వనున్నాడు. ఈ మేరకు త్రిపుర క్రికెట్ సంఘం (టిసిఎ) ఉపాధ్యక్షుడు తిమిర్ చందా తెలిపారు. లాన్స్ క్లూసెనర్ రానున్న సీజన్లో 100 రోజుల పాటు త్రిపుర క్రికెట్ జట్లతో పని చేయనున్నాడు. 'టిసిఎ వెబ్‌సైట్‌లో కొన్ని రోజుల క్రితం కన్సల్టెంట్ కోచ్ కోసం ప్రకటన పెట్టాం. డేవ్ వాట్‌మోర్‌తో పాటు లాన్స్ క్లూసెనర్ దరఖాస్తు చేశారు. వాట్‌మోర్ కుటుంబ కారణాలతో వెనక్కి తగ్గినా.. క్లూసెనర్ త్రిపురతో కలిసి పని చేసేందుకు ఆసక్తి చూపించారు' అని తిమిర్ చందా తెలిపాడు. 1999 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్‌కు చేరిన దక్షిణాఫ్రికా జట్టులో లాన్స్ క్లూసెనర్ (51) సభ్యుడు. దక్షిణాఫ్రికా తరఫున 49 టెస్టులు, 171 వన్డేలు ఆడాడు. త్రిపుర జట్టుకు వృద్ధిమాన్ సాహా నాయకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే.



మహేష్‌బాబు

గుంటూరు కారం

'అతడు', 'ఖలేజా' వంటి సినిమాల తరువాత మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్‌లతో సినిమా రూపొందుతున్న విషయం విదితమే. మహేష్ బాబు కెరీర్‌లో 28వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. పూజా హెగ్డే, శ్రీలీల కథానాయికలు. ఇటీవల విడుదలైన మహేష్ బాబు ఫస్ట్ లుక్ పోస్టర్‌కి అద్భుతమైన స్పందన లభించింది. గుంటూరు మిర్చిలా ఉన్నాడంటూ అభిమానులు మురిసిపోయారు. వెండితెరపై వింటేజ్ మహేష్‌ని చూడటానికి అభిమానులు, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా బుధవారం హైదరాబాద్ ఆర్టీసీక్రాస్‌రోడ్స్‌లోని సుదర్శన్ థియేటర్‌లో అభిమానుల సమక్షంలో 'ఎస్-ఎస్ఎంబి 28' టైటిల్, గ్లింప్స్ రిలీజ్ వేడుక వైభవంగా జరిగింది. సూపర్ స్టార్ అభిమానుల కేరింతల నడుమ, అభిమానుల చేతుల మీదుగానే 'మాస్ స్ట్రైక్' పేరుతో గ్లింప్స్‌ను విడుదల చేశారు. అలాగే మహేష్-త్రివిక్రమ్ హ్యాట్రిక్ ఫిల్మ్‌కి 'గుంటూరు కారం' అనే శక్తివంతమైన టైటిల్ పెట్టారు. టైటిల్‌ని బట్టి చూస్తే, ఇది గుంటూరు నేపథ్యంలో రూపొందుతున్న యాక్షన్ ఫిల్మ్ అని అర్థమవుతోంది. టైటిల్‌ని వెల్లడిస్తూ విడుదల చేసిన 'మాస్ స్ట్రైక్' అంచనాలకు మించి ఉంది. మహేష్ చిటికెతో గ్లింప్స్ ప్రారంభమైంది. కర్రసాముతో రౌడీ గ్యాంగ్‌ని చితక్కొడుతూ ఆయన అదిరిపోయే ఎంట్రీ ఇచ్చారు. గళ్ళ చొక్కా, తలకి ఎర్ర కండువాతో ఉన్న మహేష్ సరికొత్త లుక్ ఆకట్టుకుంటోంది. మహేష్‌ని మునుపెన్నడూ చూడని మాస్ అవతార్‌లో త్రివిక్రమ్ చూపించబోతున్నారని స్పష్టమైంది. నోటిలో నుంచిబీడీని తీసి, దానిని స్టైల్ గా వెలిగించి 'ఏంది అట్టా చూస్తున్నావు.. బీడీ 3డీలో కనపడుతుందా" అంటూ తనదైన శైలిలో డైలాగ్ చెప్పి ఎప్పటిలాగే ఫిదా చేశారు మహేష్. భారీ బ్లాస్ట్ తో జీప్ గాల్లో ఎగరగా, మహేష్ తన కాలి దుమ్ముని దులుపుకొని నడుస్తున్నట్లుగా వీడియోని ముగించిన తీరు మెప్పిస్తోంది. అలాగే తమన్ నేపథ్యం సంగీతం కట్టిపడేసేలా ఉంది అని చిత్ర బృందం తెలిపింది.

ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

అన్నీ కొత్తగా ఉండే అహింస

తేజ దర్శకత్వంలో అభిరామ్ హీరోగా అరంగేట్రం చేస్తున్న యూత్‌ఫుల్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అహింస'. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై పి.కిరణ్ నిర్మించారు. గీతికా తివారీ కథానాయిక. ఈనెల 2న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో డైరెక్టర్ తేజ మీడియాతో మాట్లాడుతూ, 'అభిరామ్‌ని హీరోగా పరిచయం చేయడనికి కారణం రామానాయుడు గారికి నేను మాట ఇచ్చాను. ఆ మాట కోసమే చేశాను. ఇదొక ఫిలాసఫీని బేస్ చేసి చేసిన కథ. అహింస వాదంపై సరైన క్లారిటీ లేదు.



తేజ

దేశంలో చాలా హింసాత్మక సంఘటనలు జరిగాయి. అహింస వాదాన్ని ఫాలో అయితే అవి జరగకూడదు. ఫాలో కాకపోవడానికి కారణం.. మనకి అది అర్థం కావడం లేదు. దానిని క్లారిటీగా చెప్పలేదు. అసలు అది కరెక్టా కాదా? దాన్ని ఎలా ఫాలో అవ్వాలి? అనే కాన్సెప్ట్‌ని పట్టుకొని మంచి కమర్షియల్ కథగా దీన్ని చేశాం. మధ్యప్రదేశ్ అడవుల్లో షూటింగ్ చేశాం. అక్కడ లోకేషన్స్ చాలా బాగున్నాయి. ఇప్పటివరకూ ఏ సినిమాలో రాలేదు. కథ చెప్పినపుడు విజువల్, ఆడియో, నేపథ్యం అన్నీ కొత్తగా ఉండాలని అక్కడ షూట్ చేశాం. కథాపరంగా ఇందులో దాదాపు 14 యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నాయి. యాక్షన్ ఎపిసోడ్స్ అన్నీ కథలో భాగంగా వెళ్తుంటాయి. ఇందులో ఓ నాలుగు ఎపిసోడ్స్‌కి నేనే ఫైట్ మాస్టర్‌గా చేశాను. హీరోకి వచ్చిన అడ్డంకుల్ని ఎదుర్కొని తాను అనుకున్న ప్రయాణాన్ని కొనసాగించడానికి ఇన్ని ఫైట్స్ తప్పలేదు. ఈ కథలో అభిరామ్ బాగా అమరాడు. వెంకటేష్, రానాలతో పోల్చినప్పటికీ ఓ కొత్త హీరోగా తాను చేయాల్సింది చేశాడు. ఆర్పీ పట్నాయక్ చాలా పాటలు ఇచ్చారు. అనూప్ నేపథ్య సంగీతం చేశారు. ఇద్దరూ కలిసే చేశారు. ఈ సినిమా తర్వాత రానాతో 'రాక్షస రాజు' అనే టైటిల్‌తో సినిమా అనుకుంటున్నాం. పాలిటిక్స్, క్రైమ్ నేపథ్యంలో ఉంటుంది. ఆచంట గోపీనాథ్ దీనికి నిర్మాత. ఈనెల 6 రామానాయుడు పుట్టిన రోజు. ఆ రోజు నుంచి స్టార్ట్ చేద్దామని రానా అన్నారు' అని తెలిపారు.

నవచిత్రం

హీరో బెల్లంకొండ గణేష్ 'నేను స్టూడెంట్ సర్'తో థ్రిల్ ఇవ్వడానికి రెడీ అవుతున్నారు. రాకేష్ ఉప్పలపాటి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఎస్వీ 2 ఎంటర్‌టైన్‌మెంట్‌పై 'నాంది' సతీష్ వర్మ ఈ చిత్రాన్ని నిర్మించారు. అవంతిక దస్సాని నాయికగా నటించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ ఈనెల 2న ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యంలో హీరో బెల్లంకొండ గణేష్ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.'ఇందులో రియల్ ఇన్సిడెంట్స్‌ని చాలా యూనిక్‌గా చూపించారు. చివరి వరకూ చాలా క్యూరియాసిటీ ఉంటుంది. క్లైమాక్స్ వచ్చే వరకూ అసలు విలన్ ఎవరనేది ఊహించలేరు. ఈ కథని కృష్ణ చైతన్య రాశారు. రాకేష్ స్క్రీన్ ప్లే, డైరెక్షన్ చేశారు. కథ విన్నప్పుడు ఇందులో ఉన్న ఎమోషన్, క్యారెక్టర్ ఆర్క్‌కి బాగా కనెక్ట్ అయ్యాను. నా పాత్రలో డిఫరెంట్ షేడ్స్ ఉన్నాయి. హ్యాపీగా మొదలై మధ్యలోకి వచ్చేసరికి బాధ, టెన్షన్ ఉంటూ చివర్లో ఎదురుతిరిగి తనకు వచ్చిన కష్టం నుంచి ఎలా బయటపడ్డాడనే క్యారెక్టర్ ఆర్క్ నాకు చాలా బాగా నచ్చింది. భాగ్యశ్రీ గారి అమ్మాయి అవంతిక చక్కగా నటించింది. సముద్రఖని పాత్ర ఈ సినిమాకి పెద్ద యాడ్ ఆన్. మహతి మంచి మ్యూజిక్ ఇచ్చారు. నిర్మాత సతీష్ వర్మ 'నాంది'తో మంచి విజయం అందుకున్నారు. ఒక హిట్ సినిమా సంస్థ నుంచి వచ్చే సినిమా అంటే సహజంగానే డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్‌కి కూడా ఒక నమ్మకం ఉంటుంది. ఆ నమ్మకాన్ని నిలబెట్టే సినిమా ఇది అని కచ్చితంగా చెప్పగలను.

ఎవ్వరూ ఊహించలేరు



బెల్లంకొండ గణేష్

భిన్న కాన్సెప్ట్‌తో ది కానిస్టేబుల్

వరుణ్ సందేశ్ హీరోగా ఆర్యన్ సుభాన్ ఎస్‌కె దర్శకత్వంలో జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై బలగం జగదీష్ నిర్మిస్తున్న చిత్రం 'ది కానిస్టేబుల్'. ఈ చిత్ర పూజా కార్యక్రమాలు బుధవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. బి.నిఖిత జగదీష్ కెమెరా ఆన్ చేయగా, బి జే రిథిక క్లాప్ కొట్టారు.



ఈ సందర్భంగా హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, 'ఈ తరహా చిత్రాన్ని గతంలో నేను ఎప్పుడూ చేయలేదు.. ఒక ఎమోషనల్ కానిస్టేబుల్ పాత్రలో నటిస్తున్నాను. దర్శకుడు చెప్పిన కథ, కథనం నన్నెంతో ఆకట్టుకున్నాయి. ఈ చిత్రంలో నటిస్తుండటం ఎంతో ఆనందం కలిగిస్తోంది' అని అన్నారు. 'ఇదొక సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్. ఈనెల 5 నుండి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం' అని దర్శకుడు ఆర్యన్ సుభాన్ ఎస్‌కె చెప్పారు.

'ఓ మంచి కథతో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాం. ఇందులో కానిస్టేబుల్‌గా వరుణ్ సందేశ్‌ని కొత్తగా చూపించబోతున్నాం. ఈ సినిమా కచ్చితంగా అందర్నీ అలరిస్తుంది. ఈ చిత్రంలో నటించే మిగతా నటీనటుల ఎంపిక జరుగుతోంది' అని నిర్మాత బలగం జగదీష్ తెలిపారు.దువ్వాసి మోహన్, సూర్య, కల్పలత తదితరులు ప్రధాన పాత్రలలో నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా : హజరత్ షేక్ (వలి), సంగీతం :సుభాష్ ఆనంద్, మాటలు శ్రీనివాస్ తేజ, పాటలు: రామారావు, శ్రీనివాస్ తేజ. నిర్మాత: బలగం జగదీష్, కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం :ఆర్యన్ సుభాన్ ఎస్‌కె.

పలాసకి మించి..

హీరో రక్షిత్ అట్లూరి కొత్త చిత్రం 'ఆపరేషన్ రావణ్'. సుధాస్ మీడియా బ్యానర్‌పై ధ్యాన్ అట్లూరి నిర్మిస్తున్న ఈ న్యూ ఏజ్ యాక్షన్-సస్పెన్స్ థ్రిల్లర్‌లో రక్షిత్ సరసన సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటించారు. షూటింగ్ పూర్తి చేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటున్న ఈ మూవీ నుంచి 'ఫస్ట్ థ్రిల్'ను లాంచ్ చేశారు. ఈ కార్యక్రమానికి దర్శకులు మారుతి, కళ్యాణ్ కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై, చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.



రాధిక, రక్షిత్ అట్లూరి

ఈ సందర్భంగా దర్శకుడు వెంకట్ సత్య మాట్లాడుతూ, 'ఈ సినిమా ఇంత అద్భుతంగా రావడానికి కారణం రాధికగారు. ఎన్నో సినిమాలు చేసి, ఎంతోమంది గొప్ప దర్శకులతో పనిచేసిన ఆమె ఈ సినిమా చేయడం అదృష్టంగా భావిస్తున్నాను' అని తెలిపారు. రాధిక మాట్లాడుతూ, 'నాకు ఈ కథ చెప్పినప్పుడు హీరో ఎవరూ అంటే రక్షిత్ అన్నారు. అతనెవరు అంటే 'పలాస' సినిమా చూడండి అన్నారు. నేను 'పలాస' చూశాను, బాగా నచ్చింది. ఈ మూవీ డైరెక్టర్ అవుట్ పుట్ విషయంలో కాంప్రమైజ్ కాలేదు. నేను ఎప్పుడూ డిఫరెంట్ రోల్స్ చేయాలనే కోరుకుంటాను' అని అన్నారు.

హీరో రక్షిత్ మాట్లాడుతూ, 'మా సినిమా ఫస్ట్ సక్సెస్ రాధిక గారు ఒప్పుకున్నప్పుడే జరిగింది. వెంకట సత్య వర ప్రసాద్ .. మా నాన్నగారు.. నా ప్రాణం.. ఈ చిత్రానికి దర్శకుడు. 1995లో స్వీట్ మ్యాజిక్ స్థాపించారు. అప్పుడు ఏం లేదు. కానీ ఇప్పుడు కొన్ని వేలమందికి ఉద్యోగం ఇచ్చారు. ఇప్పుడు 'ఆపరేషన్ రావణ్' తీశారు. ఈ మూవీ దేశం అంతా తెలుస్తుందనుకుంటున్నా. సినిమా చాలా బాగా వచ్చింది. 'పలాస'కి మించి నెక్స్ట్ లెవెల్‌లో ఉంటుందీ సినిమా' అని చెప్పారు.

ఘనంగా డియర్ జిందగీ షూటింగ్ షురూ..

ప్రశాంతమైన కాలనీలో ఉండాలని వచ్చిన ఫ్యామిలీకి వారి పిల్లల వలన ఆ ఫ్యామిలీ ఎలాంటి ఇబ్బందులు పడ్డారు. చివరికి ఆ తండ్రి పిల్లలకి తోడుగా ఉండి సొసైటీలో తన ఫ్యామిలీని చూసి గర్వపడేలా ఎలా చేసుకున్నాడనే ఫ్యామిలీ డ్రామా కథే 'డియర్ జిందగి'. రాజారవీంద్ర సమర్పణలో సాయిజా క్రియేషన్స్, మహా సినిమా పతాకంపై రాజా రవీంద్ర, శ్రీకాంత్ అయ్యంగార్, శివ చందు, నీల ప్రియా, మిర్చి కిరణ్, హర్షవర్ధన్ నటీనటులుగా పద్మారావ్ అబ్బిశెట్టి (పండు)ను దర్శకుడుగా పరిచయం చేస్తూ ఉమాదేవి, శరత్ చంద్ర చల్లపల్లి నిర్మిస్తున్న చిత్రమిది. ఫిలింనగర్ దైవ సన్నిధానంలో ఈ చిత్ర పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన దర్శకుడు వి.వి.వినాయక్ క్లాప్ ఇవ్వగా, దర్శకుడు కళ్యాణ్ కృష్ణ కెమెరా స్విచ్చాన్‌తో పాటు గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా నటుడు రాజా రవీంద్ర మాట్లాడుతూ,'రెగ్యులర్‌గా కాకుండా కొత్త కాన్సెప్ట్‌తో ప్రస్తుతం సమాజంలో జరిగే సమస్యలను ఎత్తి చూపుతూ తీస్తున్న చిత్రమిది. ఇందులో నేను ఫాదర్ క్యారెక్టర్ చేస్తున్నాను' అని తెలిపారు. "దండుపాళ్యం' డైరెక్టర్ శ్రీనివాస్ రాజు అసోసియేట్ పండు చెప్పిన కథ మాకు నచ్చడంతో ఈసినిమా తీస్తున్నాం' అని నిర్మాత శరత్ చంద్ర చల్లపల్లి అన్నారు.

సహ నిర్మాత క్రాంతి ముంద్ర మాట్లాడుతూ,'ఇది ఒక మంచి క్రేజీ ఫ్యామిలీ కథ. మ్యూజికల్‌గా కూడా మంచి పాటలు కుదిరాయి. కీరవాణి అసిస్టెంట్ యం.ఎబెనెజర్ పాల్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు' అని చెప్పారు.దర్శకుడు పద్మారావ్ అబ్బిశెట్టి (పండు) మాట్లాడుతూ, 'ఇప్పటి వరకు ఇలాంటి కథ రాలేదు. మిడిల్ క్లాస్ ఫ్యామిలీస్ అందరికీ ఈ సినిమా కచ్చితంగా నచ్చుతుంది' అని అన్నారు.



రాజా రవీంద్ర, వి.వి.వినాయక్

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.